Pubilshed from Eluru

PRGI NO : APTEL/25/A1219

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




ఏలురు ELURU | సంపుటి : 02 | సంచిక : 80 | గురువారం | ఫిబ్రవరి 19, 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు : 12 | వెల : 3 రూ


Vol.No : 02 | Issue No : 80 | Thursday | 19 FEBRUARY 2026 | Editor : Ankireddypalle Ramamohan Reddy | Pages 12 | Rs 3/-

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana

# చంద్రబాబు 'నెయ్యి' రాజకీయం

# పచ్చి అబద్ధం

- సుప్రీంకోర్టు సిట్ నివేదికతో వాస్తవాలు వెల్లడి
- హెరిటేజ్ కోసం చేసిన కుట్రను దేవుడు కూడా క్షమించడు
- లడ్డూ వివాదం - బాబు వేసినవి అభాండాలే
- అందులో భాగంగానే కల్తీ నెయ్యి ఆరోపణలు
- రూ.320 బదులు ఏకంగా రూ.700కే పెరిగిన నెయ్యి ధర
- హెరిటేజ్, ఇందాపూర్ డెయిరీల 'చీకటి ఒప్పందం'
- సొంత సంస్థ హెరిటేజ్ కు దేవుడు సొమ్ము దోపిడీ
- బడ్జెట్ అంతా 'డొల్ల' - సూపర్ సిక్స్ హామీల ఊసే లేదు?
- అన్నదాతలు, విద్యార్థులు సహా ఏ వర్గానికీ జరగని మేలు
- దమ్ముంటే సభలో చర్చకు రావాలి
- బొత్స సత్యనారాయణ



ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి : పవిత్రమైన తిరుమల లడ్డూ ప్రసాదాన్ని అడ్డం పెట్టుకుని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేస్తున్న అవినీతి, అసత్య ప్రచారాలను శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ తీవ్రంగా ఖండించారు.అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను, బడ్జెట్ లోని డొల్లతనాన్ని ఎండగట్టారు.తిరుమల లడ్డూ నెయ్యిలో జంతువుల కొవ్వు కలిసిందని గతంలో చంద్రబాబు చేసిన ఆరోపణలు కేవలం రాజకీయ లబ్ధి కోసమేనని బొత్స విమర్శించారు. సుప్రీంకోర్టు నియమించిన సీబీఐ సిట్ నివేదికతో చంద్రబాబు చెప్పేవన్నీ పచ్చి అబద్ధాలని తేలిపోయిందని ఆయన స్పష్టం చేశారు. దేవుడి నైవేద్యాన్ని కూడా వదలకుండా తన 'ధనదాహం' కోసం అపచారం చేస్తున్నారని మండిపడ్డారు.

అందులో భాగంగానే గతంలో కిలో రూ.320కే లభించిన నెయ్యిని, ఇవాళ చంద్రబాబు తన సొంత సంస్థ అయిన హెరిటేజ్ తో సంబంధాలున్న ఇందాపూర్ డెయిరీ ద్వారా కిలో రూ.700 కు సరఫరా చేస్తూ ప్రజాధనాన్ని దోచుకుంటున్నారని బొత్స నిలదీశారు. రూ.320 నుంచి రూ.700 కు ధరను రెట్టింపు చేయడం వెనుక ఉన్న అవినీతిపై చర్చకు రావాలని డిమాండ్ చేశారు. మరోవైపు కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ అంతా వట్టి డొల్ల అని తేల్చి చెప్పారు.

2 లో



## గూగుల్ నిపుణులు, విద్యార్థులతో కలిసి పనిచేయగలదు

» సుందర్ పిచాయ్

న్యూఢిల్లీ : దేశ రాజధాని ఢిల్లీలో ఎఐ శిఖరాగ్ర సదస్సు జరుగుతుంది. ఈ సదస్సుకి తరలివచ్చిన ప్రపంచ టెక్ దిగ్గజాలు, దేశీయ పారిశ్రామిక నేతలతో బుధవారం ప్రధాని ఉన్నతస్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశం కృత్రిమ మేథస్సులో భారతదేశ నాయకత్వాన్ని బలోపేతం చేయడం, ద్వైపాక్షిక భాగస్వామ్యాలను మరింతగా పెంచడానికి దోహదపడింది అని మోడీ పేర్కొన్నారు.అలాగే గూగుల్ సిఇఓ సుందర్ పిచారుతో ప్రధాని మోడీ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా 'ఢిల్లీలో జరిగిన ఎఐ ఇంపాక్ట్ సమ్మిట్ సందర్భంగా సుందర్ పిచాయ్ ను కలవడం నాకు చాలా ఆనందంగా ఉంది. ఎఐలో భారతదేశం చేస్తున్న పని గురించి నేను తనతో మాట్లాడాను. ఈ రంగంలో మన ప్రతిభావంతులైన విద్యార్థులు, నిపుణులతో గూగుల్‌తో మనం ఎలా పని చేయగలమో గురించి కూడా మాట్లాడుకోవడం జరిగింది' అని మోడీ సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు చేశారు.



## మున్సిపల్ శాఖకు సంబంధించిన రెండు బిల్లులకు అసెంబ్లీ

# ఆమోదం

- భవన నిర్మాణ సమయంలో ఖాళీ స్థలం పన్ను (VLT) 50 శాతానికి తగ్గిస్తూ చట్ట సవరణ బిల్లు
- భవన నిర్మాణ వ్యయ భారం తగ్గించేలా ప్రభుత్వం కీలక నిర్ణయం
- మున్సిపల్ చట్టాల్లో లెప్రసి పదాన్ని తొలగిస్తూ సవరణ బిల్లుకు ఆమోదం
- రెండు బిల్లులను సభలో ప్రవేశపెట్టిన మంత్రి నారాయణ

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి : మున్సిపల్ శాఖకు సంబంధించిన రెండు కీలక సవరణ బిల్లులకు అసెంబ్లీ ఆమోదముద్ర వేసింది..వీటిలో ఒకటి వేకెండ్ ల్యాండ్ ట్యాక్స్ సగానికి తగ్గించే బిల్లు కాగా... మరొకటి లెప్రసీ పదాన్ని తొలగిస్తూ తీసుకొచ్చిన సవరణ బిల్లు...ఈ రెండు బిల్లులను మంత్రి నారా యణ అసెంబ్లీలో ప్రవేశపెట్టారు.. స్వల్పంగా చర్చ తర్వాత రెండు బిల్లులకు శాసనసభ ఆమోదం తెలిపింది.

- మిగతా 2లో..

## విశాఖ తీరంలో ఇంటర్నేషనల్

# ఫ్లీట్ రివ్యూ



- ఐఎన్ఎస్ సుమేధపై ప్రయాణించిన రాష్ట్రపతి
- ముర్ముతో పాటు పాల్గొన్న గవర్నర్, సిఎం, డిప్యూటి సిఎం

ప్రజాభూమి ప్రతినిధి,విశాఖపట్నం : దేశ తీర ప్రాంత ప్రయోజనాలు కాపాడటంలో నేవీది కీలకపాత్ర అని భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తెలిపారు. సముద్ర వాణిజ్యంలో సైతం నేవీ సుస్థిరత తీసుకొచ్చిందని పేర్కొన్నారు. విశాఖపట్నం తీరం వేదికగా జరుగుతున్న ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ (ఐఎఫ్ఆర్) బుధవారం ప్రారంభమయ్యాయి. బుధవారం ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి ముర్ముతోపాటు ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పాల్గొని.. ఐఎన్ఎస్ సుమేధపై ప్రయాణించారు. నేవీ సిబ్బంది నుంచి రాష్ట్రపతి గౌరవ వందనం స్వీకరించారు. వివిధ దేశాల నుంచి వచ్చిన 19 విదేశీ నౌకలు, భారత నేవీకి చెందిన 45 నౌకలు, కోస్ట్‌గార్డ్,

2 - పేజీలో..



## మాజీ మంత్రి అంబటి రాంబాబుకు

# బెయిల్


ప్రజాభూమి ప్రతినిధి,గుంటూరు : వైసిపి సీనియర్ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబుకు గుంటూరు కోర్టు బెయిల్ మంజూరు చేసింది. సత్తెనపల్లి లక్కీ డ్రా కేసులో నిందితుడిగా ఉన్న ఆయనకు గుంటూరు జిల్లా కోర్టు బుధవారం బెయిల్ మంజూరు చేసింది. అంబటి రాంబాబును విచారించేందుకు తమకు కస్టడీకి అప్పగించాలని పోలీసులు దాఖలు చేసిన పిటిషన్‌ను జడ్జి కొట్టివేశారు.

- మిగతా 2లో..

## టీటీడీ కల్తీ నెయ్యి వ్యవహారంపై అసెంబ్లీలో

# చర్చకు సిద్ధం

» హోంమంత్రి వంగలపూడి అనిత



ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి : టీటీడీ కల్తీ నెయ్యి వ్యవహారంపై అసెంబ్లీలో తాము చర్చకు సిద్ధమని ఆంధ్రప్రదేశ్ హోంమంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు. ప్రజాహితం గురించి ఎలాంటి చర్చలకైనా తాము సిద్ధమని, ఆధారాలతో రావాలని వైసీపీ సభ్యులకు సవాల్ విసిరారు. అసెంబ్లీ మీడియా పాయింట్‌లో మంత్రి అనిత మాట్లాడారు. టీటీడీ కల్తీ నెయ్యి వ్యవహారంపై సిట్ తమ ప్రభుత్వానికి ఇచ్చిన రిపోర్టులో అసలు అది నెయ్యి కాదని,రసాయనాల మిశ్రమమని చెప్పిందని తెలిపారు. గతంలో కూడా పింక్ డైమండ్ గురించి వైసీపీ సభ్యులు సభ సమయాన్ని వృథా చేశారని విమర్శించారు. అధికారుల విచారణలో పింక్ డైమండ్ అనేది లేదని తేలిందన్నారు.

- మిగతా 2లో..

## రాష్ట్ర ప్రభుత్వాల స్వయంప్రతిపత్తి కోసం

# రాజ్యాంగాన్ని మార్చాలి

తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె స్టాలిన్

చెన్నై : కేంద్రం అధికారాలన్నీ తన వద్దే ఉంచుకుని.. రాష్ట్రాలను ఏమాత్రం గౌరవించడంలేదు. అందుకే రాష్ట్ర ప్రభుత్వాలను స్వయంప్రతిపత్తి సంస్థలుగా మార్చడానికి రాజ్యాంగాన్ని సవరించాలని తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె స్టాలిన్ బుధవారం అసెంబ్లీలో డిమాండ్ చేశారు. 'ప్రతి నిధి కోసం కేంద్ర ప్రభుత్వంతో పోరాడాల్సిన పరిస్థితిలో మనం ఉన్నాము. వాళ్లు ఇచ్చే, మనం తీసుకునే స్థితిలో మనం ఎంతకాలం ఉండాలి? అని నేడు అసెంబ్లీలో ఆయన ప్రశ్నించారు. కేంద్ర- రాష్ట్ర సంబంధాలను అధ్యయనం చేయడానికి ఏర్పాటు చేసిన ఉన్నతస్థాయి కమిటీ నివేదికలోని మొదటి భాగాన్ని అసెంబ్లీలో నేడు ఆయన ప్రవేశపెట్టారు. రాష్ట్ర ప్రభుత్వాలను పూర్తి అధికార ప్రభుత్వాలుగా మార్చడానికి రాజ్యాంగాన్ని సవరించాలి.

2 లో



## ముక్కుపచ్చలారని పసిబిడ్డపై గంజాయి మత్తులో

# జరిగిన పైశాచికం ఇది

- మదనపల్లిలో బాలికపై జరిగిన అఘాయిత్యంపై వైఎస్ షర్మిల తీవ్ర విచారం
- గంజాయి మత్తులోనే ఈ దారుణం జరిగిందని ఆరోపణ
- డ్రగ్స్‌ను అరికట్టడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని విమర్శ
- గంజాయిపై ఉక్కుపాదం మోపాలని సీఎం చంద్రబాబుకు డిమాండ్
- బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని విజ్ఞప్తి
- ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల



ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : మదనపల్లెలో ఏడేళ్ల బాలికపై జరిగిన హత్యాచారం అత్యంత దారుణమని, గంజాయి మత్తులో ముక్కుపచ్చలారని పసిబిడ్డపై జరిగిన ఈ పైశాచిక ఘటన తనను తీవ్రంగా కలచివేసిందని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తెలిపారు. ఈ దారుణ ఘటన పట్ల కాంగ్రెస్ పార్టీ పక్షాన తీవ్ర విచారం వ్యక్తం చేస్తున్నామని, బాలిక కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నామని పేర్కొన్నారు.

⏭ వివరాలు 2లో..

ప్రజాభూమి
గురువారం, ఫిబ్రవరి 19, 2026


# చంద్రబాబు 'నెయ్యి' రాజకీయం పచ్చి అబద్ధం

సభలో వాస్తవాలు వెలుగులోకి వస్తాయనే భయంతోనే ప్రభుత్వం చర్చకు రావడం లేదన్న బొత్స సత్యనారాయణ.. దమ్ముంటే పూర్తిస్థాయి చర్చకు రావాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఇంకా ఏమన్నారంటే...

**హెరిటేజ్ కోసమే చంద్రబాబు నెయ్యి నాటకం..**
పవిత్రమైన తిరుమల లడ్డూ ప్రసాదంలో వాడే నెయ్యిలో జంతుకొవ్వు, పందికొవ్వు కలిసిందని అభాండాలు వేసిన సీఎం చంద్రబాబు ఆరోపణలు సుప్రీంకోర్టు నియమించిన సీబీఐ సిట్ నివేదికతో పచ్చి అబద్ధాలని తేలిపోయింది. చంద్రబాబు తన ధనదాహం, దుర్బుద్ధితో దేవదేవుడి నైవేద్యాన్ని ఆసరాగా పెట్టుకుని కేవలం రూ.320 కే కొంటున్న కేజీ నెయ్యిని, హెరిటేజ్ తో సంబంధాలున్న ఇందాపూర్ డెయిరీ ద్వారా సరఫరా చేస్తూ దోచుకుతింటున్నారు. గడిచిన వారం రోజులుగా ఈ మొత్తం వ్యవహారాన్ని రాష్ట్ర ప్రజలందరూ గమనిస్తున్నారు. ఈ అంశం మీద చర్చించాలని మేం శాసనమండలిలో పట్టుబట్టాం. హోంమంత్రి అనిత ఒక నిమిషం పాటు కల్తీ నెయ్యి గురించి మాట్లాడారు. మేం కూడా దానిపై చర్చించాలన్నాం. వాస్తవాలు అందరికీ తెలుస్తాయి? సీబీఐ తన నివేదికలో ఏం చెప్పిందో కూడా తెలుస్తుంది. చంద్రబాబు నాయుడు, కూటమి ప్రభుత్వం స్వామి వారి డబ్బులను ఏ విధంగా కైంకర్యం చేస్తున్నారో వాటిపైనా చర్చించమని కోరుతున్నా వారు రావడం లేదు.

**హామీల ఊసే లేని డొల్ల బడ్జెట్..**
మరోవైపు ప్రభుత్వం ఒట్టి డొల్ల బడ్జెట్ ను ప్రవేశపెట్టింది. ప్రజల అవసరాలను తీర్చడంలోనూ, ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలు ఊసు కూడా లేకుండానే బడ్జెట్ ను రూపకల్పన చేశారు. వాటిపైనా చర్చిద్దాం అంటే కూడా ప్రభుత్వం ముందుకు రావడం లేదు. దాటవేత ధోరణిలో కాలయాపన చేస్తోంది. కేవలం బురద జల్లి వారినే తుడుచుకోమంటూ చేతులు దులుపుకుంటోంది. ఇవాళ హెరిటేజ్ సంస్థ ఇందాపూర్ డెయిరీతో చీకటి ఒప్పందం చేసుకుని దోచుకుతింటోంది. ఇది ముమ్మాటికీ వాస్తవం. దీనిపై చర్చిద్దామంటే ఎందుకు ముందుకు రావడం లేదు? గతంలో నోటికొచ్చినట్లు మాట్లాడిన మీరు ఇప్పుడెందుకు నోరు విప్పడం లేదు?

**చర్చకు రాని ప్రభుత్వం..**
వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గా మా డిమాండ్ ఒక్కటే ఒకవైపు నెయ్యి పేరుతో జరుగుతున్న దోపిడీపై చర్చిస్తూనే ప్రజాసమస్యలపై కూడా చర్చ నిర్వహించాలి. రెండింటినీ సమన్వయం చేసుకోవాలి. కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లోపభూయిష్టంగా ఉంది. రూ.3.35 లక్షల కోట్ల రూపాయలు బడ్జెట్ రూపకల్పన చేసి, అందులో రూ.90 వేల కోట్ల లోటు బడ్జెట్ పెట్టినా.. అందులో రైతులు, యువకులు, నిరుద్యోగులు, ఉద్యోగులతో పాటు ఏ ప్రజల అవసరాలను తీర్చడంలోనూ, సూపర్ సిక్స్ హామీల అమలు చేయడంలోనూ ప్రభుత్వం సఫలీకృతం కాలేదు. వీటిని బడ్జెట్ లో చూపించకుండానే బడ్జెట్ తయారు చేశారు. వీటన్నింటిపై చర్చించకుండానే కేవలం ప్రజాధనాన్ని దోచుకోవడంపైనే దృష్టి పెట్టారు. వైయస్సార్సీపీ చెబుతున్న అంశాల్లో తప్పు ఉంటే... చర్చించాలని కోరుతున్నాం. చంద్రబాబు వ్యాఖ్యలు, కూటమి నేతలు మాట్లాడిన మాటలు, అసలు వాస్తవాలు అన్నింటినీ చూపిస్తాం. ఇప్పటికే హెరిటేజ్ సంస్థకు, ఇందాపూర్ డెయిరీకి ఉన్న లింకులు, అనుబంధాలపై ఇప్పటికే ఆధారాలతో సహా వివరించాం. దీంతో నిన్న సాయంత్రం టీటీడీ నుంచి వివరణ ఇప్పించారు. దానికి బదులు నేరుగా సభలో చర్చించాలంటే మాట్లాడ్డం లేదు. ముందుకు రావడం లేదు. నిరంతరం తప్పుడు ప్రచారం, దోచుకోవడం దీనికోసం అవినీతి...ఇదే లక్ష్యంగా పాలన సాగుతోంది. సుప్రీం కోర్టు ఆధ్వర్యంలో మీరు నియమించిన సిట్ అధికారుల నివేదికలోనే వాస్తవాలన్నీ బయటపడ్డాయి.

**ప్రభుత్వ దోపిడీపై బీజేపీ మౌనం వీడాలి..** అన్నింటికన్నా ముఖ్యమైన అంశం. ఇంతవరకు రూ.320 నుంచి రూ350 వరకు కొన్న నెయ్యిని రూ.700 కు పెంచి రెట్టింపు చేశారంటే ఎంత అవినీతి జరిగిందో అర్ధం అయింది. ఇదే విషయం ప్రశ్నిస్తే పాల ధరలు పెరిగాయని చెబుతున్నారు. వాస్తవానికి రూ.320 కేజీ నెయ్యి ఏ సంవత్సరం కొనుగోలు చేశారు? అప్పుడు పాల ధర లీటర్ ఎంతుంది? రూ.700 కేజీ నెయ్యి కొంటున్నప్పుడు లీటర్ పాలధర ఎంత ఉంది? దీని చర్చించడానికి సిద్దమా? మీ ఇష్టం వచ్చినట్లు రేట్లు పెంచుకుని మీ సొంత సంస్థలకు దోచిపెడుతుంటే ప్రజలు అమాయకులనుకుంటున్నారా? చంద్రబాబు గారూ? మీ మాటలు దెయ్యాలు వేదాలు వల్లిస్తున్నట్టుంది. మీకు చిత్తశుద్ది ఉంటే, మీరు ఆ రోజు సీఎం చంద్రబాబు తన మాటల మీద నిలబడి ఉంటే, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కూడా తన మాటలమీద కట్టుబడి ఉంటే చర్చకు రండి.

భారతీయజనతాపార్టీ నేతలను కూడా సూటిగా ప్రశ్నిస్తున్నాను. నెయ్యి పేరుతో చంద్రబాబు సొంత సంస్థకు అడ్డగోలుగా దోచిపెడుతున్న వైనాన్ని సమర్ధిస్తారా? మీ నోటికొచ్చినట్లు మాట్లాడి... కల్తీ జరిగిందని ఆరోపించి... దాన్ని సాకుగా చూపించి రెట్టింపు ధరకు నెయ్యి సరఫరా కాంట్రాక్ట్ ను మీ సొంత సంస్థలకు కట్టబెట్టి దోచుకోవడం దురదృష్టకరం. ప్రజలు ఆస్తులకు రక్షకులుగా ఉండాల్సిన వాళ్లు.. ప్రభుత్వ పెద్దలే ఇలాంటి తప్పులు చేస్తుంటే అధికారంలో కొనసాగే హక్కు ఉంటుందా? చంద్రబాబుకి, కూటమి ప్రభుత్వానికి ఒక్క రోజు కూడా అధికారంలో కొనసాగే హక్కు లేదు.

కోట్లాది మంది ప్రజలు మీ బడ్జెట్ మీద వారికి ఏం మేలు చేయబోతున్నారన్న దానిపై ఆశగా ఎదురు చూస్తున్నారు. మీ బడ్జెట్ లో ఏ వర్గానికీ మేలు జరగలేదు కాబట్టి... వాటి నుంచి డైవర్ట్ చేయడానికే తిరుమల లడ్డూ అంశాన్ని తెరపైకి తీసుకొచ్చారు. అక్కడ కూడా తప్పుడు ఆరోపణలు చేశారు. నెయ్యి కొనుగోలు లో ఇందాపూర్ డెయిరీ ని అడ్డం పెట్టుకుని తన సొంత హెరిటేజ్ కు చేస్తున్న దోపిడీ బయటపడింది. లడ్డూ ప్రా శస్త్యాన్ని అపచారం చేసింది చంద్రబాబు మాత్రమేనని బొత్స సత్యనారాయణ తేల్చి చెప్పారు. బడ్జెట్ పై ఇకనైనా చర్చకు రావాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## సంపాదకీయం

### గ్రామ, పట్టణాల అభివృద్ధి లక్ష్యం కావాలి !

గ్రామాలు, పట్టణాల ఎన్నికలు పూర్తిక ఆవడంతో ఇక అభివృద్ధిపై దృష్టి పెట్టాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి సాగించే బాధ్యత సిఎం రేవంత్‌పై ఉంది. ఎన్నికల్లో ఎన్ని రాజకీయాలు చేసినా, అభివృద్ధి విషయంలో సమన్వయంతో అందరినీ కలుపుకుని పోవాల్సి ఉంటుంది. రానున్నది వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకుని ముందుకు సాగాల్సి ఉంది. మంచినీరు, పారిశుద్యం లాంటి సమస్యలు రాజ్యమేలుతున్నాయి. గ్రామస్థాయిలో అవినీతి విపరీతంగా ఉంది. పంచాయితీ వ్యవహారాలను, మున్సిపల్ వ్యవహారాలను పారదర్శకంగా సాగించాలి. పూర్తిస్థాయి కంప్యూటీకరణతో పనులను వేగంగా జరిగేలా చూడాలి. ఎందుకంటే అవినీతిరహిత, పారదర్శక పాలన అన్నది గ్రామాల నుంచే ప్రారంభం కావాలి. మున్సిపాలిటీల్లో కూడా పారదర్శక విధానాలకు పెద్దపీట వేయాలి. మంచినీరు, పారిశుద్ధ్య పనులకు ప్రాధాన్యం ఇవ్వాలి. నిధుల విడుదలలో కూడా రాజకీయాలు లేకుండా చూడాలి. గ్రామాభివృద్ధిలో సర్పంచ్ ల పాత్ర అత్యంత కీలకం. నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లకు, మున్సిపల్ ఛైర్మన్లకు పాలనా పరమైన అవగాహన కల్పించాలి. ఇప్పటికే పంచాయతీల సర్పంచ్‌లకు విడతల వారీగా శిక్షణ అందిస్తున్నారు. మున్సిపల్ ఛైర్మన్లకు, వైఎస్ ఛైర్మన్లకు కూడా శిక్షణ అందించాలని సిఎం నిర్ణయించారు. అందువల్ల పాలనా పరంగా ప్రజలకు సేవ చేసేలా శిక్షణ ఇవ్వాలి. చేయిచాపే విధానాలకు స్వస్తిపలకాలి. ఈ విషయంలో వారికి కఠినమైన ఆదేశాలు ఇవ్వాలి. పంచాయతీరాజ్ చట్టం, గ్రామాభివృద్ధి కార్యక్రమాల అమలు విధానం, ఆర్థిక నిర్వహణ, సామాజిక బాధ్యతలు, పారదర్శక పాలన అంశాలపై సవివరంగా మార్గనిర్దేశం చేస్తున్నారు. సర్పంచ్‌లు గ్రామంలో జరుగుతున్న ప్రతీ అభివృద్ధి కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ ముందుకెళ్లాలని సూచించారు. ఇకపోతే కొత్తగా కొలువుదీరిన మున్సిపల్ పాలకవర్గాలకు సమస్యలు స్వాగతం పలుకుతున్నాయి. ఇచ్చిన హామీలను నెరవేర్చడం సవాల్‌గా మారనుంది. పట్టణాల్లో ముఖ్యంగా పారిశుద్ధ్య నిర్వహణ అధ్వానంగా మారింది. పట్టణాల్లో రోడ్లు, డ్రైనేజీలు కంపుకొడుతున్నాయి. అనేక వార్డుల్లో తాగునీటి సమస్యల నెలకొన్నది. విలీన గ్రామాలు, శివారు పల్లెల్లో కనీస మౌలిక సదుపాయాలు కరువయ్యాయి. మున్సిపాలిటీల్లో పాలన గాడి తప్పింది. మౌలిక సదుపాయాలను కల్పించడంలో అధికార యంత్రాంగం ఘోరంగా విఫలమైంది. మరోపక్క పట్టణాలో విచ్చలవిడిగా అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు. అనుమతులు లేకుండా నిర్మాణాలను చేపడుతున్నా, పట్టణ ప్రణాళికశాఖ అడ్డుకోలేకపోతున్నది. పట్టణంలో అభివృద్ధి పనులకు నిధులు మంజూరైనా, పనులు ప్రారంభంకాక పోవటంతో అభివృద్ధికి నోచుకోవడంలేదు. మరోపక్క పారిశుద్ధ్య నిర్వహణ పనులు సక్రమంగా చేపట్టడం లేదు. ఇన్ని సమస్యలు, సవాళ్ల మధ్య కొత్త పాలకవర్గం బోధన్ మున్సిపాలిటీలో పాలనా పగ్గాలు చేపట్టింది. వీధి కుక్కల బెడద గ్రామాలు మొదలు, పట్టణ్నాల వరకు ఉంది. కోతుల సమస్య అత్యంత దారుణంగా ఉంది. వీటి నివారణకు చర్యలు తీసుకోవాల్సి ఉంది. లేకుంటే ఇదో పెద్ద సమస్యలగా పరిణమించడం ఖాయం. దోమలు విజృంభిస్తున్నాయి. దీనికితోడు అంటువ్యాధుల బెడద ఉంది. మిషన్ భగీరథ పేరుతో ఊదరగొట్టినా పాత మంచినీటి పథకాలకే కొత్తగా పేరు పెట్టారు. ఎక్కడా సక్రమంగా మంచినీటి వ్యవస్థ లేకుండా పోయింది. తాగునీటి సమస్య తీవ్రంగా ఉండడంతో పలు పట్టణాల్లో కొత్తగా వెలసిన శివారు కాలనీలకు తాగునీరు అందడంలేదు. తరచుగా తాగునీటి పైప్‌లైన్లు పగిలిపోతున్నాయి. తాగునీటి లీకేజీలను అరికట్టడం మున్సిపాలిటీలకి సమస్యగా మారింది. ఈ దశలో తాగునీటి సమస్య పరిష్కారం కోసం 'అమృత్ 2.0' పథకం కింద పనులు చేపట్టి త్వరితగతిన పూర్తిచేయాల్సి ఉంటుంది. కాంట్రాక్టర్ల నిర్లక్ష్యంతో ఈ పనులు నత్తనడకన జరుగుతున్నాయి. వచ్చే వేసవినాటికి తాగునీటి పైప్‌లైన్ల ఏర్పాటు పూర్తిచేయాల్సిన బాధ్యత కొత్త పాలకవర్గంపై ఉంది. పెద్ద గ్రామాలను మున్సిపాలిటీలుగా మార్చారు. పలు శివారు గ్రామాలను కలిపేసారు. మున్సిపాలిటీలో పదేండ్ల క్రితం చుట్టుపక్కల ఉన్న గ్రామాలు విలీనమయ్యాయి. అక్కడి ప్రజలపై పన్నుల భారం పెరిగిందే తప్ప, అందుకు తగిన అభివృద్ధి పనులు చేపట్టడంలేదు. ముఖ్యంగా పట్టణ శివారుల్లోని కాలనీలు కనీసం రోడ్లు, డ్రైనేజీలకు నోచుకోవడం లేదు. శ్మశాన వాటికల సమస్య తీవ్రంగా ఉంది. పట్టణాల్లో కొన్నిచోట్ల దాతల సహకారంతో పునర్నిర్మించినా వందలవేల సంఖ్యలో శ్మశాన వాటికలు అధ్వాన్నంగా ఉన్నాయి. ఇకపోతే ఇంటింటికీ చెత్త సేకరణ రోజు విడిచి రోజు జరుగు తున్నప్పటికీ, ఈ సేకరణ సక్రమంగా జరగడంలేదు. పారిశుధ్య కార్మికుల కొరత, సరిపడా చెత్త వాహనాలు లేకపోవడం ఇందుకు కారణం. పెద్ద రోడ్లను శుభ్రపరిచే స్వీపింగ్ మెషిన్లను రంగంలోకి దింపాల్సి ఉంది. ఓపెన్ డ్రైయినేజీల కారణంగా అనేక పట్టణాల్లోని వార్డుల్లో దుర్గంధం వ్యాపిస్తున్నది. నీటి సరఫరా వ్యవస్థ సక్రమంగా లేదు. మిషన్ భగీరథ పైప్‌లైన్లు సరైన నిర్వహణలేక తరచూ లీకేజీలు అవుతున్నాయి. వార్డుల్లో పందులు, కుక్కలు స్వైర విహారం చేస్తున్నా పట్టించుకునే నాథుడేలేడు. దోమల బెడద తీవ్రంగా ఉంది. ఫాగింగ్ జాడనే లేదు. ఈ సమస్యలన్నీ ఇప్పటికిప్పుడు వచ్చినవి కావు. ఏళ్లుగా రాజ్యమేలుతున్నాయి. సరైన పద్దతిలో పరిష్కారం చేయలేదు. వీటిని పరిశీలించి పరిష్కరించడం ద్వారా సిఎం రేవంత్ రెడ్డి మేలైన పాలనకు బాటలు వేయాలి.

## టీటీడీ కల్తీ నెయ్యి వ్యవహారంపై
# అసెంబ్లీలో చర్చకు సిద్ధం

హెరిటేజ్ 34 సంవత్సరాలుగా ఉన్న సంస్థ అని,హెరిటేజ్ నుంచి దేవాలయాలకు నెయ్యి పంపిణీ చేయకూడదనే నిబంధన పెట్టుకున్నారని చెప్పుకొచ్చారు.

**సభలో రాద్ధాంతం చేస్తే కుదరదు**
వైసీపీ సభ్యులు సంబంధం లేని విషయాలని సభకు తీసుకువచ్చి రాద్ధాంతం చేస్తే కుదరదని, ఆధారాలు ఉంటే రండి చర్చకు సిద్ధమని హోంమంత్రి అనిత సవాల్ విసిరారు. వైసీపీ నేతలకు దేవుడంటే లెక్క లేదని మండిపడ్డారు. టీటీడీ నెయ్యికి సంబంధించి సేకరణ లేని సంస్థకు జగన్ హయాంలో కాంట్రాక్ట్ ఇచ్చారని, ఆ నెయ్యిలో ఎలాంటి రసాయనాలు కలిపారో కూడా సభలో చర్చిద్దామని ఛాలెంజ్ చేశారు. ఎవరితోనైనా ఆడుకోండని.. కానీ వేంకటేశ్వరస్వామితో ఆటలాడొద్దని హెచ్చరించారు. సాక్షి పేపర్‌లో రాసిన విషయాలని వైసీపీ సభ్యులు సభలో మాట్లాడుతున్నారని హోంమంత్రి అనిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# మాజీ మంత్రి అంబటి రాంబాబుకు బెయిల్

ఈ కేసులో కస్టడీ అవసరం లేదని అభిప్రాయపడిన న్యాయస్థానం, పోలీసుల అభ్యర్థనను తోసిపుచ్చింది. మరోవైపు అంబటి తరపు న్యాయవాదులు దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై వాదనలు విన్న అనంతరం కోర్టు ఆయనకు బెయిల్ మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. సత్తెనపల్లిలో అక్రమంగా లక్కీ డ్రా నిర్వహించారనే ఆరోపణలతో అరెస్టయిన అంబటి రాంబాబు, ప్రస్తుతం రాజమండ్రి సెంట్రల్ జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నారు. కోర్టు నుంచి బెయిల్ ఉత్తర్వులు అందగానే, అధికారిక ప్రక్రియ ముగిసిన తర్వాత ఆయన జైలు నుంచి విడుదల కానున్నారు.

# విశాఖ తీరంలో ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ



మర్చంట్ నేవీ, పరిశోధనా నౌకలు 9 ఫ్లీట్ రివ్యూలో పాల్గొన్నారు. ఆరు వరుసల్లో 71 యుద్ధ నౌకలు పరేడ్ నిర్వహించాయి. విశాఖ తీరంలో ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ కొనసాగుతోంది. ఆరు వరుసల్లో 71 యుద్ధ నౌకలు పరేడ్ నిర్వహించాయి. ఈ కార్యక్రమాన్ని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ నేరుగా వీక్షించారు. నేవీ సిబ్బంది నుంచి రాష్ట్రపతి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఐఎన్ఎస్ సుమేధ నౌకపై రాష్ట్రపతితో పాటు గవర్నర్, సీఎం, డిప్యూటీ సీఎం ప్రయాణించారు. రష్యా, ఆస్ట్రేలియా, యూఏఈ.. తదితర దేశాల నుంచి వచ్చిన 19 విదేశీ నౌకలు, భారత నేవీకి చెందిన 45 నౌకలు, కోస్ట్‌గార్డ్, మర్చంట్ నేవీ, పరిశోధన నౌకలు 7 ఫ్లీట్ రివ్యూలో పాల్గొన్నాయి.

# మున్సిపల్ శాఖకు సంబంధించిన రెండు బిల్లులకు అసెంబ్లీ ఆమోదం



మున్సిపల్ శాఖలో ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ను ప్రోత్సహించేలా చట్ట సవరణ చేస్తున్నట్లు మంత్రి నారాయణ తెలిపారు.నరెడ్కో,క్రెడాయ్ తో పాటు వివిధ సంఘాలు ఇచ్చిన వినతులను పరిగణనలోకి తీసుకొని బిల్డర్లను ప్రోత్సహించడం,భవన నిర్మాణ రంగంలో పారదర్శకత తీసుకొచ్చేలా ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ చట్టాల్లో మార్పులు తీసుకొచ్చామన్నారు.భవన నిర్మాణ సమయంలో ఖాళీ స్థలం పన్ను విధించడం వల్ల బిల్డర్లు,డెవలపర్స్ పై అదనపు ఆర్థిక భారం పడుతుందనే విషయాన్ని తమ దృష్టికి తీసుకొచ్చినట్లు మంత్రి చెప్పారు...దీంతో ఈ పన్ను(ఖాు) 50 శాతానికి తగ్గిస్తూ చట్ట సవరణ చేసామని మంత్రి చెప్పారు...దీని ప్రకారం భవన నిర్మాణ అనుమతి పొందినప్పటి నుంచి ఆక్యుపెన్సీ సర్టిఫికేట్ వచ్చే వరకు లేదా భవనం పూర్తయిన తేదీ లేదా అట్టి అనుమతి చెల్లుబాటు ముగిసే వరకూ లేదా దానిని పొడిగించిన చెల్లుబాటు తేదీ ఏది ముందు అయితే అప్పటివరకూ ఖాళీ స్థలం పన్నులో 50 శాతం మాత్రమే సరిపోతుందన్నారు. దీంతో పాటు సుప్రీంకోర్టు గత ఏడాది మే 7వ తేదీన ఇచ్చిన ఆదేశాల ప్రకారం కుష్టు వ్యాధి బాధితుల్లో వివక్ష లేకుండా చూసేలా చట్టంలో సవరణ చేసినట్లు మంత్రి నారాయణ చెప్పారు. లేప్రసి అంటువ్యాధి కాదని...అందుకే చట్టాల్లో ఉన్న ఆ పదాన్ని తొలగిస్తున్నట్లు మంత్రి చెప్పారు.అంటువ్యాధుల విషయంలో ప్రభుత్వ అవసరాన్ని బట్టి ఎప్పుడైనా నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.

## బహుళ ప్రయోజనాల
# సూక్ష్మ సేద్యం..

**రాయితీపై బిందు, తుంపర సేద్య పరికరాలు**
**అన్నదాతలు సద్వినియోగం చేసుకోవాలి : జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

విజయవాడ : సూక్ష్మ సేద్యంతో తక్కువ నీటితో ఎక్కువ విస్తీర్ణంలో పంటలు సాగుచేయడం, అధిక దిగుబడులు సాధించడం వంటి బహుళ ప్రయోజనాలు ఉంటాయని.. ఈ నేపథ్యంలో అన్నదాతలు ప్రభుత్వం అందిస్తున్న సూక్ష్మ సేద్య పథకాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. లెక్టర్ లక్ష్మీశ బుధవారం తిరువూరు ఆర్‌డీవో కె.మాధురి, అధికారులతో కలిసి ఎ.కొండూరు మండలం, రేపూడి గ్రామ పంట పొలాలను సందర్శించారు. సూక్ష్మ సేద్యం పథకం ద్వారా ప్రయోజనం పొందుతూ రైతు జి.విష్ణువర్ధన్‌రెడ్డి సాగుచేస్తున్న మొక్కజొన్న పంటను, పరికరాలను పరిశీలించారు. పథకం ప్రయోజనాలపై రైతులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ వ్యవసాయ, ఉద్యాన పంటల సాగులో సాగునీటి యాజమాన్యం చాలా ప్రధానమైనదని.. సాగునీటి వనరుల సద్వినియోగంలో బిందు సేద్యం, తుంపర సేద్యం చాలా కీలకమైనవన్నారు. 2025-26లో 2,200 హెక్టార్లకు రాయితీపై బిందు, తుంపర సేద్య పరికరాలను అందించాలనే లక్ష్యంతో జిల్లాలో ఏపీ మైక్రో ఇరిగేషన్ పథకాన్ని విజయవంతంగా అమలుచేస్తున్నామన్నారు. ఈ లక్ష్యానికి మించి కూడా 3,500 హెక్టార్ల వరకు రైతులకు ప్రయోజనం కల్పించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఏడు కంపెనీల ద్వారా పరికరాలు అమర్చుతున్న వివరించారు. సాగునీరు, కరెంటు వినియోగంలో 50 శాతం పొదుపుతో పాటు ఉన్న నీటితో ఎక్కువ విస్తీర్ణానికి నీరు అందించడం సూక్ష్మ సేద్యంతో సాధ్యమవుతుందని.. భూసారానికి, భూ సమతుల్యతకు ఎలాంటి హానీ కలగకుండా సాగువ్యయంలో దాదాపు 40 శాతాన్ని ఈ విధానంతో ఆదా చేసుకోవచ్చన్నారు. మామిడి, జామ, నిమ్మ, అరటి, బొప్పాయి, కొబ్బరి వంటి పంటలతో పాటు కూరగాయలు, పూల తోటలకు కూడా సూక్ష్మ సేద్యం బాగుంటుందన్నారు. సూక్ష్మ సేద్యం వల్ల ఎకరా మొక్కజొన్నకు దాదాపు ఏడు క్వింటాళ్ల మేర అదనపు దిగుబడి వస్తుందన్నారు. ఆయిల్‌పామ్‌లో అంతరపంటగా మొక్కజొన్న సాగుకు ప్రయోజనకారిగా ఉంటుందన్నారు. ఈ నేపథ్యంలో రైతు సేవా కేంద్రాలు, ఏపీ ఎంఐపీ కార్యాలయం ద్వారా వివరాలు పొంది, రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అవసరం మేరకు శిక్షణ కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నామని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. వ్యవసాయ, ఉద్యాన రంగాల స్థూల జోడింపు విలువ (జీవీఏ)లో వృద్ధికి సూక్ష్మ సేద్యం విధానాలు కూడా ఉపయోగపడతాయని కలెక్టర్ లక్ష్మీశ అన్నారు. కలెక్టర్ వెంట ఏపీ ఎంఐపీ పీడీ పి.ఎం.సుభాని, ఉద్యానశాఖ అధికారి నరేంద్ర కుమార్, వ్యవసాయ శాఖ ఏడీ రంగారావు, సూక్ష్మ సేద్య పథకం జిల్లా కార్యాలయ సిబ్బంది ఉన్నారు.



## రాష్ట్ర ప్రభుత్వాల స్వయంప్రతిపత్తి కోసం రాజ్యాంగాన్ని మార్చాలి

అన్ని రాష్ట్రాలకు స్వయం ప్రతిపత్తి ఉండాలి. భూమి, ఆర్థిక అధికారాలపై హక్కులను పొందేందుకు మనం ఇంకా కష్టపడాలి అని అని స్టాలిన్ ప్రశ్నించారు.
అన్ని అధికారాలను తనవద్దే ఉంచుకున్న కేంద్ర ప్రభుత్వం.. రాష్ట్ర ప్రభుత్వాలను గౌరవించదు. వాళ్లు ఇచ్చి, మనం తీసుకున స్థితిలో ఇంకెన్ని రోజులు కొనసాగాలి? వైవిధ్యభరితమైన భారతదేశానికి సమాఖ్యవాదమే పునాది. అన్ని రాష్ట్రాలకు స్వయంప్రతిపత్తి ఉండాలి. మనం పదేపదే తలవంచుకునే వ్యక్తులం కాదు. మనకు రాష్ట్ర స్వయంప్రతిపత్తి, కేంద్రంలో సమాఖ్యవాదం అవసరం. అప్పుడే మనం మంచి పాలనను పునరుద్ధరించగలం. ఇది కేవలం ఒక్క రాజకీయ పార్టీ డిమాండ్ కాదు. రాజకీయాలకతీతంగా ప్రతి ఒక్కరూ స్వయంప్రతిపత్తి డిమాండ్‌ను గుర్తించాలని స్టాలిన్ నొక్కి చెప్పారు.

## ముక్కుపచ్చలారని పసిబిడ్డపై గంజాయి మత్తులో జరిగిన పైశాచికం ఇది

ఈ మేరకు ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో మాదకద్రవ్యాలు ఏరులై పారుతున్నాయనడానికి మదనపల్లె ఘటనే నిదర్శనమని షర్మిల ఆరోపించారు. డ్రగ్స్, గంజాయిపై డేగ కన్ను పెట్టామని, ఉక్కుపాదం మోపుతామని కూటమి ప్రభుత్వం చెప్పుకోవడమంతా ఆర్భాటమేనని విమర్శించారు. మాదకద్రవ్యాల నిర్మూలనపై ప్రభుత్వం చేస్తున్న ప్రచారమంతా తూతూ మంత్రంగానే మిగిలిపోయిందని ఆమె దుయ్యబట్టారు. ప్రభుత్వ వైఫల్యం కారణంగానే ఇలాంటి దారుణాలు జరుగుతున్నాయని విమర్శించారు. బాధిత బాలిక కుటుంబాన్ని కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని షర్మిల డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి పైశాచిక ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తక్షణమే కఠిన చర్యలు చేపట్టాలని కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ విషయంలో వ్యక్తిగతంగా దృష్టి సారించాలని, గంజాయి, డ్రగ్స్ సరఫరాపై ఉక్కుపాదం మోపడంతో పాటు నిరంతరం నిఘా వ్యవస్థను పటిష్ఠం చేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు. మాదకద్రవ్యాల మహమ్మారి నుంచి రాష్ట్రాన్ని కాపాడటంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించాలని షర్మిల స్పష్టం చేశారు.



# బహుళ ప్రయోజనాల సూక్ష్మ సేద్యం..

**- రాయితీపై బిందు, తుంపర సేద్య పరికరాలు**
**- అన్నదాతలు సద్వినియోగం చేసుకోవాలి**
**- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:
సూక్ష్మ సేద్యంతో తక్కువ నీటితో ఎక్కువ విస్తీర్ణంలో పంటలు సాగుచేయడం, అధిక దిగుబడులు సాధించడం వంటి బహుళ ప్రయోజనాలు ఉంటాయని.. ఈ నేపథ్యంలో అన్నదాతలు ప్రభుత్వం అందిస్తున్న సూక్ష్మ సేద్య పథకాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.కలెక్టర్ లక్ష్మీశ బుధవారం తిరువూరు ఆర్‌డీవో కె.మాధురి, అధికారులతో కలిసి ఎ.కొండూరు మండలం, రేపూడి గ్రామ పంట పొలాలను సందర్శించారు. సూక్ష్మ సేద్యం పథకం ద్వారా ప్రయోజనం పొందుతూ రైతు జి.విష్ణువర్ధన్‌రెడ్డి సాగుచేస్తున్న మొక్కజొన్న పంటను, పరికరాలను పరిశీలించారు. పథకం ప్రయోజనాలపై రైతులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ వ్యవసాయ, ఉద్యాన పంటల సాగులో సాగునీటి యాజమాన్యం చాలా ప్రధానమైనదని.. సాగునీటి వనరుల సద్వినియోగంలో బిందు సేద్యం, తుంపర సేద్యం చాలా కీలకమైనవన్నారు. 2025-26లో 2,200 హెక్టార్లకు రాయితీపై బిందు, తుంపర సేద్య పరికరాలను అందించాలనే లక్ష్యంతో జిల్లాలో ఏపీ మైక్రో ఇరిగేషన్ పథకాన్ని విజయవంతంగా అమలుచేస్తున్నామన్నారు. ఈ లక్ష్యానికి మించి కూడా 3,500 హెక్టార్ల వరకు రైతులకు ప్రయోజనం కల్పించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఏడు కంపెనీల ద్వారా పరికరాలు అమర్చుతున్న వివరించారు. సాగునీరు, కరెంటు వినియోగంలో 50 శాతం పొదుపుతో పాటు ఉన్న నీటితో ఎక్కువ విస్తీర్ణానికి నీరు అందించడం సూక్ష్మ సేద్యంతో సాధ్యమవుతుందని.. భూసారానికి, భూ సమతుల్యతకు ఎలాంటి హానీ కలగకుండా సాగువ్యయంలో దాదాపు 40 శాతాన్ని ఈ విధానంతో ఆదా చేసుకోవచ్చన్నారు. మామిడి, జామ, నిమ్మ, అరటి, బొప్పాయి, కొబ్బరి వంటి పంటలతో పాటు కూరగాయలు, పూల తోటలకు కూడా సూక్ష్మ సేద్యం బాగుంటుందన్నారు. సూక్ష్మ సేద్యం వల్ల ఎకరా మొక్కజొన్నకు దాదాపు ఏడు క్వింటాళ్ల మేర అదనపు దిగుబడి వస్తుందన్నారు. ఆయిల్‌పామ్‌లో అంతరపంటగా మొక్కజొన్న సాగుకు ప్రయోజనకారిగా ఉంటుందన్నారు. ఈ నేపథ్యంలో రైతు సేవా కేంద్రాలు, ఏపీ ఎంఐపీ కార్యాలయం ద్వారా వివరాలు పొంది, రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అవసరం మేరకు శిక్షణ కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నామని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. వ్యవసాయ, ఉద్యాన రంగాల స్థూల జోడింపు విలువ (జీవీఏ)లో వృద్ధికి సూక్ష్మ సేద్యం విధానాలు కూడా ఉపయోగపడతాయని కలెక్టర్ లక్ష్మీశ అన్నారు. కలెక్టర్ వెంట ఏపీ ఎంఐపీ పీడీ పి.ఎం.సుభాని, ఉద్యానశాఖ అధికారి నరేంద్ర కుమార్, వ్యవసాయ శాఖ ఏడీ రంగారావు, సూక్ష్మ సేద్య పథకం జిల్లా కార్యాలయ సిబ్బంది ఉన్నారు.





## పాత్రికేయుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది: మంత్రి కొలుసు పార్థసారధి

### ఏపీయూడబ్ల్యూజే విజయవాడ యూనిట్ డైరీ ఆవిష్కరణ

విజయవాడ ప్రజాభూమి ప్రతినిధి
రాష్ట్ర సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారధి మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో మీడియా కీలక స్థానం కలిగి ఉందన్నారు. పాత్రికేయులు సమాజానికి దిశానిర్దేశం చేసే శక్తిగా నిలుస్తారని కొనియాడారు. వారి సంక్షేమం, భద్రత, వృత్తి గౌరవం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఏపీయూడబ్ల్యూజే విజయవాడ యూనిట్ డైరీని మంత్రి బుధవారం సచివాలయం లోని తన ఛాంబర్లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంలో మీడియా వంతెనలా పనిచేస్తుందని తెలిపారు. బాధ్యతాయుతమైన జర్నలిజం ప్రజాస్వామ్యాన్ని బలపరుస్తుందని చెప్పారు.ఈ డైరీకి సంపూర్ణ ప్రాయోజకత్వం అందించిన అన్విత గ్రూప్ చైర్మన్ బొప్పన అచ్చుతరావు, డైరెక్టర్ బొప్పన నాగభూషణంలను మంత్రి ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. పాత్రికేయుల కార్యక్రమానికి కార్పొరేట్ సంస్థలు సహకరించడం శుభపరిణామమని, ఇలాంటి సహకారం సమాజానికి మేలు చేస్తుందని పేర్కొన్నారు. యూనియన్ అధ్యక్షుడు చావా రవి, కార్యదర్శి దారం వెంకటేశ్వరరావు , ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఏచూరి శివ, కోశాధికారి ఏడుకొండలు , యూనియన్ నాయకులు జి. విజయకుమార్, గోపీనాథ్, బొప్పన రవికుమార్, మల్లికార్జునరావు, నాగేశ్వరరావు తదితరులు హాజరయ్యారు. ఈ డైరీ పాత్రికేయుల వృత్తి కార్యకలాపాలకు ఎంతో ఉపయోగకరమని మంచి సమాచారం పొందుపరిచారని సభ్యులు అభిప్రాయపడ్డారు.

## నాలుగు కార్మిక కోడ్‌ల అమలుపై అభిప్రాయాలను ఆహ్వానించిన కార్మిక శాఖ



విజయవాడ ప్రజాభూమి ప్రతినిధి
కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు కొత్త కార్మిక కోడ్‌ల అమలు ప్రక్రియలో భాగంగా ఆంధ్రప్రదేశ్ కార్మిక శాఖ అభ్యంతరాలు, సూచనలు, అభిప్రాయాలను ఆహ్వానించింది. ఈ సంస్కరణలు కార్మిక చట్టాలను సరళీకరించి ఆధునికీకరించడం లక్ష్యంగా చేపట్టినవని శాఖ తెలిపింది. కార్మికుల హక్కులను రక్షిస్తూ, పరిశ్రమలకు సులభతరమైన వాతావరణం కల్పించడమే ప్రధాన ఉద్దేశమని పేర్కొంది. కేంద్ర ప్రభుత్వం 29 కేంద్ర కార్మిక చట్టాలను నాలుగు కోడ్‌లుగా సమీకరించింది. అవి — కోడ్ ఆన్ వేజెస్, 2019; ఇండస్ట్రియల్ రిలేషన్స్ కోడ్, 2020; కోడ్ ఆన్ సోషల్ సెక్యూరిటీ, 2020; ఆక్యుపేషనల్ సేఫ్టీ, హెల్త్ అండ్ వర్కింగ్ కండిషన్స్ కోడ్, 2020. ప్రస్తుత ఆర్థిక పరిస్థితులు, సాంకేతిక మార్పులు, మారుతున్న ఉపాధి విధానాలకు అనుగుణంగా ఈ కోడ్‌లు రూపొందించబడ్డాయి.అనేక చట్టాలను నాలుగు సమగ్ర కోడ్‌లుగా మార్చడం, సింగిల్ రిజిస్ట్రేషన్, సింగిల్ లైసెన్స్, సింగిల్ రిటర్న్ విధానం ద్వారా అనుసరణ భారాన్ని తగ్గించడం ముఖ్య లక్ష్యాలు. కనీస వేతనాలను అందరికీ వర్తింపజేయడం, వేతన రక్షణను బలోపేతం చేయడం, అసంఘటిత, గిగ్, ప్లాట్‌ఫాం కార్మికులకు సామాజిక భద్రత విస్తరించడం కూడా ఈ సంస్కరణల భాగం. డిజిటల్ వ్యవస్థలు, వెబ్ ఆధారిత తనిఖీలు ద్వారా పారదర్శకత పెంపు, కొన్ని నేరాలకు శిక్షల సరళీకరణ, వివాదాల పరిష్కారానికి వ్యవస్థీకృత విధానాలు, కార్మికుల భద్రత, ఆరోగ్యం, సంక్షేమానికి మెరుగైన నిబంధనలు కూడా ఈ కోడ్‌లలో ఉన్నాయి.

2025 డిసెంబర్ 30న కేంద్ర ప్రభుత్వం డ్రాఫ్ట్ రూల్స్‌ను విడుదల చేసింది. దానికి అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం ఇండస్ట్రియల్ రిలేషన్స్ కోడ్, 2020 మరియు కోడ్ ఆన్ వేజెస్, 2019 కింద ప్రాథమిక నోటిఫికేషన్లు జారీ చేసింది. ఈ నోటిఫికేషన్లు కార్మిక శాఖ అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయి. ఉద్యోగులు, కార్మికులు, యజమానులు, ట్రేడ్ యూనియన్లు, పరిశ్రమ సంఘాలు, వృత్తి సంఘాలు, పౌర సమాజ సంస్థలు మరియు సాధారణ ప్రజలు డ్రాఫ్ట్ నిబంధనలను పరిశీలించి, సూచించిన గడువులోగా తమ అభిప్రాయాలను తెలియజేయాలని కార్మిక శాఖ కోరింది.అభ్యంతరాలు, సూచనలు లిఖితపూర్వకంగా కమిషనర్ ఆఫ్ లేబర్‌కు లేదా నోటిఫికేషన్‌లో పేర్కొన్న అధికారిక ఇమెయిల్/పోర్టల్ ద్వారా పంపవచ్చు. గడువులోగా వచ్చిన ప్రతిపాదనలను పరిశీలించి తుది నియమాలు రూపొందిస్తామని అధికారులు తెలిపారు. కార్మికులు మరియు పరిశ్రమల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని సమతుల్యంగా అమలు చేయడమే ఈ సంప్రదింపుల లక్ష్యమని శాఖ స్పష్టం చేసింది. నోటిఫికేషన్ల ప్రకారం, ఇండస్ట్రియల్ రిలేషన్స్ కోడ్, 2020కు సంబంధించిన సూచనలు సమర్పించేందుకు చివరి తేదీ 15 మార్చి 2026 కాగా, కోడ్ ఆన్ వేజెస్, 2019కు సంబంధించిన సూచనలు సమర్పించేందుకు 30 మార్చి 2026ను గడువుగా నిర్ణయించారు.



## ఈ నెల 21న కృష్ణాయపాలెంలో భారీ సేంద్రియ మేళా

**- రైతులు, వినియోగదారులకు అవగాహన, శిక్షణ సదస్సులు**
**- సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తుల స్టాళ్ల ఏర్పాటు**
**- ఔత్సాహికులు పెద్దఎత్తున పాల్గొని సద్వినియోగం చేసుకోవాలి**
**- ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:
ఈ నెల 21న ఎ.కొండూరు మండలం, కృష్ణాయపాలెం మామిడి తోటలో భారీస్థాయిలో జిల్లాస్థాయి సేంద్రియ మేళా నిర్వహించనున్నామని.. ఈ కార్యక్రమానికి రైతులు, వినియోగదారులు, వ్యవసాయ ఉత్పత్తుల విక్రయ సంస్థలు పెద్దఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ కోరారు.సేంద్రియ ఉత్పత్తులపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం, సేంద్రియ సాగుపై రైతులకు సామర్థ్య అభివృద్ధి, శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం లక్ష్యంగా జిల్లా ప్రకృతి వ్యవసాయ విభాగం ఆధ్వర్యంలో ఈ మేళాను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ మేళాలో సేంద్రియ ఉత్పత్తుల ప్రదర్శన, విక్రయ స్టాళ్లు ఉంటాయని, సేంద్రియ సాగుకు అవసరమైన ఉత్పాదితాల (Organic Farming Inputs)ను కూడా ప్రదర్శించనున్నట్లు తెలిపారు. రైతు–నిపుణుల పరస్పర చర్చా వేదికల ద్వారా సందేహాల నివృత్తితో పాటు మేధోమథనానికి అవకాశముంటుందన్నారు. పంటల సాగులో ఎరువులు, పురుగుమందుల వినియోగాన్ని తగ్గించి పొలంలో సేంద్రియ కర్బనాన్ని పెంచుకోవాలని.. ఈ అంశంపై రైతులకు అవగాహన కల్పించనున్నామని.. సేంద్రియ మేళా సందర్భంగా ఆదర్శ రైతులు, రైతు ఉత్పత్తిదారుల సంస్థలు (ఎఫ్‌పీవోఎస్), ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తున్న వారిని సత్కరించనున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.విజయవాడలో 22న ప్రకృతి వ్యవసాయ మేళా:ప్రకృతి వ్యవసాయ రైతులు, వినియోగదారులు, సంస్థలను ఒకే వేదికపైకి తీసుకొచ్చే లక్ష్యంతో ఈ నెల 22వ తేదీన విజయవాడ ఇందిరాగాంధీ మునిసిపల్ మైదానంలో ప్రకృతి వ్యవసాయ మేళాను నిర్వహించనున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. రైతులు పండించిన ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులకు మంచి మార్కెట్ కల్పించేందుకు మార్కెటింగ్ లింకేజీలు ఏర్పాటు చేయడంతో పాటు ఎంవోయూలపై అవగాహనతో పాటు అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు. రైతులకు తమ పంటలకు గిట్టుబాటు ధర లభించేలా చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఈ మేళాలో ఈ-కామర్స్ సంస్థలు, బిగ్ బాస్కెట్ వంటి సంస్థలు కూడా పాల్గొంటాయని వెల్లడించారు. జిల్లా వ్యాప్తంగా సేంద్రియ వ్యవసాయాన్ని మరింత ప్రోత్సహించి, రైతుల ఆదాయాభివృద్ధికి తోడ్పడే విధంగా ఈ వినూత్న కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ వివరించారు.

## ఫిబ్రవరి 21 వయో వృద్ధుల కోసం నైపుణ్యాభివృద్ధి వర్క్‌షాపులు, ధవళేశ్వరం లో మెడికల్ క్యాంపు నిర్వహణ

### జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి



ప్రజాభూమి ప్రతినిధి రాజమహేంద్రవరం
తూర్పు గోదావరి జిల్లా పరిధిలోని సిటిజన్ల కోసం జాతీయ కార్యాచరణ ప్రణాళిక , రాష్ట్ర కార్యాచరణ ప్రణాళిక (SAPSrC) పథకాల అమలులో భాగంగా వయో వృద్ధుల ఉత్పాదక వృద్ధాప్యం కోసం వివిధ నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు, వర్క్‌షాపులు మరియు మెడికల్ క్యాంపులు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ కలెక్టర్ కీర్తి చేకూరి బుధవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వ విభిన్న ప్రతిభావంతుల, హిజ్రాల మరియు వయో వృద్ధుల సంక్షేమ శాఖ వారి ఆదేశాల మేరకు తూర్పు గోదావరి జిల్లాలో ఫిబ్రవరి 21 వ తేదీన వయో వృద్ధుల కోసంధవళేశ్వరం , శ్రీ గేదెల నూక రాజు కళ్యాణ మండపంలో నైపుణ్యాభివృద్ధి వర్క్‌షాపులు, మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు ఫిబ్రవరి 21 వ తేదీన ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు సంగీతం, క్రాఫ్ట్ తయారీ, పెయింటింగ్, డ్రాయింగ్, పాటలు పాడడం, చిన్న కథలు రచించడం, క్యారమ్స్, వాకింగ్ పోటీలు, కుండల తయారీ తదితర కార్యకలాపాలపై వర్క్‌షాపులు నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. మెడికల్ క్యాంప్‌అలాగే అదే రోజు ఉద యం 9 గంటల నుండి 11 గంటల వరకు శ్రీ గేదెల నూక రాజు కళ్యాణ మండపంలో డిమెన్షియా స్క్రీనింగ్, షుగర్ పరీక్షలు, బి.పి చెకింగ్ వంటి వైద్య పరీక్షలతో మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తూర్పు గోదావరి జిల్లా పరిధిలోని అందరూ వయో వృద్ధులు ఈ కార్యక్రమాలకు హాజరై ప్రయో జనం పొందాలని కలెక్టర్ కీర్తి చేకూరి కోరారు. సహాయ సంచాలకులు వై. శ్రీనివాస్ నమోదు వివరాలు తెలియ చేస్తూ, ఆసక్తి గల వారు తమ పేర్లను తేది 20-02-2026 సాయంత్రం 5.00 గంటలలోపు గుబ్బల రాంబాబు (ఫోన్ 9550160167) లేదా నరసింహారావు (ఫోన్: 9441 174636) వద్ద తమ పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమాలకు హాజరయ్యే వారు తప్పనిసరిగా వయస్సు నిర్ధారణ గుర్తింపు కార్డు తీసుకురావాలని ఆయన తెలియజేశారు.



## నగరంలో డిసిల్టింగ్ పనులు నిరంతరాయంగా జరుగుతుండాలి

### విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:
నగరంలో డిసిల్టింగ్ పనులు నిరంతరాయంగా జరుగుతుండాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. బుధవారం ఉదయం తన పర్యటనలో భాగంగా మధురానగర్, దేవీనగర్, బి ఆర్ టి ఎస్ రోడ్, సింగనగర్, కొత్త రాజరాజేశ్వరి పేట ప్రాంతాలన్నీ పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో డీసిల్టింగ్ పనులు నిరంతరాయంగా జరుగుతుండాలని, సైడ్ కాలువల్లో పూడికలు, సిల్ట్ కచ్చితంగా తొలగించాలని అన్నారు. కొత్త రాజరాజేశ్వరి పేటలో నిర్మాణం దశలో ఉన్న అవుట్ఫాల్ డ్రైన్ ను పరిశీలించారు, నిర్మాణ పనులను త్వరగా పూర్తిచేసి త్వరలో అందుబాటులోకి తీసుకు రావాలని అన్నారు. మధుర నగర్ లోని రైల్వే అండర్ బ్రిడ్జి పనులను పరిశీలించి, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. తదుపరి అజిత్ సింగ్ నగర్లో గల అన్నా క్యాంటీన్ ను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అక్కడికి వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బందుల కలగకుండా చూసుకోవాలని, పారిశుధ్య నిర్వహణలో ఎటువంటి లోపం ఉండరాదని, ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో జోనల్ కమిషనర్ కె. ప్రభుదాస్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎ. శ్రీనివాస్ రెడ్డి, అసిస్టెంట్ సిటీ ప్లానర్ రాంబాబు, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అన్నపూర్ణ సిబ్బంది పాల్గొన్నారు.


## సీబీజీ ప్లాంటును పరిశీలించిన కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:
కంచికచర్ల మండలం, పరిటాలలో ఏర్పాటుచేస్తున్న రిలయన్స్ న్యూ ఎనర్జీ - కంప్రెస్డ్ బయోగ్యాస్ (సీబీజీ) ప్లాంటును ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ బుధవారం సందర్శించారు. 30 ఎకరాల విస్తీర్ణం లోని ఈ ప్లాంటును త్వరలో గౌరవ ముఖ్యమంత్రి ప్రారంభించే అవకాశమున్నందున ప్లాంటులో జరుగుతున్న పనులను పరిశీలించారు. రోజుకు 22 టన్నుల సీబీజీ ఉత్పత్తి లక్ష్యంగా ప్లాంటును సిద్ధం చేస్తున్నట్లు ప్లాంటు సిబ్బంది వివరించారు. స్థానిక వ్యవసాయ వ్యర్థాలు, మునిసిపల్ ఘన వ్యర్థాలు వంటి వాటిని ఉపయోగించి పర్యావరణ హిత ఇంధనాన్ని ఉత్పత్తి చేసేందుకు ఇలాంటి ప్లాంటులు దోహదం చేస్తాయన్నారు. ఉపాధి అవకాశాలను విస్తృతం చేసేందుకు, రైతుల ఆదాయాన్ని పెంచేందుకు కూడా చేయూతని స్తా యన్నారు. కర్బన ఉద్గారాలకు కళ్లెం వేయడంతో పాటు రాష్ట్రాన్ని క్లీన్ ఎనర్జీ హబ్‌గా తీర్చిదిద్దే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం సీబీజీ ప్లాంట్లను పెద్దఎత్తున ప్రోత్సహిస్తోంది.కార్యక్రమంలో నందిగామ ఆర్‌డీవో కె.బాలకృష్ణ, సంస్థ డీజీఎం శ్రీకాంత్, మేనేజర్ శ్రీచరణ్, అసిస్టెంట్ మేనేజర్ చిట్టిబాబు ఉన్నారు.

## రీ సర్వేలో సమస్యలు రాకూడదు : కలెక్టర్ డీకే బాలాజీ

ప్రజాభూమి ప్రతినిధి,మచిలీపట్నం:
జిల్లాలో రీ సర్వే కార్యక్రమం రైతుల భాగస్వామ్యంతో వారికి ఎలాంటి ఇబ్బంది లేకుండా సజావుగా నడుస్తోందని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పేర్కొన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ పమిడి ముక్కల మండలం తాడంకి గ్రామంలో పర్యటించి గ్రామ సచివాలయాన్ని సందర్శించారు. .రీ సర్వే కార్యక్రమానికి సంబంధించిన రికార్డులను పరిశీలించి సర్వేయర్లతో రీ సర్వే ఎలా చేశారు, ఏమైనా సమస్యలు వచ్చాయా, తేడాలు ఉంటే ఏం చేశారు అని వివరాలు అడిగి తెలుసుకునీ దిశా నిర్దేశం చేశారు.అనంతరం గ్రామాల్లో పొలాలను సందర్శించి రైతులతో ముఖాముఖి మాట్లాడి వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. సమస్యలు ఏమైనా ఉన్నాయా, ముందుగా నోటీసులు పంపారా లేదా అని విచారించారు. రైతుల భూములకు సంబంధించిన సర్వే రేఖా చిత్రపటాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ జిల్లాలో రీ సర్వే కార్యక్రమం క్షేత్రస్థాయిలో ఎలా జరుగుతుందో పరిశీలించేందుకు గ్రామాల్లో పర్యటిస్తున్నామన్నారు. నిజంగా రైతుకు భూమిపైన సరిహద్దులు పెట్టకు ముందు వాళ్లకు నోటీసులు అందజేశారా లేదా అని విచారిస్తున్నామన్నారు.రైతులందరికీ సమాచారం ముందుగా ఉందని వారి సమక్షంలోనే సర్వే జరుగుతుందని రైతులు సంతృప్తి వ్యక్తం చేశారన్నారు.అంతేకాకుండా భూముల విస్తీర్ణంలో ఎక్కడైనా ఏమైనా తేడా ఉంటే ఎలా పరిష్కరించాలో కూడా సరైన మార్గ నిర్దేశం కూడా చేశామన్నారు.రైతుల భాగస్వామ్యంతోనే ఎటువంటి ఇబ్బంది లేకుండా సజావుగా రీ సర్వే జరపాలని అధికారులందరినీ ఆదేశించామన్నారు ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట తహసిల్దారు నవీన్ కుమార్, సర్వేయర్లు, సచివాలయ సిబ్బంది, పలువురు రైతులు పాల్గొన్నారు.



ప్రజాభూమి

ఏలూరు, పశ్చిమగోదావరి 4

గురువారం 19, ఫిబ్రవరి 2026

## ఆర్టీసీ బస్టాండును కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



**ప్రజాభూమి ప్రతినిధి-నూజివీడు**

ప్రయాణీకులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం ఆర్టీసీ అధికారుల బాధ్యతని ఏలూరు జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి స్పష్టం చేశారు. బుధవారం నూజివీడు ఆర్టీసీ బస్టాండ్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆమె, తాగునీరు, టాయిలెట్లు, బెంచీలు, షాపుల నాణ్యతతో పాటు సిబ్బంది ప్రవర్తనను పరిశీలించి ప్రయాణీకులను నేరుగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఐవీఆర్ఎస్ విధానం ద్వారా ప్రయాణీకుల సంతృప్తి స్థాయిని తెలుసుకుంటోందని, సౌకర్యాల్లో లేదా సిబ్బంది ప్రవర్తనలో లోపాలు తేలితే సంబంధిత వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. మహిళలు, చిన్నారుల భద్రతకు అవసరమైన నంబర్లు బస్టాండ్‌లో స్పష్టంగా ప్రదర్శించాలని, సీసీ కెమెరాల అనుసంధానంతో రాత్రి వేళ అసాంఘిక కార్యకలాపాలు అడ్డుకోవాలని ఆదేశించారు. ఇటీవల డీఆర్సీ సమావేశంలో రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి సూచనల మేరకు నూజివీడు బస్టాండ్‌లో సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి పెట్టామని తెలిపారు. కలెక్టర్ వెంట సబ్ కలెక్టర్ వినూత్న , జెడ్పీ సీఈఓ శ్రీహరి, డీఎస్పీ ప్రసాద్, ఆర్టీసీ ఆర్ఎం షబ్నమ్, డిపో మేనేజర్ దనాంజనేయులు తదితర అధికారులు పాల్గొన్నారు.

## క్షత్రియ స్మశాన వాటికను సుందర వనంగా తీర్చిదిద్దేందుకు కృషి

-మెగా గాంధీ ఫౌండేషన్ చైర్మన్ గాంధీ భగవాన్ రాజు



**ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు**

పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు మండలం పూలపల్లి గ్రామంలో క్షత్రియ స్మశాన వాటికను సుందరవణంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని గాంధీ మెగా ఫౌండేషన్ చైర్మన్, మాజీ ఏఎంసీ చైర్మన్ గొట్టుముక్కల గాంధీ భగవాన్ రాజు తెలిపారు. పూలపల్లిలోని క్షత్రియ స్మశాన వాటిక ప్రాంగణాన్ని బుధవారం గాంధీ భగవాన్ రాజు, పలువురు క్షత్రియులతో కలిసి స్వయంగా శ్రమదానం చేసి పిచ్చి మొక్కలు తొలగించి, ప్రాంగణాన్ని పరిశుభ్రం చేశారు. రాబోయే కాలంలో దాతలు విరాళాలతో క్షత్రియ స్మశాన వాటిక రూపురేఖలు మారుస్తామని గాంధీ భగవాన్ రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో గొట్టుముక్కల శ్రీనివాసరాజు, వేగేసిన శ్రీహరి రాజు, రామలింగ రాజు, తదితరులు పాల్గొని శ్రమదానం చేశారు.

# ప్రయాణీకులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత ఆర్టీసీ అధికారులదే..

- ప్రయాణీకులకు సౌకర్యాలు, సిబ్బంది ప్రవర్తనలపై రాష్ట్ర ప్రభుత్వం ఐవిఆర్ఎస్ సర్వే
- సేవాలోపాలు గుర్తిస్తే సంబంధిత సిబ్బంది, అధికారులపై చర్యలు
- నూజివీడు బస్టాండ్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి



**ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా**

ప్రయాణీకులకు మెరుగైన సౌకర్యాలు అందించేందుకు ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. నూజివీడు ఆర్టీసీ బస్టాండ్ ను బుధవారం కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి, ప్రయాణీకులకు అందిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు. బస్టాండ్ లో సౌకర్యాలు, ఆర్టీసీ సిబ్బంది ప్రవర్తనలను ప్రయాణీకులను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ ఆర్టీసీ ప్రయాణీకుల భద్రత, సౌకర్యాలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యతను ఇస్తున్నదన్నారు. ప్రభుత్వ ఆలోచనలకూ అనుగుణంగా ప్రయాణీకులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా మెరుగైన సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత ఆర్టీసీ అధికారులపై ఉందన్నారు. ప్రయాణీకుల భద్రతకు సిసి కెమెరాలు ఏర్పాటుచేసి, వాటిని దగ్గరలోని పోలీస్ స్టేషన్ కు అనుసంధానం చేస్తామని, దీనికరణంగా రాత్రి సమయాలలో బస్టాండ్ పరిసరాలలో ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా నివారించవచ్చన్నారు. ఏలూరులో ఇటీవల జరిగిన డిఆర్సి సమావేశంలో రాష్ట్ర గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారధి, నూజివీడు బస్టాండ్ లో ప్రయాణీకుల సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలన్న సూచనల మేరకు నూజివీడు బస్టాండ్ లో సౌకర్యాలను పరిశీలించేందుకు వచ్చామన్నారు. నూజివీడు బస్టాండ్ లో ఆర్ఓ మంచినీరు, అదనపు టాయిలెట్లు, బెంచీలు ఏర్పాటుచేయడం జరుగుతుందన్నారు. మహిళలు, చిన్నారుల భద్రత, గృహ హింస కు సంబంధించి ఫిర్యాదు చేయవలసిన నంబర్లను బస్టాండ్ లో ప్రముఖంగా తెలిసేలా ప్రదర్శించాలని ఆర్టీసీ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. బస్టాండ్ లో తినుబండారాల షాపులలో నాణ్యతను మరియు వ్యాపారాలు అధిక ధరలకు అమ్మకుండా అధికారులు తప్పనిసరిగా పరిశీలించాలన్నారు.

ఆర్టీసీ బస్టాండ్లలో ప్రయాణీకులకు మెరుగైన సౌకర్యాలు, భద్రత, ప్రయణీకులతో డ్రైవర్, కండక్టర్, తదితర సిబ్బంది ప్రవర్తన, తదితర విషయాలపై ప్రజలు అభిప్రాయాలు, ప్రజల సంతృప్తి స్థాయిని రాష్ట్ర ప్రభుత్వం ఐవిఆర్ఎస్ విధానం ద్వారా ప్రజల నుండి తెలుసుకుంటున్నదన్నార. ప్రయణీకుల సౌకర్యాలతో లోపాలు, ఆర్టీసీ సిబ్బంది ప్రవర్తనలో లోపాలను ప్రజలు తెలియజేస్తే, సదరు సిబ్బంది, బస్టాండ్ లో ప్రయాణీకుల సౌకర్యాల నిర్వహణను పరిశీలించే అధికారులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఈ విషయాన్నీ గమనించి ఆర్టీసీ అధికారులు, సిబ్బంది సక్రమంగా తమ విధులు నిర్వర్తించాలన్నారు. జిల్లా కలెక్టర్ వెంట సబ్ కలెక్టర్ బొల్లిపల్లి వినుత, జిల్లా పరిషత్ సీఈఓ శ్రీహరి, ఆర్టీసీ ఆర్ఎం షబ్నమ్, డిపో మేనేజర్ దనాంజనేయులు, తహసీల్దార్ బద్రు, ఎండిఓ రాజేంద్రనాథ్, డిఎస్పీ ప్రసాద్, ప్రభృతులు పాల్గొన్నారు.

## కొక్కిరపాడు గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం

**ప్రజాభూమి ప్రతినిధి-పెదపాడు.**



పెదపాడు మండలంలోని కొక్కిరిపాడు గ్రామం నందు నిర్వహించబడిన పొలం పిలుస్తుంది కార్యక్రమంనకు ఏలూరు జిల్లా వ్యవసాయ అధికారి షేక్ హబీబ్ భాషా పాల్గొన్నారు. అనంతరం రైతులతో మాట్లాడుతూ ప్రతి ఒక్క రైతు ఫార్మర్ యూనిక్ ఐడి కలిగి ఉండాలని తెలియజేశారు. దీనికిగాను వారి దగ్గర ఉన్న రైతు సేవా కేంద్రాలకి వెళ్లి 11 అంకెల ఫార్మర్ ఐడి ని పొందాలని తెలిపారు. తద్వారా వారికి ప్రభుత్వం ద్వారా వచ్చే అన్ని పథకాలు సకాలంలో ఎటువంటి ఇబ్బంది లేకుండా తమ బ్యాంకు ఖాతాలో పడతాయని తెలియజేశారు. రైతులందరికీ భూసార పరీక్ష ఫలితాల కార్డులను రైతులకు అందజేసి సిఫార్సు మేరకు ఎరువుల యాజమాన్యం చేపట్టాలని కోరారు, అదేవిధంగా వారు రైతులు చిరుధాన్యాలు సాగు చేపట్టాలని రైతులను కోరారు. వారు మొక్కజొన్న రైతులతో మాట్లాడుతూ సాగులో ఉన్న మొక్కజొన్న విత్తనం కొరకని తెలుసుకొని ప్రతి ఒక్క రైతు కూడా తాము సాగు చేస్తున్న సీడ్ మొక్కజొన్నకు తప్పనిసరిగా కంపెనీ వద్ద అగ్రిమెంట్ చేయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏలూరు డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు అనిల కుమారి, మండల వ్యవసాయ అధికారి షేక్ ఇమామీ ఖాసీం, విద్యుత్ శాఖ అధికారి శివ శంకర్, గ్రామ వ్యవసాయ సహాయకులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మెగా గాంధీ ఫౌండేషన్ ద్వారా గాడి రిక్షా వితరణ



**ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు**

పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు మండలం పూలపల్లి గ్రామం చెందిన బొబ్బత్తుల లక్ష్మీనారాయణ కు మెగా గాంధీ ఫౌండేషన్ ద్వారా గాడి రిక్షా అందజేశారు. మెగా గాంధీ ఫౌండేషన్ అధినేత గొట్టుముక్కల గాంధీభవన్రాజు చేతుల మీదుగా ఈ రిక్షాను బుధవారం లక్ష్మీ నారాయణకు అందజేశారు. ఈ సందర్భంగా గాంధీ భగవాన్ రాజు మాట్లాడుతూ మంత్రి నిమ్మల రామానాయుడు ధర్మారావు ఫౌండేషన్ ద్వారా చేసే సేవా కార్యక్రమాలు పూర్తిగా నిలిచాయని అదే బాటలో తాను కూడా సేవా సేవా కార్యక్రమాలు సేవా కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. గ్రామంలో ఉపాధి కోసం ఇలాంటి సహాయకాలు కోరే పేదలు తమను సంప్రదించాలని గాంధీ భగవాన్ రాజు చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి పాల శ్రీనివాస్, గొట్టుముక్కల శ్రీనివాస రాజు,వేగేసిన శ్రీహరి రాజు, రామ లింగ రాజు, ఉనికల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రామ కోటి మహోత్సవాలలో ఉచిత వైద్యం

### ప్రారంభించిన డీఎస్పీ డి. శ్రావణ్ కుమార్.

**ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా**



ఏలూరు నగరంలో అత్యంత వైభవంగా జరుగుతున్న శ్రీ రామ కోటి మహోత్సవాలను పురస్కరించుకుని, రామ కోటి మైదానంలో రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఏలూరు డీఎస్పీ డి. శ్రావణ్ కుమార్ ప్రారంభించారు. ఈ శిబిరంలో వైద్య సిబ్బంది స్థానికులకు ఉచిత కంటి వైద్య పరీక్షలు, రక్తదాన శిబిరం, అన్ని రకాల సాధారణ ఆరోగ్య పరీక్షలను నిర్వహించారు. వైద్య శిబిరాన్ని ప్రారంభించిన అనంతరం డీఎస్పీ ఆరోగ్య పరిరక్షణపై ప్రజలకు పలు కీలక సూచనలు చేశారు. కంటి చూపు జగత్తుకు వెలుగు వయస్సు తో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. కంటి చూపు బాగుంటేనే మనం బాహ్య ప్రపంచాన్ని స్పష్టంగా చూడ గలమని, చిన్నపాటి సమస్యలను నిర్లక్ష్యం చేయవద్దని కోరారు. ఆరోగ్యమే మహాభాగ్యం సంపద కంటే ఆరోగ్యమే గొప్పదని, ఆరోగ్యంగా ఉండాలంటే క్రమ శిక్షణతో కూడిన జీవనశైలి అవసరమని పేర్కొన్నారు. వ్యాయామం మరియు మితాహారం ప్రతిరోజూ క్రమం తప్ప కుండా వ్యాయామం చేయడం వల్ల శరీరం దృఢంగా ఉంటుందని, అలాగే శరీరానికి సరిపడా మితాహారాన్ని తీసుకోవడం ద్వారా అనేక అనారోగ్య సమస్యలను దూరం చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ ప్రతినిధులు, వైద్యులు, స్వచ్ఛంద సేవకులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

### ముసునూరు ఎంపీడీవో కార్యాలయాన్ని

# ఆకస్మిక తనిఖీ నిర్వహించిన జిల్లా కలెక్టర్ కె.వెట్రీ సెల్వి

**ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా**



ఆస్థి పన్నుల వసూళ్లను వేగవంతం చేయాలనీ జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. స్థానిక ఎంపిడిఓ కార్యాలయంను బుధవారం కలెక్టర్ ఆకస్మిక తనిఖీ నిర్వహించి రికార్డులను పరిశీలించారు. ఆస్థి పన్ను, పారిశుద్ధ్యం, యూనిఫైడ్ ఫామిలీ సర్వే, తదితర అంశాలపై అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ ముసునూరు మండలంలో ఆస్తిపన్నుల వసూళ్లు అతి తక్కువగా ఉండటంతో అధికారులపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆస్థి పన్ను బకాయిలు, ప్రస్తుత సంవత్సరం పన్నులను ఈ నెలాఖరులోగా పూర్తిగా వసూలు చేయాలని, నిర్లక్ష్యం వహించే అధికారులపై చర్యలు తీసుకుంటామన్నారు. సచివాలయ సిబ్బంది పన్ను వసూళ్లపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలన్నారు. అదే సమయంలో యూనిఫైడ్ ఫామిలీ సర్వే పూర్తి చేయాలన్నారు. మండలంలో రోడ్లపై ఎక్కడా చెత్త కనిపించకూడదని, ప్రతీరోజు ఇంటింటికి వెళ్లి చెత్తను సేకరించి, అదేరోజు డంపింగ్ యార్డుకు తరలించాలన్నారు. మండలంలో పీ4 కార్యక్రమంలో గుర్తించిన బంగారు కుటుంబాలను మార్గదర్శులతో అనుసంధానం చేసి, బంగారు కుటుంబాలు విద్యా, సామజిక, ఆర్ధికపరంగా అభివృద్ధిపదంలో నిలిచేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజల నుండి వారి సమస్యలపై అందిన విజ్ఞప్తులను నిర్ణీత సమయంలోగా పరిష్కారానికి చర్యలు తీసు కోవాలన్నారు. సబ్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, జిల్లా పరిషత్ సీఈఓ శ్రీహరి,జిల్లా పంచాయతీ అధికారి కె. అనురాధ, డీఈఓ వెంకటల క్ష్మమ్మ, ఎంపిడిఓ ఏసుబాబు,ప్రభృతులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న పంటలపై సస్య రక్షణ చర్యలు చేపట్టాలి

-ఏవో ముత్యాలరావు

**ప్రజా భూమి ప్రతినిధి-కామవరపుకోట**



కామవరపుకోట మండలం, కామవరపుకోట మరియు వీరిశెట్టి గూడెం గ్రామాలలో బుధవారం నాడు పొలం పిలుస్తుంది కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి డి ముత్యాలరావు నిర్వహించారు. రైతులతో మాట్లాడుతూ మొక్కజొన్న పంటలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులు దృష్ట్యా మొక్కజొన్న పంటలు లో అగ్గి తెగులు ఎక్కువగా కనిపిస్తుందని, తద్వారా దిగుబడులు తగ్గే అవకాశం ఉందని, ఈ తెగులు నివారణకు తప్పనిసరిగా రైతులు సస్యరక్షణ చర్యలు తీసుకోవాలని తెలిపారు. ట్రై సైక్లోజోల్ మందును 120 గ్రాములు ఒక ఎకరాకు 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలన్నారు. రైతులు వారి యొక్క పొలముకు సంబంధించి రైతు విశిష్ట సంఖ్య తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని తెలిపారు. తద్వారానే వ్యవసాయ అనుబంధ శాఖల ద్వారా రైతుకి అందిస్తున్న సేవలు పథకాలు అందుతాయని తెలిపారు. కాబట్టి రైతులు ఆయా గ్రామాల్లో స్థానిక రైతు సేవా కేంద్రాలను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్ర సిబ్బంది, విద్యుత్ శాఖ సిబ్బంది, పశు సంవర్ధక శాఖ సిబ్బంది, గ్రామ రైతు సోదరులు, పాల్గొన్నారు.

## సొసైటీ నిధులు 40 లక్షల రూపాయలు బూడిదలు పోసిన పన్నీరు!

- నేడికి వాడకం లోకి రాని గోడౌన్!
- నాలుగు సంవత్సరాల తర్వాత కొలతలు!
- ప్రతి సంవత్సరం సొసైటీ నుండి 6 లక్ష రూపాయలు వడ్డీ కట్టుబడి!
- రైతులు సొమ్ముతో చెలగాటం!

**ప్రజా భూమి ప్రతినిధి-కామవరపుకోట**



ప్రభుత్వాలు మారిన పాలకులు మారిన రైతులకు ఏ విధమైన ఉపయోగపడని పరిస్థితి సొసైటీల పనితీరు. వివరాల్లోకెళ్తే కామవరపుకోట మండలంలోని తడికలపూడి సొసైటీలో కళ్ళచెరువు పంచాయితీలు ఆర్బికే గోడౌన్ నిర్మాణం చేపట్టారు. ఎం పి ఎఫ్ సి, నాబార్డ్ నిధులతో ఆగమేఘాల మీద నిర్మాణం చేపట్టారు. నిర్మాణమైతే చేపట్టారు గాని నాటినుండి నేటి వరకు కూడా రైతులకు ఉపయోగపడని పరిస్థితి నెలకొంది. ఆర్ బి కే నిర్మాణం ప్రభుత్వం నిర్దేశించిన స్థలంలో కాకుండా ప్రైవేటు స్థలంలో నిర్మాణం చేపట్టారని ఒక పక్కన రైతులు యుద్ధం చేస్తున్నారు. సొసైటీ నిధిలేగా ఎవరు అడుగుతారు లేని ధీమా. నిర్మాణంలో అనేక అవకతవకలు జరిగాయని ఆరోపణలు వచ్చాయి. నిధులు పూర్తిగా మంజూరయ్యాయి. నేడు మార్కెటింగ్ శాఖ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ కొలతలు తీసుకొని వెళ్లారు. ఒక పక్కన స్థలం స్మశానమని, ఓ పక్కన ప్రైవేట్ స్థలమని, ఇప్పటివరకు కొలిసప్ప చెప్పిన పరిస్థితి నెలకొంది. ప్రతి సంవత్సరం సొసైటీ నుండి ఆరు లక్షల రూపాయలు నిధులు నాబార్డ్ జమ చేసుకుంటూ ఉంది. గోడౌను నిర్మాణం చేపట్టిన నాటినుండి అసలు వడ్డీ జమ చేసుకుంటూనే ఉన్నారు. రైతులు చూమంటే అధికారులకు చులకన భాగంగా ఏర్పడుతుంది. ఏలూరు విజయవాడ నుండి ఈ ఈ, డిఇ రామారావు, నాటి కాంట్రాక్టర్ వచ్చి పాడు పాడుబడిన బిల్డింగుకు కొలతలు తీసుకున్నారు. అసలు ఈ గొడవను, స్మశానం లో ఉందా? ప్రైవేట్ స్థలంలో కట్టారా? ఇప్పటికే ఆ క్రమంలో ఉన్న రైతుల పరిస్థితి ఏంటి? అనే ప్రశ్నలు ఉదయిస్తున్నాయి. ఏది ఏమైనా లక్షలాది రూపాయలు సొసైటీ నిధులు బూడిదలో పోసిన పన్నీర్ లా ఉంది. ఇప్పటికైనా సమస్యలను తీర్చి ఈ ప్రాంతపు రైతులు అందజేయాలని పలువురు రైతులు కోరుతున్నారు. వీరి వెంట స్థానిక సొసైటీ కార్యదర్శి కాటి మామిళ్ల పాల్గొన్నారు.

## రోడ్లు చెరువులు ఆక్రమణ చేస్తే వెంటనే తొలగిస్తాం

**ప్రజా భూమి ప్రతినిధి-కామవరపుకోట**



రోజురోజుకు పెరుగుతున్న చెరువులు రోడ్లు ఆక్రములను తక్షణమే తొలగిస్తామని కామవరపుకోట రెవెన్యూ అధికారి భవాని అన్నారు. కామవరపుకోట చింతలపూడి రోడ్డులో అక్రమ నిర్మాణాల జరుగుతున్నాయని తమ కందిని ఫిర్యాదు మేరకు ఆర్ అండ్ బి అధికారులు రెవెన్యూ సిబ్బంది ఆధ్వర్యంలో కొలతలు నిర్వహించినట్లు ఆమె చెప్పారు. ఇప్పటికే పాలు వరకు నోటీసులు జారీ చేశామని, భవన నిర్మాణాలు చేపట్టే వారికి ఎటువంటి అనుమతి లేవని అటువంటి వాటిని తక్షణమే తొలగిస్తామని ఆమె అన్నారు. లక్ష్మీ థియేటర్ పరిధిలో సర్బాయ్ కుంట అనుకుని అక్రములు జరుగుతున్నాయని ఫిర్యాదు మేరకు తోకూరి బాబు రావు చేపడుతున్న షాపింగ్ ఫ్లెక్స్ నిర్మాణాన్ని ఆపివేయమని చెప్పాను అని చెప్పారు. అదే ప్రాంతంలో మరో బిల్డింగు నిర్మాణం చేపడుతున్నారని దాన్ని కూడా ఆకు వేయాలని చూసి చేయమని చెప్పారు. బాధితుడు బాబురావు మాట్లాడుతూ తన తల్లి ఇప్పుడు నిర్మాణం చేపట్టి ఈ ప్రాంతంలో నివసిస్తుందని, తాన్ నిర్మాణం చేపట్టిన తర్వాత అనేక ఆక్రములు జరిగాయని, వాటన్నింటి వాటన్నిటిని తొలగిస్తే తాము స్వచ్ఛందంగా తొలగిస్తామని అన్నారు. సర్వేనెంబర్ 450లో ఐదు ఎకరాల చెరువు ఉందని, ఈ చెరువుకి ఆనుకొని ఆక్రములు జరిగాయని, ఈ చెరువుకు వచ్చి పారుదల కాలువ కూడా పూర్తిగా ఉందని వాటన్నింటిని తొలగించిన తర్వాత నేనే స్వయంగా తొలగిస్తానని ఆయన అన్నారు. తన తల్లి పైనా పైన మాత్రమే కక్ష సాధింపు చర్యలు చేపట్టడం తగదని అన్నారు. ప్రభుత్వ నిబంధనలు పక్కాగా పాటిస్తానని వారికి సహకరిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రవి నాయక్, ఆర్ అండ్ బి ఏ ఈ సుందర్రావు, ఆర్ ఐ భవాని, మండల సర్వే రి కే లత, గ్రామ సర్వేర్ పి రాజా, వీఆర్వో మహమ్మద్ తదితరులు పాల్గొని సర్వే నిర్వహించారు. సర్వే చేసిన విషయాలను మండల తాసిల్దార్ కు, జిల్లా అధికారికి నివేదించినట్లు చెప్పారు.

ప్రజాభూమి
కాకినాడ, తూర్పుగోదావరి 5
గురువారం 19, ఫిబ్రవరి 2026

# కొత్తపేటలో టీడీపీ కార్యవర్గ సమావేశం

- కూటమి ప్రభుత్వ సమర్థతను ప్రజల్లోకి తీసుకెళ్లాలి.
- కొత్తపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గనిశెట్టి వీరేశ్

**ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట**

రాష్ట్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అన్ని రంగాల్లో సమర్థవంతంగా పనిచేస్తోందని, ఆ విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత పార్టీ శ్రేణులపై ఉందని కొత్తపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గనిశెట్టి వీరేష్ పేర్కొన్నారు. కొత్తపేటలోని పార్టీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన మండల కార్యవర్గ సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, గత 20 నెలల కాలంలో కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలన్నారు. రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం, నియోజకవర్గంలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారని పేర్కొన్నారు. కొత్తపేట మండలంలో కోట్లాది రూపాయల నిధులతో అభివృద్ధి పనులు, వెల్నెస్ సెంటర్ల ఏర్పాటు, శ్రీవాణి ట్రస్ట్ ద్వారా రామాలయాల నిర్మాణాలు, డివిజన్ ప్రభుత్వ కార్యాలయాల ఏర్పాటు, మౌలిక వసతుల కల్పన వంటి అంశాలను ప్రజల దృష్టికి తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు సూచించారు. రాష్ట్ర బడ్జెట్ జనరంజకంగా ఉండటంతో పాటు వివిధ రంగాలకు సముచిత కేటాయింపులు చేయడంపై సమావేశం హర్షం వ్యక్తం చేసింది. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేసిన ఉన్నత విద్యాశాఖ మంత్రి నిర్ణయాన్ని స్వాగతిస్తూ తీర్మానం ఆమోదించింది. అదేవిధంగా పెన్షన్లను త్వరలోనే అందించాలని ప్రభుత్వ నిర్ణయాన్ని



అభినందించింది. కొత్తపేట నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే బండారు సత్యానందరావు చేస్తున్న కృషిని సమావేశం ప్రశంసించింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కడలి భీమేశ్వరరావు, ఉపాధ్యక్షుడు బూసి వెంకటరమణ, కార్యవర్గ సభ్యులు చీకట్ల అబ్బు, ఇసుక పట్ల వెంకటేశ్వరరావు, సలాది లక్ష్మణరావు, బొలిశెట్టి వీర్రాజు, గొల్లకోటి శ్రీనివాసరావు, దూనబోయిన రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## వట్లూరు గ్రామ పంచాయతీని సందర్శించిన పంచాయతీ అభివృద్ధి అధికారులు.



**ప్రజా భూమి ప్రతినిధి–పెదపాడు**

తరగతిగదిలో నేర్చుకున్న అంశాలుతో పాటు క్షేత్ర స్థాయి సందర్శన కూడా మంచి ఫలితాలకు దోహద పడతయాని జిల్లా ట్రైనింగ్ మేనేజర్ గుర్రాల ప్రసంగి రాజు పేర్కొన్నారు. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలోని 10 మండలాలకు సంబంచిన గ్రేడ్ 4 మరియు గ్రేడ్ 5 పంచాయతీ అభివృద్ధి అధికారులకు జిల్లా పంచాయతీ వనరుల కేంద్రం ఆధ్వర్యలో రిఫ్రెషర్ శిక్షణ తరగతులను ఏలూరులోని సోషల్ సర్వీస్ ట్రైనింగ్ సెంటర్ నందు జరుగుచున్నవి. శిక్షణలో భాగంగా శిక్షణ పొందుచున్న పంచాయతీ అభివృద్ధి అధికారులు బుధవారం పెదపాడు మండలం వట్లూరు గ్రామంలో క్షేత్ర సంధర్శన చేశారు. ఈ సందర్భముగా ప్రసంగి రాజు మాట్లాడుతూ వట్లూరు గ్రామ పంచాయతీ నిర్వహిస్తున్న వివిధ రికార్డుల నిర్వహణ విధానం, ఇంటి పన్నులు, వాణిజ్య పన్నులు, పారిశుద్ధ్య నిర్వహణ పై అధ్యయనం చేయటానికి తీసుకొని రావడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాష్టర్ ట్రైనర్లు సుంకరి వెంకటేష్, వై యు ఎం సూర్య కుమార్, బి. శ్యామలరావు, రిసోర్స్ పర్సన్లు, కుక్కునూరు, తాడేపల్లిగూడెం , గణపవరం, తణుకు, ఉండి, ఉంగ్రాజవరం, నిడదవోలు, దేవరపల్లి, కొవ్వూరు మండలా లలో పనిచేయుచున్న గ్రేడ్ 4 మరియు గ్రేడ్ 5 పంచాయతీ అభివృద్ధి అధికారులు పాల్గొన్నారు.

# డాన్ బాస్కో టెక్‌కు 20 ఏళ్లు


## బెంగళూరులో ఇన్నోవేషన్ ఎక్స్‌పో, జాతీయ స్థాయి మెగా జాబ్ మేళా.



**ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట**

దేశవ్యాప్తంగా యువత నైపుణ్యాభివృద్ధి కోసం కృషి చేస్తున్న డాన్ బాస్కో టెక్ సొసైటీ (డీబీ టెక్) తన సేవా ప్రయాణంలో 20 సంవత్సరాలు పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా బెంగళూరులోని తమ ప్రధాన కేంద్రం డాన్ బాస్కో స్కిల్ మిషన్ లో ఈ నెల 19, 20 తేదీల్లో 'ఇన్నోవేషన్ ఎక్స్‌పో' నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అనంతరం 21వ తేదీన జాతీయ స్థాయి మెగా జాబ్ మేళా జరగనుంది. గత రెండు దశాబ్దాలుగా దేశవ్యాప్తంగా సుమారు 4,80,000 మంది యువతీ, యువకులకు శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలు కల్పించినట్లు సంస్థ ప్రతినిధులు పేర్కొన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కరుణాపురం, ఇంటర్నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ హైద్రాబాద్ (గచ్చిబౌలి), కర్నూలు, ఒంగోలు, గుంటూరు, మంగళగిరి, రావులపాలెం, సబ్బవరం, వైజాగ్ ప్రాంతాల్లోని అనుబంధ కేంద్రాల ద్వారా యువతకు శిక్షణ అందిస్తూ ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారు. ఈ మెగా జాబ్ మేళా బెంగళూరుతో పాటు రావులపాలెంలోని పారా స్వచ్ఛంద సేవా సంస్థ కేంద్రంలో కూడా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇందులో డ్రోన్ మాన్యుఫాక్చరింగ్, సోలార్ ఇన్‌స్టాలేషన్ టెక్నీషియన్, కంప్యూటర్ కోర్సులు, స్పోకెన్ ఇంగ్లీష్ వంటి కోర్సులు పూర్తిగా ఉచితంగా బోధించ బడతాయని తెలిపారు. 18 నుంచి 30 సంవత్సరాల మధ్య వయస్సు గల యువతీ యువకులు ఈ కోర్సులకు అర్హులు. ప్రతి బ్యాచ్‌కు 55 రోజుల శిక్షణ కాలవ్యవధి ఉంటుందన్నారు. డీబీ టెక్ ఇన్‌చార్జ్ నల్లా సూర్యప్రకాశ్ (పారా, రావులపాలెం) మాట్లాడుతూ ఆసక్తి గల యువత త్వరగా నమోదు చేసుకోవాలని కోరారు. వివరాలకు ఫోన్: 8328241435. సంప్రదించవలసిందిగా తెలిపారు.

## పల్లె నిద్రలో ఆత్రేయపురం ఎస్సై రాము, పోలీసు సిబ్బంది



**ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట**

డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ రాహుల్ మీనా ఆదేశాల మేరకు ఆత్రేయపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని బొబ్బర్లంక గ్రామంలో "పల్లె నిద్ర" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆత్రేయపురం సబ్–ఇన్స్పెక్టర్ ఎస్. రాము, పోలీసు సిబ్బంది గ్రామ ప్రజలతో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామ పరిస్థితులు, శాంతి భద్రతల అంశాలు, అసాంఘిక కార్యకలాపాలపై సమాచారం సేకరించారు. అలాగే నూతన చట్టాలు, సైబర్ నేరాలు, రోడ్డు భద్రతా నియమాలు, పోక్సో చట్టం, సోషల్ మీడియా వినియోగంలో జాగ్రత్తలు వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రస్తుత సమాజంలో పెరుగుతున్న నేరాల తీరు గురించి వివరించి, వాటి బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గ్రామ పరిధిలో ఎటువంటి శాంతిభద్రతల సమస్యలు తలెత్తినా వెంటనే పోలీసు అధికారులకు సమాచారం అందించాలని, సమస్యల పరిష్కారానికి వేగవంతంగా చర్యలు తీసుకుంటామని ఎస్ఐ ఎస్. రాము తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలు, అనుమానాస్పద వ్యక్తుల కదలికలు గమనించిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని గ్రామస్తులను కోరారు. ఈ కార్యక్రమంలో బొబ్బర్లంక గ్రామ పెద్దలు, యువకులు, స్థానికులు పాల్గొన్నారు. "పల్లె నిద్ర" కార్యక్రమం ద్వారా పోలీసు–ప్రజల మధ్య సాన్నిహిత్యం పెరిగి గ్రామాల్లో భద్రతా వాతావరణం మరింత బలోపేతం అవుతుందని అధికారులు పేర్కొన్నారు.

## విద్యా బాల మందిర్ విద్యార్థులకు ప్రతిభా అవార్డులు

**ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట**




స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కొత్తపేట బ్రాంచ్ ఆధ్వర్యంలో విద్యలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సన్మానిస్తూ ప్రోత్సాహక అవార్డులు అందజేశారు. డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మండలంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ కో–ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ, బ్యాంక్ కాలనీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యా బాల మందిర్‌కు చెందిన విద్యార్థినులు రామోజు లీలా శంకరి, కమ్మసత్తి శాంతి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు మెమెంటోలు, సర్టిఫికెట్లు అందుకున్నారు. ఈ అవార్డులను స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కొత్తపేట బ్రాంచ్ మేనేజర్ రాజా సాహేబ్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థుల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం వల్ల వారిలో చదువుపై ఆసక్తి పెరగడమే కాకుండా మరింత ఉన్నత లక్ష్యాల వైపు పయనించేందుకు ప్రేరణ లభిస్తుందని పేర్కొన్నారు. సమాజంలో బ్యాంకింగ్ సంస్థలు కూడా విద్యాభివృద్ధికి తోడ్పడడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో పదవీ విరమణ చేసిన బ్యాంక్ ఉద్యోగులు, కాలనీ వాసులు, తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థులను అభినందించారు. పాఠశాల కరస్పాండెంట్ రామోజు అనురాధ మాట్లాడుతూ, ప్రతిభ కనబరిచిన విద్యార్థులను గుర్తించి సన్మానించడం ద్వారా ఇతర విద్యార్థులకు కూడా ప్రేరణ కలుగుతుందని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు నూకపేయి శివరత్నం, ఉపాధ్యాయులు, విద్యార్థులు సన్మానితులను అభినందిస్తూ వారి భవిష్యత్తు విద్యాభివృద్ధికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం స్నేహపూర్వక వాతావరణంలో నిర్వహించబడింది.

## మహాశివరాత్రి మహోత్సవాల్లో పాల్గొన్న మాజీ ఎంపీ చింతా అనురాధ

**ప్రజాభూమి ప్రతినిధి–ఉప్పలగుప్తం**

ఉప్పలగుప్తం మండలం ఎన్.కొత్తపల్లి గ్రామంలో జరుగుతున్న మహా శివరాత్రి మహోత్సవాల్లో పాల్గొని, శ్రీ ఉమా సమేత బ్రహ్మేశ్వర స్వామి వారిని దర్శించుకున్న అమలాపురం మాజీ పార్లమెంట్ సభ్యులు చింతా అనురాధ ఈ కార్యక్రమంలో నడింపల్లి కృష్ణంరాజు రుద్రరాజు సూరిబాబు రాజు, కుచ్చర్లపాటి పెద్దిరాజు, కోదూరు దుర్గారావు, పూసంపూటి చినబాబు, సత్యం కాపు అంబికా శ్రీను, మల్లాడి ధర్మారాజు తదితరులు పాల్గొన్నారు.



# పునర్నిర్మాణం నుంచి పురోభివృద్ధి దిశగా రాష్ట్ర బడ్జెట్

## ఎమ్మెల్యే బండారు సత్యానందరావు

**ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట**



2026–27 రాష్ట్ర బడ్జెట్ ఆరుకోట్ల ఆంధ్రుల ఆకాంక్షలకు ప్రతిరూపంగా నిలిచిందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పేర్కొన్నారు. శాసనసభలో బడ్జెట్‌పై జరిగిన చర్చలో ఆయన మాట్లాడుతూ రూ.3,32,205 కోట్లతో ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్ రాష్ట్ర పునర్నిర్మాణం నుంచి పురోభివృద్ధి దిశగా నడిపించేదిగా ఉందన్నారు. గత పాలనలో ఏర్పడిన ఆర్థిక సమస్యలను సరిదిద్దుతూ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టే దిశగా ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తూ బడ్జెట్ లోటు, రెవెన్యూ లోటును తగ్గించే చర్యలు తీసుకుంటున్నారని అభినందించారు. సంక్షేమం, అభివృద్ధి రెండింటికీ సమ ప్రాధాన్యం ఇస్తూ విద్యకు రూ.32,300 కోట్లు, సంక్షేమానికి రూ.91,500 కోట్లు, వ్యవసాయం, అనుబంధ రంగాలకు రూ.52,300 కోట్లు కేటాయించడం ప్రభుత్వం చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. వెనుకబడిన వర్గాల అభివృద్ధికి భారీ కేటాయింపులు జరగడం సామాజిక న్యాయంపై ప్రభుత్వ దృష్టిని ప్రతిబింబిస్తుందన్నారు. రాజధాని అభివృద్ధికి రూ.6,000 కోట్లు కేటాయించడం ద్వారా అమరావతికు మళ్లీ ఊపిరి పోసినట్టయ్యిందన్నారు. అంతర్జాతీయ స్థాయి పెట్టుబడులు రాబడే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. అలాగే పోలవరం ప్రాజెక్టుకు కేటాయింపులు పెరగడం వల్ల రాష్ట్ర వ్యవసాయ రంగం రూపురేఖలు మారుతాయని విశ్వాసం వ్యక్తం చేశారు. గోదావరి పుష్కరాలు సమీపిస్తున్న నేపథ్యంలో ఇప్పటినుంచే ప్రణాళికలు సిద్ధం చేసి అవసరమైన నిధులు కేటాయించాలని సూచించారు. గోదావరి డెల్టా ఆధునికీకరణ అత్యవసరమని, లొల్ల లాకులు శిథిలావస్థకు చేరుకున్నాయని పేర్కొన్నారు. బొబ్బర్లంక – అమలాపురం రాష్ట్ర రహదారి లొల్ల లాకుల మీదుగా వెళ్లే నేపథ్యంలో వాటి పునర్నిర్మాణానికి తక్షణ నిధులు కేటాయించాలని ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లారు. డెల్టా పరిధిలో సుమారు రెండు లక్షల ఎకరాలకు నీటి సరఫరా అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. రైతుల ప్రయోజనాల దృష్ట్యా పంట నమోదు, పంటల బీమాపై ప్రభుత్వం స్వయంగా అవగాహన కల్పించి, రైతులు బీమా చేయించుకునేలా ప్రోత్సహించాలని సూచించారు. ప్రకృతి వైపరీత్యాల సమయంలో రైతులు నష్టపోకుండా ముందస్తు చర్యలు అవసరమన్నారు. పారిశ్రామిక అభివృద్ధిని మూడు ప్రాంతాలుగా విభజించి ముందుకు తీసుకెళ్లే ఆలోచనను స్వాగతించిన ఆయన, రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా అభివృద్ధి చేయాలన్న ప్రభుత్వ లక్ష్యంతో పాటు డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాను కూడా భాగస్వామ్యం చేయాలని సూచించారు. 20 నెలల కూటమి పాలనలోనే రాష్ట్రం అభివృద్ధి దిశగా ముందడుగు వేసిందని, రాబోయే రోజుల్లో మరింత ప్రగతి సాధిస్తుందని ఎమ్మెల్యే విశ్వాసం వ్యక్తం చేశారు.

# మందా కృష్ణ మాదిగ పర్యటన అడ్డుకుంటాం

- మందా కృష్ణ మాదిగకు దళిత సంఘాల హెచ్చరిక
- డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మంద కృష్ణ మాదిగపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలి!

**ప్రజాభూమి ప్రతినిధి–అమలాపురం**

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మార్పీఎస్ నాయకుడు మంద కృష్ణ మాదిగ డాక్టర్ అంబేద్కర్ విగ్రహం కాళ్లు పట్టుకొని క్షమాపణ చెప్పాలని లేని పక్షంలో రాష్ట్రంలో నువ్వు ఎక్కడ పర్యటన చేసినా దళిత సంఘాలు అంబేద్కర్ అభిమానులుగా అడ్డుకుంటామని హెచ్చరించారు. స్థానిక బుద్ధ విహార్ లో బుధవారం దళిత బహుజన మహిళా శక్తి కన్వీనర్ కొంకి రాజామణి అధ్యక్షతన దళిత సంఘాల ముఖ్య నాయకులతో అత్యవసర సమావేశం జరిగింది మంద కృష్ణ మాదిగ అనేక రోజులుగా దళితుల ఆరాధ్య దైవం అయిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని టీవీ ఛానల్ లో డిబేట్ మరియు బహిరంగ సభల్లో అవమాన పరుస్తూ, తక్కువ చేస్తూ ఒక వర్గాన్ని రెచ్చ గొడుతూ అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని ఇది మొదటి సారి కాదు బాబా సాహెబ్ ఇచ్చిన రిజర్వేషన్ అనుభవిస్తూ తల్లిపాలు తాగి రొమ్ము గుద్దినట్లు గా వ్యవహారిస్తూ మనువాది గా మారి అంబేద్కర్ ని అవమానపరుస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో పలువురు నాయకులు మాట్లాడుతూ మందబుద్ధి గల మంద కృష్ణ మాదిగ కు మతిభ్రమించిందని బిజెపి మరియు కూటమి ప్రభుత్వ అండ చూసు కుని చెంచాగా మారి మంద కృష్ణ కు జీవితాన్ని ఇచ్చిన అంబేద్కర్ ని తక్కువ చేసి మాట్లాడుతున్నాడని, మంద కృష్ణ మనువాద నీచ రాజకీయాలు మానుకోవాలని అన్నారు. అప్పటి కాన్సీరామ్ తన రచనల్లో చెప్పిన చెంచా మంద కృష్ణ అని అన్నారు మాదిగలను మోసం



చేసి పద్మశ్రీ తెచ్చుకున్నాడని కృష్ణ మాదిగ ఆకాశం మీద ఉమ్ము వేస్తే తన మీదే పడుతుందని ఆకాశము లాంటి అంబేద్కర్ ఈ దేశానికి అవతార పురుషుడని అన్ని వర్గాల ప్రజలకు హక్కులు కల్పించాలని అలాంటి అంబేద్కర్ ను తన స్వార్థానికి వాడు కుని ఇప్పుడు విమర్శించడం దారుణమని అన్నారు! అధికార పార్టీ అండ చూసుకుని అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే రాష్ట్రంలో ఎక్కడా తిరగనివ్వమని అడుగు కూడా పెట్టనివ్వమని నాయకులు హెచ్చ రించారు!అంబేద్కర్ ని అవమానించిన మంద కృష్ణ మాదిగ పై క్రిమినల్ కేసు నమోదు చెయ్యాలని, తనకు ఇచ్చిన పద్మశ్రీ రద్దు చేయాలని ఈనెల 25 వ తేదీ మంద కృష్ణ మాదిగ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ పర్యటన సందర్భంగా గో బ్యాక్ నినాదాలు చేసి అన్ని మండల కేంద్రాలలో నిరసన ప్రదర్శనలు ఉద్యమ కార్యచరణ చేస్తామని ఖబడ్దార్ కృష్ణ మాదిగ అని హెచ్చరిస్తూ సమావేశం లో ఐక్యంగా తీర్మానించారు .ఈ సమావేశంలో ఇసుకపట్ల రఘుబాబు, పెయ్యల పరశురాముడు, రేవు తిరుపతి రావు. జక్కల అరుణకుమార్ నాగాబత్తుల ప్రసాద్. నెల్లి రమణ. జల్లి శ్రీనివాస్ గూటం సాయి. మాకే సిద్దు. నాగారపు శ్రీను కాశి వెంకట్రావు, గోసంగి ఆనందరావు, సాపే రమేష్, నూకపేయి చిన్నా, సుధాకర్, కడిమి చిన్నం రాజు .మెండి దేవిడ్, గెల్లా రాజేంద్ర పెయ్యల ప్రతాప్ దుర్గాప్రసాద్. పొలమూరి రెడ్డి. తదితరులు పాల్గొన్నారు,

## నెల్లిపాకలో... ఘనంగా ముత్యాలమ్మ తల్లి వార్షికోత్సవం



**ప్రజాభూమి ప్రతినిధి–ఏటపాక**

నెల్లిపాక గ్రామంలో గ్రామదేవత ముత్యాలమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవాన్ని గ్రామస్తులు, ఆలయ నిర్వాహకులు పుట్టి రమేష్ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో బుధవార ఘనంగా నిర్వహించారు. ఉదయం వేళ ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హోమాలు నిర్వహించి అమ్మవారిని పుష్పాలతో సుందరంగా అలంకరించారు. అమ్మవారి దర్శనార్థం గ్రామస్తులతో పాటు పరిసర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఉత్సవాల సందర్భంగా మహిళలు బోనాలు సమర్పించి తమ మొక్కులు తీర్చుకున్నారు. గ్రామ యువత ఆధ్వర్యంలో శోభాయాత్ర నిర్వహించగా, డప్పుల నాదం, మంగళ వాయిద్యాల మధ్య ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది. భక్తులు జై ముత్యాలమ్మ నినాదాలతో ఊరేగింపులో పాల్గొన్నారు. సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు, భజనలు, హరికథ కార్యక్రమాలు నిర్వహించి భక్తులను అలరించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించి వందలాది మంది భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. గ్రామానికి శాంతి, సౌభాగ్యాలు కలగాలని ప్రత్యేక పూజలు జరిపినారు.

## చింతలూరు ఆయుర్వేద గోడౌన్ చోరీ కేసు
# నిందితుడికి ఏడాది కఠిన కారాగార శిక్ష

**–సీఐ విద్యాసాగర్, ఎస్ఐ నరేష్.**

**ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట**



డా బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గం ఆలమూరు మండలం చింతలూరులోని శ్రీ వెంకటేశ్వర ఆయుర్వేదం గోడౌన్‌లో జరిగిన భారీ చోరీ కేసులో నిందితుడికి కోర్టు కఠిన శిక్ష విధించింది. 2022 జనవరి 12 అర్ధ రాత్రి సమయంలో గోడౌన్‌లోకి చొరబడిన సంగ డి శ్రీనివాస్ (58) విలువైన ఆయుర్వేద వస్తువులను అపహరించినట్లు నిర్ధారణ కావడంతో, ఆల మూరు జె.ఎఫ్.సి.ఎం కోర్టు న్యాయమూర్తి ఐ. ప్రవీణ్ కుమార్ నిందితుడికి ఒక సంవత్సరం కఠిన కారాగార శిక్షతో పాటు రూ.5,000 జరిమానా విధిస్తూ బుధవారం తీర్పు వెలువరిం చారు. ఈ కేసులో అప్పటి ఆలమూరు ఎస్.ఐ. ఎస్. శివప్రసాద్ సి ఆర్ నేం: 35/2022 యు/ఎస్ 380, 411 ఐపిసి కింద కేసు నమోదు చేసి నిందితుడిని అరెస్ట్ చేశారు. దర్యాప్తులో గోడౌన్ నుండి 10 కిలోల లవంగాలు, 15 కిలోల కొబ్బరి నూనె, 250 కిలోల పంచదార, 15 కిలోల నువ్వుల నూనె, 12 కిలోల జీలకర్ర దొంగిలించినట్లు పోలీసులు గుర్తించారు. ప్రభుత్వ తరపున ఏ.పి.పి శ్రీరాములు వాదనలు వినిపించగా, కోర్టు కానిస్టేబుల్ (పిసి 3374) కె. దుర్గా ఈశ్వర్ కీలకంగా సహకరించారు. కేసును సమర్థవంతంగా దర్యాప్తు చేసి నిందితుడికి శిక్ష పడేలా చేసిన అధికారులను ఆలమూరు ఎస్.ఐ. జి. నరేష్, రావులపాలెం రూరల్ సి.ఐ. విద్యాసాగర్ అభినందించారు.

ప్రజాభూమి
అనంతపురం,శ్రీసత్యసాయి జిల్లా

గురువారం 19 ఫిబ్రవరి 2025

# వ్యవసాయ అనుబంధ రంగాల అధికారులు రైతులకు లబ్ధి చేకూర్చేందుకు చర్యలు తీసుకోవాలి జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

ప్రజా భూమి, ప్రతినిధి అనంతపురం



వ్యవసాయ అనుబంధ రంగాల అధికారులు రైతులకు లబ్ధి చేకూర్చేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదేశించారు. బుధవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో వ్యవసాయ, ఉద్యాన, అనుబంధ రంగాల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయ శాఖ పరిధిలో రబీ 2025-26కు సంబంధించి ఈ పంటల నమోదు 86 శాతం పూర్తి కావడం జరగగా, మిగిలినది వెంటనే పూర్తి చేయాలన్నారు. యూరియా నిల్వలకి సంబంధించి బఫర్ స్టాక్ మైంటైన్ చేయడం జరుగుతోందని అధికారులు తెలుపగా, ఇందులో ఎలాంటి ఇబ్బంది లేకుండా చూసుకోవాలన్నారు. ఏపీఎఫ్ఆర్ (ఆంధ్రప్రదేశ్ ఫార్మర్ రిజిస్ట్రీ)కి సంబంధించి 77 శాతం పూర్తి కావడం జరగగా, నెలాఖరునాటికి పెండింగ్ పూర్తి చేయాలని సూచించారు. కిసాన్ డ్రోన్స్ ఊబరైజేషన్ కు సంబంధించి 4,256 మంది రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరగగా, వారికి డ్రోన్ సేవలు అందించేలా చూడాలన్నారు. కౌలు రైతుల గుర్తింపు కార్డులు (సిసిఆర్సి కార్డుల)కు సంబంధించి జిల్లాకు 8,500 లక్ష్యంకాగా, 5,157 కార్డులను మంజూరు చేయడం జరిగిందని, సిసిఆర్సి కార్డులను కలిగిన అర్హత ఉన్న రైతులకు రుణాలు ఇప్పించాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి, ఎల్డీఎంలను ఆదేశించారు. పంట మార్పిడిలు చేపట్టేలా తగిన చర్యలు తీసుకోవాలని, రైతులకు అవగాహన కల్పించాలన్నారు. పిఎండిడికెవై (ప్రధానమంత్రి ధన ధాన్య కృషి యోజన) కింద సంబంధిత శాఖల అధికారులు ప్రణాళిక రూపొందించుకోవాలని, ఇందులో కేటాయించిన లక్ష్యాన్ని పూర్తిగా చేరుకోవాలన్నారు. ఏపీఎంఐపీ కింద నాన్ సబ్సిడీ కలెక్షన్లను మరింత పెంచాలని, పూర్తిస్థాయిలో ఖచ్చితంగా లక్ష్యం పూర్తి కావాలన్నారు. పశుసంవర్ధక శాఖ పరిధిలో పశు ఆరోగ్య శిబిరాలు, పశు కిసాన్ క్రెడిట్ కార్డులు, కేపిఐ ఇండికేటర్స్ పై దృష్టి పెట్టి పురోగతి సాధించాలన్నారు. స్టార్టప్స్ పై ప్రచారం చేయాలన్నారు. ఉద్యాన శాఖ పరిధిలో ఉద్యాన పంటల విస్తీర్ణం మరింత పెంచాలని, అరటి, దానిమ్మ, మిరప, తదితర పంటల విస్తీర్ణం పెంచేలా చూడాలన్నారు. ఉద్యాన ఉత్పత్తులు పెంచేందుకు ఏం చేయాలి అనే దానిపై వివరాలు సిద్ధం చేయాలన్నారు. సీడ్ ఫర్టిలైజర్ లైసెన్స్ కోసం దరఖాస్తు చేసినవి వచ్చే శనివారంలోపు పెండింగ్ లేకుండా పూర్తి చేయాలన్నారు. ఎంపీఎఫ్సీ గోడౌన్లకు సంబంధించి 76 పూర్తి చేయడం జరగగా, మిగిలినవి వేగంగా పూర్తి చేయాలన్నారు. మార్క్ఫెడ్ పరిధిలో కందులను 10 వేల మెట్రిక్ టన్నులను కొనడం జరగగా, శనగల కొనుగోలుకు సంబంధించి రైతుల రిజిస్ట్రేషన్ చేస్తున్నామని, ఈరోజు మొదలు కావడం జరిగిందని, నెలరోజుల పాటు రిజిస్ట్రేషన్ చేపట్టడం జరుగుతుందని అధికారులు తెలపగా, ఈ ప్రక్రియను కొనసాగించాలన్నారు. సిరికల్చర్ పరిధిలో జిల్లాలో మల్బరీ పెంపకం మరింత పెంచాలన్నారు. ప్రకృతి వ్యవసాయం కింద ఏటీఎం మోడల్ ను డిఆర్డిఏ ద్వారా టేకప్ చేయాలని, ప్రకృతి వ్యవసాయం కింద పంటల సాగు పెంచేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఫిషరీస్ పరిధిలో కేపిఐ ఇండికేటర్స్ లో పురోగతి వచ్చేలా అధికారులు దృష్టి సారించాలని ఆదేశించారు. ఏపీఎంఐపీ, ఆత్మలు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, రైతులకు అదనపు రిసోర్స్ ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఆత్మ పరిధిలో వ్యవసాయ రంగానికి సంబంధించిన 22 స్టార్టప్ లను గుర్తించడం జరగగా, స్టార్టప్ లకు అవగాహన కల్పించడం, ప్రాడెక్ట్ ఉపయోగం, రైతులకు సంబంధిత ప్రాడెక్ట్ లబ్ధి చేకూరుస్తుందా అనేది తెలుసుకోవాలని, ఇందుకు సంబంధించి స్టార్టప్ లకు ప్రోత్సాహించేందుకు అవసరమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రవి, జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఉమాదేవి, ఏపీఎంఐపి పిడి రఘునాథరెడ్డి, మార్క్ఫెడ్ డిఎం పెన్నేశ్వరి, డిఆర్డీఏ పిడి శైలజ, పశుసంవర్ధక శాఖ జెడి ప్రేమ్ చంద్, మార్కెటింగ్ ఏడి రాఘవేంద్ర కుమార్, డిసిఓ అరుణ కుమారి, ఆత్మా పీడీ పద్మలత, ఎల్డిఎం నరేష్ రెడ్డి, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రైలు కిందపడి గుర్తు తెలియని వ్యక్తి ఆత్మహత్య

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం రైల్వే పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం గుర్తుతెలియని వ్యక్తి రైలు కిందపడి ఆత్మహత్యకు పాల్పడినట్లు రైల్వే పోలీసులు తెలిపారు. బెంగళూరు నుండి పుట్టపర్తికి వెళ్లే డెమోరైలు కింద కొట్నూరు రైల్వే గేటు రైల్వే బ్రిడ్జికి దాటిన తర్వాత దాదాపు 60 ఏళ్ల వయసు కలిగిన వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నట్లు చెప్పారు. మృతుడు గడ్డం పెంచుకొని, నుదుట కుంకుమ ఎక్కువ పెట్టుకుని ఉన్నట్లు తెలిపారు. ఇతను ఆ రైలు కింద వచ్చేటప్పుడు రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నట్లు చెప్పారు. మృతుని వద్ద గుర్తింపు రసీదులు ఏమీ లేవని, అతని వద్ద ఒక శంకర్ బీడీల కట్ట, రెండు అగ్గిపెట్టెలు, రెండు విమల్ ప్యాకెట్ గుట్కా ప్యాకెట్లు లభ్యమైనట్లు తెలిపారు. మృతుడు 5 అడుగుల ఎత్తుతో సాధారణ శరీరం, తెలుపు, నలుపు వెంట్రుకలు ఉన్నట్లు తెలిపారు.మృతుని ఆనవాలు గుర్తించగలిగిన వ్యక్తులు హిందూపురం రైల్వే పోలీస్ స్టేషన్‌లో సంప్రదించాలని, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం హిందూపురం ప్రభుత్వాసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు రైల్వే పోలీసులు తెలిపారు.

## నేడు, రేపు ఎమ్మెల్యే బాలకృష్ణ పర్యటన

### -అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ గురు, శుక్రవారాల్లో నియోజకవర్గంలో పర్యటించనున్నట్లు ఎమ్మెల్యే కార్యాలయం పత్రికా ప్రకటన విడుదల చేసింది. రెండు రోజులపాటు నియోజకవర్గం లోని వివిధ గ్రామాల్లో అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయనున్నట్లు చెప్పారు. గురువారం ఉదయం 9 గంటలకు లేపాక్షి మండలం మానేపల్లి నుండి గౌరిగానపల్లి వరకు రూ.2.60 కోట్లతో నిర్మించనున్న రహదారికి ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ భూమిపూజ చేయనున్నారు. 9.30 గంటలకు లేపాక్షి మండలం పులమతి చెరువు మరువ వద్ద హంద్రీనీవా జలాలకు జల హారతి ఇస్తారు. 10 గంటలకు లేపాక్షి మండలం నాగేపల్లి, కొత్తపల్లి, కోడిపల్లి గ్రామాలకు రూ.3.5 కోట్లతో నిర్మించే బిటి రహదారికి భూమిపూజ చేస్తారు. 11 గంటలకు హిందూపురం పట్టణంలో రూ.8 కోట్లతో నిర్మించే నూతన పట్టుగూళ్ల మార్కెట్ నిర్మాణానికి ఎమ్మెల్యే తదితరులు భూమి పూజ చేయనున్నారు. 12.30 గంటలకు హిందూపురం మండలం కిరికెరలో నూతనంగా నిర్మించిన విద్యుత్ సబ్ స్టేషన్‌ను హెచ్ హెచ్ ప్రారంభిస్తారు. భోజన విరామం తర్వాత 3 గంటలకు హిందూపురం మండలం బాలంపల్లి మోడల్ స్కూల్ లో రూ. 1.25 కోట్లతో నిర్మించిన హాస్టల్ భవన సముదాయాన్ని నందమూరి బాలకృష్ణ ప్రారంభిస్తారు. 3.45 ముద్దిరెడ్డిపల్లి ,( 38వ వార్డు)లో రూ.10 లక్షలతో నిర్మించిన వాటర్ ప్లాంట్ ను ప్రారంభిస్తారని తెలిపారు. దీనికి తోడు 4.15 గంటలకు ముద్దిరెడ్డిపల్లి 36 వార్డు లో సిమెంటు రహదారి నిర్మాణానికి భూమి పూజ చేస్తారు. 4.45 గంటలకు హిందూపురం పట్టణం రైల్వేస్టేషన్ రోడ్డు లో రహదారి నిర్మాణ పనులను ఎమ్మెల్యే పరిశీలిస్తారు. 5.30 గంటలకు వ్యవసాయ మార్కెట్ యార్డులో రూ. 8 లక్షలతో రైతుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ ను ప్రారంభిస్తారు. ఇకపోతే శుక్రవారం 10.30 గంటలకు చౌడేశ్వరి కాలనీ లో నూతన భవనానికి ఎమ్మెల్యే బాలకృష్ణ భూమిపూజ చేయనున్నట్లు తెలిపారు. ఆయా కార్యక్రమాలకు నియోజకవర్గ వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని వ్యక్తిగత కార్యదర్శులు కోరారు.

## ధర్మవరంలో డ్రైనేజీ సమస్యకు తక్షణ పరిష్కారం

### -- ప్రజా సమస్యలపై వేగవంతమైన స్పందన

ప్రజాభూమి, ధర్మవరం



ధర్మవరం పట్టణంలోని బలిజ కళ్యాణ మండపం వీధి పరిధిలో డ్రైనేజీ కాలువల్లో మట్టి పేరుకుపోయి మురుగునీరు నిలిచిపోవడంతో తీవ్ర దుర్వాసన వ్యాపించి ప్రజలు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని వార్డు ప్రజలు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ కార్యాలయానికి తెలియజేశారు. ఈ సమస్యపై వెంటనే స్పందించిన మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు, స్థానిక శానిటరీ అధికారులతో కలిసి బుధవారం సంఘటనా స్థలానికి వెళ్లి పరిస్థితిని స్వయంగా పరిశీలించారు. డ్రైనేజీ కాలువల్లో పేరుకుపోయిన మట్టి, చెత్తను తొలగించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టి, మధ్యాహ్నం లోపే శుభ్రపరిచే పనులను పూర్తిచేయించారు. దీంతో నిలిచిపోయిన మురుగునీరు సాఫీగా ప్రవహించేలా చేసి, దుర్వాసన సమస్యకు తక్షణ ఉపశమనం కల్పించారు. ఈ సందర్భంగా ప్రజల ఆరోగ్యం, పరిశుభ్రత విషయంలో రాజీ పడకుండా సమస్యలు వచ్చిన వెంటనే పరిష్కారం అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని హరీష్ బాబు తెలిపారు. ప్రజా సమస్యలపై స్పందనలో ఎల్లప్పుడూ ముందుండే భారతీయ జనతా పార్టీ నాయకత్వం, స్థానిక ప్రజల ఆరోగ్య భద్రతను కాపాడటంలో నిబద్ధతతో పనిచేస్తోందని స్థానికులు అభినందించారు.

## రీసర్వేను పారదర్శకంగా నిర్వహించాలి

### -క్షేత్రస్థాయిలో రైతులతో ఆర్డీవో ముఖాముఖి

ప్రజాభూమి, హిందూపురం టౌన్



రైతుల భూములకు సంబంధించి నిర్వహించే రీసర్వే అత్యంత పారదర్శకంగా నిర్వహించాలని పెనుకొండ రెవెన్యూ డివిజనల్ అధికారి ఆనంద్ కుమార్ సూచించారు. బుధవారం హిందూపురం పట్టణంలోని రెవెన్యూ కార్యాలయం లో ఆన్లైన్ ద్వారా వివిధ వివరాలను పరిశీలించిన ఆయన అనంతరం క్షేత్ర స్థాయిలో పరిశీలించి రైతులతో ముఖాముఖి నిర్వహించారు. రూరల్ మండల పరిధిలోని కొటిపిలో రీసర్వే వివరాలను పరిశీలించారు. గ్రామంలో 4వ దశలో చేపట్టిన పునఃసర్వే (రీసర్వే) గ్రౌండ్ ట్రూతింగ్ (జీటీ) కార్యకలాపాలను ఆర్డీవో పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన క్షేత్రస్థాయి సిబ్బందికి పలు కీలక సూచనలు చేశారు. రీసర్వే కార్యక్రమాలు చేపట్టే ముందు, సంబంధిత రైతులందరికీ తప్పనిసరిగా ఒక రోజు ముందే ముందస్తు నోటీసు జారీ చేయాలని ఆదేశించారు. మొత్తం రీసర్వే ప్రక్రియ పూర్తి పారదర్శకతతో, నిర్దేశిత మార్గదర్శకాలకు అనుగుణంగా నిర్వహించాలని స్పష్టం చేశారు. రీసర్వే షెడ్యూల్, పద్ధతుల గురించి రైతులందరికీ సమగ్రంగా, స్పష్టంగా అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం, ఆర్డీఓ క్షేత్రస్థాయిలో రైతులతో నేరుగా ముచ్చటించారు. ఈ సందర్భంగా రైతులు తమ భూముల రీసర్వేకు సంబంధించిన అనేక అంశాలను అధికారి దృష్టికి తీసుకెళ్లారు. రైతుల సమస్యలను ఆర్డీఓ ఓపికగా విని, వారి సందేహాలను నివృత్తి చేశారు. అలాగే రీసర్వే ప్రక్రియ వివరణాత్మక పద్ధతిని రైతులకు వివరించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వెంకటేష్, మండల సర్వేయర్ సురేష్, తదితరులు ఉన్నారు.

## రేపటి నుంచే రంజాన్ ఆకాశంలో నెలవంక దర్శనం

ప్రజా భూమి, ప్రతినిధి అనంతపురం



అనంతపురం నగరం పి టి సి మసీదులో ఫేస్ ఇమామ్ హాఫీజ్ గులాం రసూల్ ప్రభుత్వ ఖాజీ, రమజాన్ మాసం గురించి వివరిస్తూ ప్రపంచ వ్యాప్తంగా ముస్లింలకు అత్యంత పవిత్రమైన రంజాన్ మాసం ఫిబ్రవరి 18 నుంచి ప్రారంభం కానుందన్నారు. సౌదీ అరేబియాలో నెలవంక కనిపించినట్లు ఆయన తెలిపారు. రంజాన్ మాసం దాదాపు 31 ఏళ్ల తర్వాత ఫిబ్రవరిలో ప్రారంభం కాబోతోందన్నారు. ఉపవాసవ్రతం ఖురాన్ ప్రకారం రమదాన్ నెలలో విధిగా అచరించవలసిన నియమం ఉపవాసాలు. ఈ ఉపవాసాన్ని పార్సీ భాషలో "రోజా "అని అంటారు. అరబ్బీ భాషలో "సౌమ్" అని పిలుస్తారు. తెలుగులో ఉపవాసం అనవచ్చు. ఈ ఉపవాస విధిని గురించి దివ్య



ఖురాన్ గ్రంథం విశ్వాసులారా! గత దైవ ప్రవక్తలను అనుసరించే వారికి ఎలా ఉపవాసాలు విధిగా నిర్ణయించబడ్డాయో అలాగే మీలో భయభక్తులు జనించడానికి అదేవిధంగా ఇప్పుడు మీకు కూడా ఉపవాసవ్రతాలు నిర్ణయించబడ్డాయి అని అన్నారు. డాక్టర్ రఫిక్ మాట్లాడుతూ రంజాన్ మాసం గురించి వివరిస్తూ జకాత్, రమదాన్ నెలలో మరొక విశేషం అత్యధిక ధానధర్మాలు చేయడం సంపాదనాపరులైనవారు, సంపన్నులైనవారు, రమదాన్ నెలలో ' జకాత్ ' అచరించాలని ఖురాన్ బోధిస్తోందన్నారు. ఆస్తిలో నుంచి నిర్ణీత మొత్తాన్ని పేదలకు దానం చేయడాన్ని జకాత్ అని అంటారు. దీనిని పేదల ఆర్థిక హక్కుగా పేర్కొంటారు. దీని ప్రకారం ప్రతి ధనికుడు సంవత్సరాంతంలో మిగిలిన తన సంపద నుండి 30 శాతం చొప్పున ధన, వస్తు, కనకాలను, ఏవైనా నిరుపేదలకు దానంగా యిస్తారన్నారు. పేదవారు కూడా అందరితో పాటు పండుగను జరుపుకొనడానికి, సంతోషంలో పాలుపంచుకునేందుకు ఈ జకాత్ ఉపయోగపడుతుందన్నారు. గతంలో 1995 ఫిబ్రవరి 1వ తేదీన రంజాన్ మాసం మొదలైందనీ, అప్పటి నుంచి ఇప్పుడే మళ్లీ ఫిబ్రవరిలో రంజాన్ మాసం ప్రారంభం కావడం విశేషం అని అన్నారు. ఉదయం సూర్యోదయానికి ముందు నుంచి సాయంత్రం సూర్యాస్తమయం వరకు ఉపవాస దీక్షలు చేస్తారు. హాజీ రఫీక్ మాట్లాడుతూ ఈ దీక్ష సమయంలో పచ్చి మంచినీళ్లు కూడా తాగకుండా నియమ నిష్ఠలతో ఉంటారు. ఆశలకు, కోరికలకు కళ్లెం వేసి ఆత్మను పరిశుభ్రం చేసుకుంటారు. రంజాన్ మాసంలో ఓవైపు ఉపవాసాలు, మరోవైపు ఖురాన్ పటణంతో మనస్సు, శరీరం, ఆత్మ, ఇవన్నీ పరిశుద్ధమవుతాయి అని అన్నారు. మరోవైపు రంజాన్ నేపథ్యంలో ఇప్పటికే తెలుగు రాష్ట్రాల్లో ముస్లిం ఉద్యోగుల పనివేళల్లో వెసులుబాటును ప్రభుత్వాలు కల్పించిన విషయం తెలిసిందేనాని అని అన్నారు.

## ఆలయ నిర్మాణానికి మాజీ మున్సిపల్ చైర్మన్ రూ.1,00,116/- వితరణ

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం పట్టణంలోని సూగూరు సడ్లపల్లిలో నూతనంగా నిర్మిస్తున్న ఆంజనేయస్వామి దేవాలయం కోసం మాజీ మున్సిపల్ చైర్మన్ రావెళ్ళ లక్ష్మి, టిడిపి నేత గ్రీన్ పార్క్ నాగరాజు రూ.1,00,116/- వితరణ గావించారు. ఈ మేరకు బుధవారం సంబంధిత వితరణను ఆలయ కమిటీ ప్రతినిధులకు అందజేశారు. సడ్లపల్లి లో అభయ ఆంజనేయస్వామి దేవాలయ జీర్ణోద్ధారణకు ఆలయ కమిటీ ప్రతినిధులు దాతల సహకారంతో నూతనంగా తీర్చిదిద్దారు. ఇందులో భాగంగా రావెళ్ళ లక్ష్మి, నాగరాజులు తమ వంతు సహకారంగా ఈ వితరణ అందజేశారు. దేవాలయ నిర్మాణానికి నాగరాజు దంపతులు వితరణ అందించడం పట్ల ఆలయ కమిటీ నిధులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి పార్టీ పటిష్టతను మరింత పెంపొందించాలి

### - బిజెపి జిల్లా అధ్యక్షులు గోరంట్ల మోహన్ శేఖర్

ప్రజా భూమి, ధర్మవరం



ధర్మవరంలో బిజెపి పార్టీ పటిష్టతను మరింత పెంపొందించాలని బిజెపి జిల్లా అధ్యక్షులు గోరంట్ల మోహన్ శేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆదేశాల మేరకు ధర్మవరం పట్టణంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు జింక చంద్రశేఖర్ అధ్యక్షతన సంస్థ గత విషయాలపై సమావేశాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం అధ్యక్షులు మాట్లాడుతూ.. పార్టీ పటిష్టత కొరకు ప్రతి ఒక్కరు బూత్ స్థాయిలో కష్టపడాలని, బూత్ కమిటీలు పూర్తికాని చోట పూర్తిచేయాలని శక్తి కేంద్రాల ఇంచార్జులకు, వార్డ్ ముఖ్య నాయకులకు ఆదేశించారు. అలాగే కేంద్రంలో నరేంద్ర మోదీ, ఇక్కడ మంత్రి సత్యకుమార్ చేస్తున్న అభివృద్ధిని ప్రజలలోకి తీసుకువెళ్లేలా చూడాలని దిశనిర్దేశం చేయటం జరిగిందన్నారు. ఇందులో భాగంగా వార్డులలోని బీజేపీ నాయకులు వారి వారి సమస్యలని జిల్లా అధ్యక్షుడి దృష్టికి తీసుకువెళ్లగా, అందుకు ఆయన స్పందిస్తూ నేను స్వయంగా వార్డుల పర్యటనకు వస్తానని, మీ సమస్యలని నేరుగా వచ్చి మీతో పాటి తెలుసుకొని వాటిని తక్షణం పరిస్కారం అయేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నేషనల్ కౌన్సిల్ మెంబెర్ అంబటి సతీష్ కుమార్ , పట్టణ అధ్యక్షులు జింక చంద్ర, జిల్లా ప్రధాన కార్యదర్శి ఓబులేసు, జిల్లా కార్యదర్శి డోలా రాజారెడ్డి, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు అనిల్, బిజెపి మహిళ మోర్చా కార్యదర్శి శారదమ్మ, రాధమ్మ, లక్ష్మీదేవి, మంజుల బాయ్, విజయలక్ష్మి, బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లా మున్సిపల్ పెన్షనర్ అసోసియేషన్ సమావేశం

ప్రజా భూమి, ప్రతినిధి అనంతపురం



అనంతపురం నగరంలోని ఆదర్శనగర్ ఉపాధ్యాయ భవన్ నందు బుధవారం రీజనల్ మున్సిపల్ పెన్షనర్ల సమావేశం ఏర్పాటు చేయడమైనదని రాష్ట్ర పెన్షనర్ అసోసియేషన్ రీజినల్ కార్యదర్శి జమ్ములపాటి శ్యామరాజు తెలిపారు. ఈ సమావేశం లో ఉమ్మడి అనంతపురం జిల్లా ఎన్నికలు నిర్వహించడమైనది. జిల్లా పెన్షన్ల అసోసియేషన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడిగా బిఎస్ కృష్ణమూర్తి (కిట్టు) రిటైర్డ్ సీనియర్ అసిస్టెంట్ అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా యు కిష్టప్ప రిటైర్డ్ డివో అనంతపురం, ఉపాధ్యక్షులుగా ఎస్ ఖాదర్ భాష రిటైర్డ్ టాప్ ఇన్స్పెక్టర్ నగరపాలక సంస్థ, ఎస్ జయ చంద్ర చారి రిటైర్డ్ సేనిటరీ ఇన్స్పెక్టర్ మొదలగు వారిని ఎన్నుకోవడమైనదని పెన్షన్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు మునిస్వామి వైస్ ప్రెసిడెంట్ బి వెంకట రామయ్య తెలిపారు. ఈ సమావేశంలో వక్తలు మాట్లాడుతూ రిటైర్డ్ అయ్యి ఐదు సంవత్సరాలు కావస్తున్న వాళ్లకు రావలసిన బకాయిలు, రాకపోగా ఆఫీసుల చుట్టూ తిప్పుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కొందరు నాలుగైదు నెలలు గడుస్తున్న కనీసం పెన్షన్ కూడా రాలేక ఇబ్బంది పడుతున్నారని సమావేశంలో వ్యక్తపరిచారు. ఈ సమావేశంలో రిటైర్డ్ రెవెన్యూ ఇన్స్పెక్టర్లు బాల నాగిరెడ్డి, నాగరాజు, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



## జేఈఈలో సువర్ణ భారతి విద్యార్థుల ప్రతిభ

### -అభినందించిన కళాశాల చైర్మన్

ప్రజాభూమి, హిందూపురం టౌన్



పట్టణంలోని సువర్ణ భారతి జూనియర్ కళాశాల విద్యార్థులు జేఈఈ ఫలితాల్లో అత్యంత ప్రతిభ కనబర్చడంతో పాటు జిపి వైష్ణవి 90.5775 శాతం మార్కులను సాధించింది. ఈమెతో పాటు మరో 8 మంది విద్యార్థులు మంచి మార్కులు సాధించినట్లు కళాశాల చైర్మన్ నీలకంఠరెడ్డి వివరించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బుధవారం కళాశాల ప్రిన్సిపాల్ రవీంద్ర రెడ్డి ఆధ్వర్యంలో అభినందన సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ, వైష్ణవితో పాటు యువశ్రీ, షాహిద్, జీతేంద్ర సాయి, సుహాన్ సాయి, వెంకట రాజ్ సాయి, సాయి వెంకట్ సంప్రీత్, మోహన్ రెడ్డితో పాటు మరి కొంత మంది మంచి మార్కులను సాధించి కళాశాల గౌరవాన్ని జాతీయ స్థాయిలో చాటినట్లు తెలిపారు. విద్యార్థులు వీరిని అదర్శంగా తీసుకుని రాష్ట్ర, జాతీయ స్థాయిలో నిర్వహించే పరీక్షల్లో ప్రతిభ కనబర్చాలని సూచించారు. అనంతరం ప్రతిభ కనబర్చిన విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యా ర్థులు తదితరులు పాల్గొన్నారు.

# కొడుకు వేధింపుల నుండి కాపాడాలని తల్లి, చెల్లి వేడుకోలు





ప్రజాభూమి, సిద్దవటం:
నా కొడుకు నుంచి ప్రాణహాని ఉందని తమకు రక్షణ కల్పించాలని తల్లి, సోదరి బుధవారం డిఆర్ఓ విశ్వేశ్వరావును వేడుకున్నారు ఈ సమస్యపై బుధవారం మండల కేంద్రమైన సిద్ధవటం తహసిల్దార్ కార్యాలయంలో విచారణ చేపట్టారు బాధితులు తల్లి మాడ పార్వతమ్మ, చెల్లెలు లక్ష్మి మాట్లాడుతూ పార్వతమ్మకు నలుగురు కుమార్తెలు ఒక కొడుకు ఉన్నారన్నారు ముగ్గురికి వివాహాలు జరిగాయని లక్ష్మి అనే కూతురికి అంగవైకల్యం ఉ ండడంతో ఇంకా వివాహం కాలేదని కుమారుడు బాలాజీ గతంలో తన భార్య పార్వతి జీవనోపాధి కోసం గల్ఫ్ దేశాలకు వెళ్లారన్నారు పార్వతికి చెందిన బంగారు నగలను అత్త పార్వతమ్మకు 10లక్షలు విలువచేసే బంగారు నగలను అప్పగించి గల్ఫ్ దేశాలకు వెళ్లారు, తరువాత మద్యానికి బానిసైన తన కొడుకు బాలాజీ నన్ను, తన చెల్లెలు లక్ష్మీని తరచూ వేధించే వారన్నారు తమ బంగారు తిరిగి అప్పజెప్పాలని తరచూ వేధిస్తూ దాడులు చేసే వాడన్నారు. బ్యాంకులో ఉన్న బంగారు నగలు ఇచ్చేందుకు తాను నిరాకరించడంతో కొడుకు తల్లి కూతురుని మాసికంగా చిత్ర హింసలు పెట్టేవాడని ఈ విషయమై గతంలో కడప ఎస్పీకి, సర్వోన్నత అధికారికి, డి.ఎస్.పి కి ఒంటిమిట్ట సిఐ కి ఫిర్యాదు చేసామన్నారు అయినప్పటికీ తమకు న్యాయం జరగకపోవడంతో కొన్నేళ్ల కిందట చెల్లి లక్ష్మీని కుమారుడు బాలాజీ కిడ్నాప్ చేసి రౌడీలతో దాడి చేయించాలన్నారు దీంతో మరోమారు పోలీసులను ఆశ్రయించి అతనిపై ఫిర్యాదు చేశామన్నారు ఎట్టకేలకు బంగారు నగలు తమ కుమారుడైన బాలాజీ కి అప్పజెప్పామన్నారు. అయినప్పటికీ తమపై మళ్లీ దాడులు చేస్తూ వేధిస్తూ ఉండడంతో ఇటీవల కడప డిఆర్ఓ విశ్వేశ్వరరావుకు ఫిర్యాదు చేశామని దీనిపై బుధవారం సిద్ధవటం తాసిల్దార్ కార్యాలయంలో ఐసిడిఎస్ అధికారులు, న్యాయవాది తాసిల్దార్, ఎస్సై సమక్షంలో విచారణ డిఆర్ఓ చేపట్టారు. ఈ విషయమై బాధితులకు న్యాయం చేయాలని డిఆర్ఓ అధికారులకు ఆదేశించారు ఎస్సై హారిక, తాసిల్దార్ తిరుమల బాబు బాలాజీ పై బైండోవర్ కేసు నమోదు చేసి సత్ప్రవర్తన కలిగి ఉండాలని తెలియజేస్తామన్నారు. లేనిపక్షంలో కేసు నమోదు చేసి న్యాయస్థానంలో హాజరు పరుస్తామని తెలిపారు ఐసిడిఎస్ ఏసి డిపిఓ శోభారాణి న్యాయవాది, పర్వీన్ నాజ్ లు మాట్లాడుతూ మాడా పార్వతమ్మ ఆమె కూతురు లక్ష్మీలు ప్రస్తుతం ప్రొద్దుటూరులో తమ బంధువుల వద్ద తల దాచుకున్నారని వారికి శక్తి సదన్ లో చేర్పిస్తామని వారి బాగోగులు అక్కడ చూసుకుంటారని అన్నారు అంతేకాకుండా బాలాజీ పై గృహహింస చట్టం కింద కేసు నమోదు చేస్తామని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల ఆర్ ఐ ప్రసాద్ బాబు ఐసిడిఎస్ సూపర్వైజర్లు శ్రీవిద్య, వరలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# సర్వసభ్య సమావేశంలో సమస్యలపై ధ్వజమెత్తిన ప్రజా ప్రతినిధులు



ప్రజాభూమి, సిద్దవటం:
ప్రజా సమస్యలు పరిష్కారం చేయాలని మండల సర్వసభ్య సమావేశంలో ప్రజా ప్రతినిధులు ధ్వజమెత్తారు మండల కేంద్రమైన సిద్ధవటంలోని మండల ప్రజా పరిషత్ సభా భవనంలో బుధవారం ఎంపీపీ జ్యోతి వెంకటమ్మ అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశానికి రెవిన్యూ అధికారులు పి కొత్తపల్లి వైద్యాధికారి గ్ర హాజరు పట్ల ఎంపీటీసీ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు అంగన్వాడి కేంద్రాలలో పిల్లలకు టాయిలెట్ , బాత్రూం, గదులు త్రాగునీరు వసతులు లేవని, నేకనాపురం అంగన్వాడి కేంద్రంలో పిల్లలకు అందిస్తున్న పౌష్టికాహారం, అంగన్వాడి టీచర్ తమ ఇంటి వద్ద నుండే తీసుకుని వచ్చి నాణ్యతలేని పౌష్టికాహారం అందిస్తున్నట్లు పిల్లల తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారని, కొన్ని అంగన్వాడీ కేంద్రాలలో ప్రాథమిక పాఠశాలలో ఉన్న విద్యార్థులను అంగన్వాడి కేంద్రాలలో ఉన్నట్లు చూపుతున్నారని ఎంపీటీసీ సభ్యుడు చంద్రశేఖర్ రెడ్డి అధికారుల దృష్టికి తీసుకెళ్లారు ఎంపీటీసీ సభ్యుడు శివయ్య మాట్లాడుతూ పలుమార్లు మాధవరం గ్రామం పార్వతీపురం గుడి వెనకాల నుంచి ప్రధాన మంచినీటి పైపు ట్యాంక్ లోకి త్రాగునీరు పోకుండా అక్కడున్న గ్రామస్తులు త్రాగునీరు తిప్పుకుంటున్నారని రామకృష్ణాపురంలోని అంగన్వాడీ కేంద్రంలో బాత్రూం గదులు టాయిలెట్ గదులు లేక పిల్లల అవస్థలు పడుతున్నారని ఐసిడిఎస్ అధికారులు అర్జీ పెడితే తాము మంజూరు చేయిస్తామని ఎంపీటీసీ సభ్యుడు శివయ్య సభ దృష్టికి తీసుకువచ్చారు మండల సమావేశాలకు తరచూ, రెవెన్యూ, అధికారి, పి కొత్తపల్లి వైద్య అధికారి ఎందుకు రావడం లేదని సభ్యులు ఎంపీడీవోను నిలదీశారు ఆమె స్పందించి ఉన్నతాధికారులకు తెలియజేస్తామని తెలిపారు మాధవరం పీహెచ్ వైద్యాధికారి డాక్టర్ శివకుమార్ మాట్లాడుతూ 15 సంవత్సరాలు లోపు పిల్లలకు గర్భసంచి క్యాన్సర్ రాకుండా ముందు జాగ్రత్తగా రెండు డోసులు టీకాలు వేస్తారని ఈ కార్యక్రమం మార్చి నుండి ప్రారంభం అవుతుందని ఇప్పటికి తాము 15 ఏళ్ల బాలికల జాబితాను తయారు చేస్తున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు నారపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి ఎంపీటీసీ సభ్యులు మంజులమ్మ, దేరంగుల శివయ్య, చంద్రశేఖర్ రెడ్డి, లక్ష్మిరెడ్డి, కో ఆప్షన్ సభ్యుడు సయ్యద్ నూర్, సర్పంచులు, నాగరాణి, ఈశ్వర్ రెడ్డి, ఆర్డబ్ల్యుసి ఏఈ గురు ప్రసాద్, విద్యుత్ ఏఈ జయచంద్ర, పి ఆర్ ఏ ఈ నాగరాజు, హౌసింగ్ ఏఈ చెన్నయ్య వ్యవసాయ అధికారి రమేష్ రెడ్డి అసిస్టెంట్ సిడిపిఓ శోభారాణి, వైద్యాధికారి శివకుమార్, పశువైద్యాధికారి శివశంకర్, ఏపీవో నరసింహులు, ఏపిఎం సుజాత ఈవో పి ఆర్ డి మెహతాబ్ యాస్మిన్, పంచాయతీ కార్యదర్శులు, పాల్గొన్నారు.

# ఘనంగా దిన్నెపాటి గంగమ్మ తల్లి తిరుణాల వేడుకలు

## బండలాగుడు పోటీలను ప్రారంభించిన ఎంపీ అవినాష్ రెడ్డి, వైయస్ మధు





ప్రజాభూమి,పులివెందుల
పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని వెంకటా పురం గ్రామం కదిరి రోడ్డులో కొలువై ఉన్న దిన్నెపాటి గంగమ్మ తిరుణాల వేడుకలను సుంకర బ్రదర్స్ ఆధర్వంలో బుధవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు సుంకుర వెంకట నారాయణ తెల్లవారుజాము నుంచి అమ్మ వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ట్లు తెలిపారు. గంగమ్మ తల్లి మమ్మలను రక్షించమ్మా అంటూ వేడుకున్నారు.భక్తులు ఈ తిరుణాల కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొని గంగమ్మ తల్లిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. సుంకర బ్రదర్స్ ఆధ్వర్యంలో ఉమామహేశ్వరి ఈవెంట్స్ ఒంగోలు వారిచే అమ్మవారి శక్తి స్వరూపం బృందావన వేషధారణలు పలువురిని ఆకట్టుకున్నాయి. అనంతరం మధ్యా హ్నం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## బండలాగుడు పోటీలను ప్రారంభించిన వైఎస్ అవినాష్ రెడ్డి,వైయస్ మధు



కదిరి రోడ్డులో వెలసిన దిన్నెపాటి గంగమ్మ తల్లి తిరుణాల పురస్కరించుకొని నిర్వహించిన బండలాగుడు పోటీలను ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి,తొండూరు మండల వైకాపా ఇంచార్జ్ వైయస్ మధుసూదన్ రెడ్డి లు ప్రారంభించారు.బండలాగు డు పోటీలు అత్యంత ఉత్సాహంగా సాగాయి ఈ పోటీలకు 11 జతల ఎద్దులు పాల్గొన్నాయి. ఈ పోటీలలో మొదటి బహుమతి చౌడూరు గ్రామానికి చెందిన సురేంద్ర బాబు కు ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి అందజేసిన లక్ష రూపాయలను అందజేశారు. రెండవ బహుమతి ప్రొద్దుటూరుకు చెందిన ద్వార్కల గురువు రెడ్డి ఎద్దులకు రమేష్ నాయుడు, విజయ్ నాయుడు లు 80 వేల రూపాయలను అందజేశారు. అలాగే మూడవ బహుమతి సుంకర గణేష్ కుమార్ ఎద్దులకు ఆంజనేయ నాయుడు 60 వేల రూపాయలను అందజేశారు. నాలుగవ బహుమతి గెలుపొందిన భూమిరెడ్డి గౌతమ్ రెడ్డి ఎద్దులకు కడియాల లక్ష్మీనారాయణ కడియాల జనార్ధన్ 40 వేల రూపాయలు, ఐదో బహుమతి దక్కించుకున్న నక్షత్ర రెడ్డి ఎద్దులకు సురేంద్ర నాయుడు, సాయి కృష్ణ నాయుడు లు 20 వేల రూపాయలు, ఆరో బహుమతి దక్కించుకున్న పఠాన్ షారుక్ ఖాన్ ఎద్దులకు శ్రీ యోగ బాయిలర్స్ 12 వేల రూపాయలు, ఏడవ బహుమతి దక్కించు కున్న నాగ శివ శంకర్ ఎద్దులకు రిషికేశవరెడ్డి అందజేసిన పదివేల రూపాయలు గెలుపొందిన వారికి అందజేశారు అలాగే గెలుపొందని ప్రతి జతకు 5000 రూపాయలను అందజేశారు.

# కాంట్రాక్టర్ క్వాలిటీ కంట్రోల్ కుమ్మక్కు చోద్యం చూస్తున్న ఆర్ అండ్ బి అధికారులు



## ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ చీఫ్ గంగన్న, సెక్రెటరీ ఫణి రావు

ప్రజాభూమి పోరుమామిళ్ల :
పోరుమామిళ్లలో రోడ్డు వెడల్పు కారణంగా దిన దినంగా గడుపుతున్నా ప్రజలు. వ్యాపారస్తులు. ఎన్నిసార్లు పత్రికలో వార్తలు రాసిన రెండు మూడు రోజులు వర్కు స్పీడ్ గా చేస్తారు తర్వాత యధాతధం వాళ్లకు నచ్చిన చోట డ్రైనేజీ కాలువకు సైడు గోడలకు కడ్డీలు వేస్తారు కొన్నిచోట్ల అసలుకు వేయకుండానే కాలువ క్రింది భాగం కానీ రెండు పక్కల గోడలు గాని కడ్డీలు వేయకుండా నిర్మిస్తున్నారు. సరైన మందం కూడా వేయకుండా వాళ్ల పని వాళ్లు చేసుకుంటున్నారు. కనీసం ఈ డ్రైనేజీ కాలువలు ఎన్ని నెలలుంటాయి కూడా అర్థం కాకుండా పోతూ ఉంది కొన్నిచోట్ల షాపు వాళ్ళు డబ్బులు ఇవ్వకుంటే వాళ్ల డ్రైనేజీ అలాగే ఉంటుంది. వాళ్లకు తెలిసిన వాళ్ళ దగ్గర అయితే త్వరగా కంప్లీట్ చేస్తున్నారు. కాలువను వాళ్లకు తోచినట్టుగా వాళ్ల సమయాన్ని బట్టి నిర్మిస్తున్నారు .మరి క్వాలిటీ కంట్రోల్ వాళ్ళు కాంట్రాక్టర్ తో కుమ్మక్కై పోరుమామిళ్ల ఈ కాలువను నిర్మిస్తున్నారా . ఈ కాలువలు ఎప్పుడు పడిపోతాయి కూడా తెలియడం లేదు క్యూరింగ్ కూడా సరిగా చేయడం లేదు. షాపు యజమాలతో కుమ్మక్కై వెడల్పు కూడా కొన్నిచోట్ల తగ్గించి వేశారు. కాల్వ పక్కన మట్టి అలాగే వదిలేసి ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్నారు. ఈ అధికారులు కనీసం ఇప్పుడు నాలుగు సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటికి కూడా ఎప్పుడు తయారవుతుందో తెలియని దుస్థితి నెలకొంది. కనీసం ఇప్పుడైనా క్వాలిటీ కంట్రోల్ వాళ్ళు వచ్చి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడకుండా సరైన రీతిలో రోడ్డు నిర్మింపు చేస్తారని ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ చీఫ్ గంగన్న సెక్రటరీ ఫణి రావు. ప్రెస్ సెక్రటరీ ప్రవీణ్. పూజిత మల్లికార్జున్ రెడ్డి కోరుచున్నారు .కలెక్టర్ వెంటనే ఈ రోడ్డు తనిఖీ చేసి సంబంధిత అధికారుల పైన చర్యలు తీసుకోవాలని కోరడమైనది.

# విద్యార్థులు కష్టపడి చదివితే మంచి భవిష్యత్తు ఉంటుంది


## వైసిపి స్టేట్ డాక్టర్స్ వింగ్ సెక్రటరీ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి



ప్రజా మభూమి పోరుమామిళ్ల :
పోరుమామిళ్లలో సాయిరాం కాలేజీ లో ఫేర్వెల్ వేడుకల్లో పాల్గొన్న వైసిపి స్టేట్ డాక్టర్స్ వింగ్ సెక్రటరీ డాక్టర్ కళ్యాణ్, పోరుమామిళ్ల సబ్ ఇన్స్పెక్టర్ హనుమంతు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ కళ్యాణ్ మాట్లాడుతూ ఇంటర్మీడియట్ అనేది చాలా కీలకమైనది అని ఈ దశలో కస్టపడి చదివితే మంచి భవిష్యత్తు ఉంటుంది అన్నారు. పరీక్షటైంలో ఒత్తిడికి లోను కాకుండా ముందు నుండి ఒక ప్రణాళిక ద్వారా చదువుకోవాలన్నారు. మొబైల్ ఫోన్ ని అవసరం అయిన అంశాలకు వాడుకోవాలని చెడుకు ఉపయోగించ కూడదు అన్నారు. విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించేందుకు విదేశాలకు వెళ్లినా అక్కడే స్థిరపడకుండా తిరిగి స్వదేశమనకు వచ్చి సేవా చెయ్యాలి అన్నారు. అందరు కస్టపడి చదివి కళాశాలకు, తల్లి తండ్రులకు మంచి పేరు తీసుకొని రావాలని సూచించారు. అనంతరం జరిగిన సాంస్కృతిక కార్యక్రమలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో రంగసముద్రం ఎంపీటీసీ కల్వకూరి రమణ , ప్రిన్సిపాల్ సత్యనారాయణ, కరెస్పాండంట్ కేశవరెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ ప్రసాద్, అధ్యాపకులు పాల్గొన్నారు.

# ఘనంగా పోరుమామిళ్ల ఏఐటియుసి 7వ మండల మహాసభ

## ఏఐటీయూసీ కడప జిల్లా మహాసభలు జయప్రదం చేయాలి



ప్రజాభూమి పోరుమామిళ్ల :పోరుమామిళ్ల పట్టణంలో స్థానిక అంబేద్కర్ భవనం నందు ఏఐటీయూసీ మండల సమావేశం కేశవ అధ్యక్షతన జరిగినది. ముఖ్య అతిథులుగా ఏడవ మండల మహాసభ కు ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పిడుగు మస్తాన్, సిపిఐ మండల కార్యదర్శి రవికుమార్ హాజరై వారు మాట్లాడుతూ బీజేపీ, టిడిపి ప్రభుత్వంలు కార్మికులకు తీవ్ర అన్యాయం చేశారని, కార్మికులకు నాలుగు కోడ్ లు గా కుదించడం, వెట్టి చాకిరీకి, బానిసలుగా, కార్పొరేటర్ యజమానుల వద్ద ఉండే విధంగా నరేంద్ర మోడీ ప్రభుత్వం చేయడం అన్యాయమని, దానికి వత్తాసు పలుకుతున్న టిడిపి ప్రభుత్వానికి ఒక మంచి మెసేజ్ రూపంలో కడపలో జరిగే 12వ జిల్లా మహాసభలకు వేదిక కాబోతున్నది. అందుకోసం కార్మికులందరూ ఏకమై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న అన్యాయాలపై ప్రజలకు వివరించాలని వారు కోరారు. అనంతరం ఏడవ మండల మహాసభ సందర్భంగా నూతన అధ్యక్షునిగా పీరయ్యను, కార్యదర్శిగా మహమ్మద్ హుస్సేన్, సఫా ను , రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికవ్వడం జరిగింది . వీరితోపాటు మండల సహాయ కార్యదర్శిగా కోడూరు కేశవ, నరసింహులను, ఉపాధ్యక్షులుగా రేణుకమ్మ, విష్ణు నరసింహులను, తదితరులతో పాటు 21 మంది నూతన కమిటీగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి కోడూరు కేశవ, హమాలీ నాయకులు సుబ్బయ్య, గురప్ప, ఆటో నాయకులు సుధాకర్, సుబ్బు, బాబు, గురప్ప, పంచాయతీ నాయకులు ఆంథోనీ, గురయ్యా, మిడ్ డే మిల్స్ జిల్లా ఉపాధ్యక్షురాలు రేణుకమ్మ, గురమ్మ, షాహిదా, అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# గోతులు తీసి అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట



ప్రజాభూమి, సిద్దవటం: పెన్ననది పరివాహక ప్రాంతాలలో కొందరు ట్రాక్టర్ల ద్వారా ఇసుకను అక్రమంగా రవాణా చేస్తూ సొమ్ము చేసుకొంటున్నారని, ప్రజల ద్వారా ఫిర్యాదులు రావడంతో అక్రమ ఇసుక రవాణా జరుగుతున్న రహదారులలో జే సీ బి యంత్రాలతో గోతులు తీశామని తాసిల్దార్ తిరుమల బాబు తెలిపారు. మండల కేంద్రమైన సిద్ధవటం తాసిల్దార్ కార్యాలయంలో బుధవారం ఆయన మాట్లాడు తూ మండలంలోని దేగనుమండ్లపల్లి, ఉక్కాయిపల్లి, కడపాయపల్లి, లింగంపల్లి, సిద్ధవటం ప్రాంతాల్లోని పెన్నా నదిలోకి వెళ్లే రహదారిలో ట్రాక్టర్లు నదిలోకి వెళ్లకుండా గోతులు తీసి అడ్డుకట్ట వేసామని ఆయన అన్నారు. ఎవరైనా గోతలను పూడ్చి అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే అట్టివారిపై వాహనాలను సీజ్ చేసి, కేసులు నమోదు చేస్తామని తాసిల్దార్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో రజిని, తదితరులు పాల్గొన్నారు.

# రిషిక ప్రియ అంత్యక్రియల్లో పాల్గొన్న సుగవాసి ప్రసాద్ బాబు



ప్రజాభూమి, వీరబల్లి :
మదనపల్లిలో హత్యకు గురైన చిన్నారి రిషిక ప్రియ అంత్యక్రియలు బుధవారం ఆమె సొంత గ్రామమైన వీరబల్లి మండలం రాగిమానుదిన్నెపల్లెలో అత్యంత విషాదకర వాతావరణంలో జరిగాయి. ఈ అంత్యక్రియల్లో రాజంపేట పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు సుగవాసి ప్రసాద్ బాబు, రాజంపేట ఇంచార్జి జగన్మోహన్ రాజు పాల్గొని చిన్నారి భౌతిక కాయంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం చిన్నారి తండ్రి గోపినాథ్, ఇతర కుటుంబ సభ్యులను పరామర్శించి వారు పడుతున్న వేదనను చూసి చలించిపోయారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంతటి అమానుష ఘటన జరగడం అత్యంత బాధాకరమని. ఈ కష్టకాలంలో తెలుగుదేశం పార్టీ మరియు కూటమి ప్రభుత్వం రిషిక ప్రియ కుటుంబానికి పూర్తి అండగా ఉంటుంది. ప్రభుత్వం తరపున అన్ని విధాలా సహాయ సహకారాలు అందేలా మరియు వ్యక్తిగతంగా కృషి చేస్తానని ప్రసాద్ బాబు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సురేంద్ర రెడ్డి ,బాణుగోపాల్ రాజు స్థానిక టిడీపీ నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఘనంగా సీఎం రమేష్ నాయుడు జన్మదిన వేడుకలు- అనాధాశ్రమంలో అన్నదానం

## - ఆశ్రమ నిర్వాహకుడికి సత్కారం

## - బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్



ప్రజాభూమి, వేంపల్లె
అనకాపల్లి బీజేపీ ఎంపీ, రైల్వే స్థిర సంఘం ఛైర్మన్ సీఎం రమేష్ నాయుడు జన్మదినాన్ని పురస్కరించుకుని భారతీయ జనతా పార్టీ నాయకులు వేంపల్లెలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఆ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్ ఆధ్వర్యంలో స్థానిక రాజీవ్ నగర్ కాలనీలోని 'అమ్మ' అనాధాశ్రమంలో సేవా కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆశ్రమంలోని వృద్ధుల సమక్షంలో కేక్ కట్ చేసి, అనంతరం అన్నదానం నిర్వహించి పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో భాగంగా ఆశ్రమ నిర్వాహకుడు వెంకట సుబ్బయ్యను శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా గాలి హరిప్రసాద్ మాట్లాడుతూ, దాదాపు 28 సంవత్సరాలుగా అనాధులను అక్కున చేర్చుకుని నిస్వార్థ సేవలందిస్తున్న వెంకట సుబ్బయ్య సేవలు అభినందనీయమన్నారు. కుటుంబ ప్రేమాభిమానాలు కోల్పోయిన వృద్ధ అనాధలను ప్రతి ఒక్కరూ ఆదరించాలని, సేవాభావంతో ముందుకు వచ్చి వారికి అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షుడు దొంతు సుమన్, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబోయిన రవి యాదవ్, ఎస్సీ మోర్చా రాష్ట్ర నాయకుడు ముద్ది శివకృష్ణ, ఎస్టీ మోర్చా నాయకుడు రెడ్డి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# తవాస్మి ప్రయాణంలో మరో మైలురాయి

ప్రజాభూమి,పులివెందుల
తెలంగాణ రాజ్ భవన్లో గవర్నర్ శ్రీమాన్ జిష్ణు దేవ్ వర్మ తవాస్మి హిందీ సంచికను అధికారికంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం తవాస్మి ప్రయాణం లో ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలిచింది. ఈ సందర్భంగా తవాస్మి రచయిత శ్రీరామ చక్రధర్ మాట్లాడుతూ, గ్రంథాన్ని హిందీలోకి అనువదించిన శ్రీ స్వామి ఉరుక్రమానంద , భాషా సరళీకరణలో సహకరించిన వేముల మండలం వేల్పుల గ్రామాని కి చెందిన విశ్రాంత ప్రధానోపాధ్యాయురాలు శివ మునెమ్మ కృతజ్ఞతలు తెలిపారు. ఇంతటి బృహత్ గ్రంథాన్ని అద్భుతంగా డిజైన్ చేసి, ప్రింటింగ్ దశ వరకు తీసుకువచ్చిన తవాస్మి సభ్యులు శారద దీప్తి , జాహ్నవి రెడ్డి , అలాగే ఈ ఆవిష్కరణ విజయవంతం కావడానికి సహకరించిన శ్రీమతి రితిక చక్రవర్తి లకు కృతజ్ఞతలు తెలియజేశారు. గవర్నర్ తవాస్మిని నేటి యువతకు అత్యంత అవసరమైన విలువల ఆధారిత విద్యా కార్యక్రమం గా అభివర్ణించి, ఈ విలువలు దేశవ్యాప్తంగా పాఠశాల విద్యలో భాగం కావాలని తన ఆకాంక్షను వ్యక్తం చేశారు. ఈ ఆవిష్కరణతో తవాస్మి ఇప్పుడు ఇంగ్లీష్, తెలుగు, హిందీ, కన్నడ భాషల్లో అందుబా టులోకి వచ్చిందని, రామాయణంలోని శాశ్వత విలువలను భావితరాలకు చేరవేయాలనే తవాస్మి ప్రయత్నంలో ఇది ఒక గొప్ప ముందడుగు అని, రామాయణంలోని జీవన విలువలను ప్రతి విద్యార్థి కి, ప్రతి కుటుంబానికి, ప్రతి సమాజానికి చేరవేయా లనే ఈ యాత్రలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని తవాస్మి బృందం ఆకాంక్షించింది.



# చేనేత గర్జనను జయప్రదం చేయండి

ప్రజాభూమి ప్రతినిధి :నారాయణ వరం



తిరుపతి జిల్లా నారాయణవరం మండలం కేంద్రమైన నారాయణవరం గాంధీ మండపం వద్ద చేనేత గర్జన గోడపత్రిక మరియు కరపత్రాన్ని పంపిణీ చేయడం జరిగింది.చేనేత మగ్గాల దగ్గరకు వెళ్లి వారి కుటుంబాలను ఆహ్వానించడం జరిగింది. చేనేత కార్మిక యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కేవీ కుప్పయ్య శెట్టి మాట్లాడుతూ చేనేతల డిమాండ్ల సాధనకై జరిగే ఈ మహా ప్రదర్శన, సభకు చేనేత లందరూ రావాలని పిలుపునిచ్చారు. చేనేత కార్మిక యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చేనేత సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ కో కన్వీనర్ ఆకుల వాసు మాట్లాడుతూ జాతీయోద్యమంలో ప్రముఖ పాత్ర వహించి, యావత్ సమాజానికి వస్త్రాలంకరణ గావించి, సంస్కృతి, నాగరికతలకు ఎంతగానో దోహదపడిన, కళాత్మకమైన చేనేత వృత్తి, నేడు కష్టాల్లో కూరుకుపోయి వున్నది. కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరించిన చేనేత వ్యతిరేక, జౌళి పరిశ్రమ అనుకూల బడ్జెట్ వల్ల అన్యాయం జరుగుతుందని,చేనేత కు కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ రూ.200 కోట్లు, రాష్ట్ర బడ్జెట్ రూ.155 కోట్లు మాత్రమే కేటాయించింది. చేనేత నేడు అతిపెద్ద సంక్షోభంలో పడిపోయింది. నైపుణ్యం గల నేతన్నలు ఇతర అరకొర పనులు చేసుకుంటూ, కుటుంబాలను పోషించుకోవడం దుర్భరమైపోతోంది. ఆత్మహత్యలు, ఆకలి చావులు చేనేతన్నల వంతు అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. చేనేత కార్మిక యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ జాతీయ కార్యవర్గ సభ్యులు, పెనుమూరు మాజీ ఎంపీపీ జి షణ్ముగ వర్మ మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని చేనేత సంఘాలు డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రాల ద్వారా ప్రభుత్వాలకు విన్నవించుకున్నాయి. అలాగే విడివిడిగానూ, సమిష్టిగానూ, ఉద్యమాలు నిర్వహించాయి. అయినప్పటికీ, ప్రభుత్వాల వైఖరిలో ఎటువంటి మార్పు రాలేదు. ఇట్టి పరిస్థితుల్లో, చేనేతల న్యాయమైన డిమాండ్ల సాధనకై ఛలో మంగళగిరి! కావున ఈ కార్యక్రమానికి చేనేతలందరూ జయప్రదం చేయాలని కోరారు. చిత్తూరు జిల్లా చేనేత కార్మిక యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు చల్లా బాలాజీ కందల బాలాజీ మాట్లాడుతూ చిత్తూరు జిల్లాలో అన్ని గ్రామాల్లో ప్రచార కార్యక్రమాలు చేసామని, చేనేతల సమస్యల పరిష్కారం కోసం చేనేత గర్జన ను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నారాయణవరం మండల చేనేత నాయకులు తంగేళ్ల పెరుమాళ్, గ్రామ చేనేత కార్మికుల నాయకులు పాల్గొన్నారు

## కన్యక పరమేశ్వరి కోలాటం భక్తి బృందం

ప్రజాభూమి ప్రతినిధి :శ్రీకాళహస్తి టౌన్





ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీకాళహస్వేశ్వర దేవస్థానములో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో బుధవారం నాడు పార్వతి పరమేశ్వరులు కళ్యాణ ఉత్సాహం లో భాగంగా శ్రీకాళహస్తి దేవస్థానం లో ఆలయ ప్రాంగణంలో కన్యక పరమేశ్వరి కోలాటం బృందం భక్తి భావంతొ ఉట్టిపడేలా భక్తి పాటలతో నృత్యం చేస్తూ భక్తులను అలరింపు చేశారు. ఈ విధంగా వాళ్ళు మాట్లాడుతూ మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదిదంప తులైన పార్వతీ పరమేశ్వరులు కోసం చేయడం చాలా ఆనందంగా ఉందని భక్తి బృందం తెలియజేశారు ఈ కార్యక్రమంలో కన్యక పరమేశ్వరి కోలాటం గ్రూప్ లీడర్ ఎల్ వి స్వర్ణలత. గ్రూప్ మెంబర్స్ సువర్ణ లక్ష్మి. జయలక్ష్మి. వాసవి.నీలిమ.దివ్య. శ్రీదేవి. సుజాత. కుసుమ. సుదర్శని. తదితరులు పాల్గొన్నారు

## బ్రహ్మోత్సవాల్లో స్కౌట్స్ అండ్ గైడ్స్ సేవలు ప్రశంసనీయం

### శ్రీకాళహస్తీశ్వరాలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్

ప్రజాభూమి ప్రతినిధి :శ్రీకాళహస్తి టౌన్



శ్రీకాళహస్తి: ప్రముఖ వాయులింగ క్షేత్రమైన శ్రీకాళహస్తీశ్వరాలయంలో జరుగుతున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు విచ్చేసిన భక్తులకు భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ కి చెందిన 220 మంది రోవర్లు, రేంజర్లు, స్కౌట్స్, గైడ్స్ సేవలందించారు.



శివరాత్రి రోజున ఆలయంలోని క్యూ లైన్లలో భక్తులకు తగునీరు, మజ్జిగ, బిస్కెట్లు అందించి, రద్దీని క్రమబద్ధీకరించేందుకు సహకరించారు. అలాగే స్వామి, అమ్మవార్ల రధోత్సవం, తెప్పోత్సవం, కళ్యానోత్సవాలలో కూడా తమ వంతు సేవలందించారు.ఈ సందర్భంగా కళ్యానోత్సవంలో పాల్గొన్న రేంజర్లు, రోవర్లు, స్కౌట్స్, గైడ్లను శ్రీకాళహస్తీశ్వరాలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్ కలసి మాట్లాడారు. శివరాత్రి బ్రహ్మోత్సవాలకు తరలివచ్చిన వేలాది మంది భక్తులకు విశేషమైన సేవలు అందించారని ప్రశంసించారు. ఈ కార్యక్రమం జిల్లా కార్యాలయ కమీషనర్ టి. రమేష్ బాబు పర్యవేక్షణలో ఇంచార్జి కార్యదర్శి విజయకుమార్, స్కౌట్ మాస్టర్లు మహేంద్ర, అజారుద్దీన్, విద్యాసాగర్, సుబ్రహ్మణ్యం, ధనుష్, మణికంఠ, గైడ్ కెప్టెన్లు, జ్యోతిర్మయి, సరిత, నిర్మల, రేంజర్, రోవర్ లీడర్లు తదితరులు పాల్గొన్నారు

## నూతన తెదేపా కార్యాలయ పనులను పరిశీలించిన తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి..!

ప్రజా భూమి ప్రతినిధి చంద్రగిరి:(తిరుపతి)



తిరుపతి నగర శివార్లలో నూతనంగా నిర్మించ తలపెట్టిన తెలుగుదేశం పార్టీ కార్యాలయ భూమి పూజ పనులను తుడా చైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కార్యకర్తల ఆత్మగౌరవానికి ప్రతీకగా ఈ నూతన కార్యాలయంనిర్మిస్తున్నట్లు ఆయన తెలిపారు. టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, లోకేష్ మార్గదర్శకత్వంలో కార్యకర్తలకు సకల సౌకర్యాలు ఉండేలా ఈ భవనాన్ని తీర్చి దిద్దుతున్నామన్నారు.భవిష్యత్తులో పార్టీ కార్యక్రమాలకు, ప్రజా సమస్యల పరిష్కార వేదికగా ఈ కార్యాలయం కేంద్ర బిందువు కానుంది,అత్యాధునిక వసతులతో, అందరికీ అందుబాటులో ఉండేలా ఈ భవనం రూపుదిద్దుకోనుంది. వేదిక ఏర్పాటు, తాగునీరు మరియు ఇతర మౌలిక వసతులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని నాయకులను, కార్యకర్తలను, నిర్మాణ సంస్థ ప్రతినిధులకు తెలిపారు.

## ఉపాధి హామీ కూలీలకు కొలతలుకు అతీతంగా వేతనం ఇవ్వాలి : సిపిఐ

ప్రజా భూమి ప్రతినిధి :శ్రీకాళహస్తి రూరల్



శ్రీకాళహస్తి మండలం ముచ్చువోలు గ్రామ పంచాయతీలో జరుగుతున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులను ఈరోజు సిపిఐ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి మించల శివకుమార్ పాల్గొని మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో యువకులు మహిళలు ఇతర ప్రాంతాల కు వలస వెళ్లకుండా నివారించడానికి ఎర్రజెండాల పోరాట ఫలితంగా సాధించుకున్న చట్టాన్ని ఉపాధి కూలీలు కాపాడుకోవాల్సిన బాధ్యత మరింత ఉందన్నారు ఉపాధి హామీ పని జరిగే చోట త్రాగునీరు



మజ్జిగ మెడికల్ కిట్టు టెంట్లో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు వేసవికాలం ఆరంభం కావడంతో ఎండలు విపరీతంగా ఉండటంతో కూలీలు కు అదనంగా వేతనాలు మంజూరు చేయాలని కోరారు అదేవిధంగా కూలీలకు పనిముట్లు కల్పించి గత 15 సంవత్సరాలు జరుగుతున్న ఈనాటికీ పరికరాలు కూలీలకు అందించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని మండిపడ్డారు మరియు జాబు కార్డులకు అతీతంగా పని కల్పించాలని 200 రోజులు పని దినాలు కల్పించి రోజుకు 600 రూపాయలు అందేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకొని ఉపాధి హామీ కూలీలను కాపాడుకోవాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వం పై ఉందని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ కిరణ్ సువర్ణ సుధా కుమారి గిరిజ సుభాషిని మాధవి ఉష భూలోకం నారాయణ విజయ తదితరులు ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు

# నిరుపేద వధూవరులకు అండగా 'జగన్ చారిటబుల్ ట్రస్ట్'

- ఉచితంగా 48 మంది నిరుపేద నూతన వధూవరులకు బంగారు తాళిబొట్ల పంపిణీ
- ముఖ్యఅతిథిగా పాల్గొని బంగారు తాళిబొట్లు పంపిణీ చేసిన తిరుపతి ఎంపీ



ప్రజాభూమి ప్రతినిధి :శ్రీకాళహస్తి టౌన్



మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవార్ల కళ్యాణోత్సవం సందర్భంగా గత 20 ఏళ్లుగా కొనసాగిస్తున్న సంప్రదాయాన్ని మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి కొనసాగించారు. జగన్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా నిరుపేద నూతన వధూవరులకు ఆర్థిక చేయూతను అందించారు. ప్రతి ఏటా లాగే ఈ ఏడాది కూడా స్వామివారి కళ్యాణం సందర్భంగా బియ్యపు మధుసూదన్ రెడ్డి దంపతులు కాబోయే 48 మంది నూతన వధూవరులకు ఉచితంగా బంగారు తాళిబొట్లు,నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీ మద్దెల గురుమూర్తి గారు పాల్గొని నూతన వధూవరులకు బంగారు తాళిబొట్లు పంపిణీ చేశారు. గత రెండు దశాబ్దాలుగా నిరుపేద కుటుంబాల్లో పెళ్లి వేడుకలకు అండగా నిలవడం ఈ ట్రస్ట్ యొక్క ముఖ్య ఉద్దేశమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఉన్నం వాసుదేవ నాయుడు (ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి), శ్రీకాళహస్తి మండల అధ్యక్షుడు చెవిరెడ్డి మధుసూదన్ రెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి షేక్ సిరాజ్ భాష, నియోజకవర్గ మైనార్టీ సెల్ ప్రెసిడెంట్ పఠాన్ ఫరీద్,కంట ఉదయ్ కుమార్,శ్రీవారి సురేష్,మున్నా రాయల్,బుల్లెట్ జయ శ్యామ్ రాయల్,కొల్లూరు హరి నాయుడు,ఫజల్,రామచంద్ర రెడ్డి,లీల,జూమ్లేష,పెరుమాళ్ చౌదరి,కంచి గురవయ్య, అడ్వకేట్ శేఖర్,లక్ష్మీపతి, కాణిపాకం సురేష్, కుమారు, జిలాని, లక్కమనేని కృష్ణ, ప్రెస్ శేఖర్, బాలిశెట్టి శేఖర్, యోగ యాదవ్, ఆర్ట్ మని, పాలమంగళము రవి, జీవీకే రెడ్డి, జై కృష్ణ, మనీ, వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ స్థాయికి వ్యవసాయ సాంకేతికలు చేరాలి

### ఆచార్య ఎన్.జి.రంగా విశ్వవిద్యాలయంలో రైతులకు ఉపయోగపడే సాంకేతికతలు పరిశీలించిన ఎంపీ గురుమూర్తి

ప్రజా భూమి ప్రతినిధి : తిరుపతి



తిరుపతి లోని ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంను తిరుపతి లోక్‌సభ సభ్యులు మద్దిల గురుమూర్తి సందర్శించారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయంలో జరుగుతున్న వివిధ వ్యవసాయ పరిశోధనలు, కొత్త సాంకేతిక పరిజ్ఞానాల అభివృద్ధి, రైతులకు అందిస్తున్న శిక్షణ కార్యక్రమాలపై అధికారులు మరియు శాస్త్రవేత్తలు ఎంపీకి సమగ్రంగా వివరించారు. ముఖ్యంగా ఆర్గానిక్ ఫార్మింగ్‌కు ఉపయోగపడే బయో పెస్టిసైడ్స్ అభివృద్ధి, వాటి తయారీ విధానం, పంటలపై వాటి ప్రభావం, ఖర్చు తగ్గింపు మరియు పర్యావరణ పరిరక్షణలో వాటి పాత్ర గురించి విశదీకరించారు. రసాయన ఎరువులు, కీటకనాశక మందుల వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలను తగ్గించడంలో ఈ బయో పెస్టిసైడ్స్ కీలక పాత్ర పోషిస్తున్నాయని శాస్త్రవేత్తలు తెలిపారు. సహజసిద్ధమైన సూక్ష్మజీవులు మరియు వృక్షసారం ఆధారంగా తయారయ్యే ఈ ఉత్పత్తులు మట్టిసారాన్ని కాపాడుతూ, రైతులకు ఆరోగ్యకరమైన మరియు నిలకడైన వ్యవసాయ పద్ధతిని అందిస్తున్నాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ గురుమూర్తి మాట్లాడుతూ, స్థిరమైన వ్యవసాయ అభివృద్ధి కోసం పరిశోధనా సంస్థలు అభివృద్ధి చేస్తున్న సాంకేతికతలను గ్రామస్థాయికి చేరవేయడం అత్యంత అవసరమని అన్నారు. రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, బయో పెస్టిసైడ్స్ వినియోగాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని సూచించారు. ప్రభుత్వం మరియు విశ్వవిద్యాలయం సమన్వయంతో రైతులకు మద్దతు అందిస్తే ఆర్గానిక్ వ్యవసాయం విస్తృతంగా ప్రాచుర్యం పొందుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.

## వినూత్నం..సృజనాత్మక మేళవింపు 'వర్లీ ఆర్ట్'

### తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ గ్రహీతలు డాక్టర్ వరలక్ష్మి, దీపిక

ప్రజా భూమి ప్రతినిధి :శ్రీకాళహస్తి టౌన్

వినూత్నం.. సృజనాత్మకత మేళవింపే 'వర్లీ ఆర్ట్' అని తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ గ్రహీతలు డాక్టర్ వరలక్ష్మి, కుమారి సాయి దీపిక అన్నారు. గివింగ్ హాండ్స్ ఫౌండేషన్ వృద్ధాశ్రమ(శ్రీకాళహస్తి) వ్యవస్థాపకులైన వీరిరువురికి వర్లి చిత్రకళ ద్వారా రామాయణాన్ని వినూత్న పద్ధతుల్లో చిత్రీకరించినందుకు గాను తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ లో చోటు దక్కడంపై బుధవారం స్థానిక ప్రెస్ క్లబ్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. గిరిజన తెగలో అరుదుగా కనిపించే వర్లి ఆర్ట్ ద్వారా అతి సులువుగా విద్యా బోధన చేయొచ్చని వివరించారు. 9, 10వ తరగతులు చదివే విద్యార్థులకు వారి పాఠ్యాంశాల్లోని సంపూర్ణ రామాయణాన్ని మొత్తం 20 నిమిషాల్లో రివిజన్ చేసే విధంగా వర్లీ చిత్రకళ దోహదపడుతుందని తెలిపారు. అతి సులువైన త్రిభుజాలు వృత్తాలు, గీతలు ద్వారా పురాణ ఇతిహాసాలను పరిచయం చేస్తూ విలువలతో కూడిన విద్యను వినూత్న రీతిలో విద్యార్థులకు అందించే విధంగా తాము త్వరలో వంద స్కూళ్లలో కార్యాచరణ చేపట్టనున్నామని తెలియజేశారు. ఈ వర్లి చిత్రలేఖనం ద్వారా 20 నిమిషాలలో విద్యార్థులకు చిత్రలేఖనంలో ఆసక్తితో పాటు రామాయణంలోని నీతిని తెలుసుకునే విధంగా అవగాహనా సదస్సులు నిర్వహించనున్నామని పేర్కొన్నారు. తొట్ట తొలిగా తాము తీసుకొచ్చిన పరిశోధనాత్మక వర్లీ ఆర్ట్ ను నూతన జాతీయ విద్యా విధానంలో సైతం ప్రవేశ పెట్టేందుకు సన్నాహాలు జరుగుతున్నట్లు వివరించారు. వృత్తి నైపుణ్య విద్యగా కూడా వర్లి ఆర్ట్ దోహదపడుతుందని చెప్పారు. గివింగ్ హ్యాండ్ ఫౌండేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## జనసైనికులారా వీర మహిళా సిద్ధం కండీ జనసేన థామస్

ప్రజాభూమి ప్రతినిధి కేవీబీపురం






జన సైనికుల కుటుంబ ఆర్థిక భద్రత కు, సేవల గుర్తింపు కు ఉద్యమి, సాధక్, ప్రధాత గా ఫిబ్రవరి28 నా జనసేన క్రియాశీలక సభ్యత్వ నమోదు,విరివిగా నమోదు చేయవలెను అని మండల కేంద్రంలోని కేవీబీపురం మండల జనసేన పార్టీ అధ్యక్షులు వి థామస్ తెలియజేస్తూ ఈ సందర్భంగా మాట్లాడుతూ "ఉద్యమి" పార్టీ భావజాలాన్ని లోతుగా అర్ధం చేసుకుని, సిద్ధాంతాలకు అనుగుణంగా పని చేసేందుకు ముందుకొచ్చి పార్టీ సభ్యత్వం తీసుకునేవారు. "సాధక్" పార్టీ పోరాటానికి మరింత బలాన్ని చేకూర్చేలా కొత్తవారిని ప్రభావితం చేస్తూ, నవతరంలో ప్రేరణ కలిగించి పార్టీలోకి ఆహ్వానిస్తూ, సభ్యత్వాలు చేయించేవారు. "ప్రధాత" పార్టీకి పరోక్షంగా ఆర్థిక, సాంకేతిక లేదా మేధోపరమైన సహకారం అందిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేసేవారు,జనసైనికులకు,విరమహిళకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో సతీష్,విజయకుమార్,రాజేష్, విజయ్,సందీప్,హరీస్, సింసన్,విక్రమ్,జయచంద్ర,నరేష్,కిరణ్, విరమహిళలు సుజీవన,అమ్ములు పాల్గొన్నారు

## మంచి సత్ఫలితాలు ఇస్తున్న మన గ్రోమోర్ భూ ఔషద్

### అవసరం సురేష్ రెడ్డి తిరుపతి పార్లమెంటు యువత అధికార ప్రతినిధి


ప్రజాభూమి ప్రతినిధి కేవీబీపురం




కెవిబి పుర మండలంలో రైతులకు అందుబాటులో ఉన్నమన గ్రోమోర్ సమస్త ద్వారా ఏర్పాటు చేసిన మన గ్రోమోర్ రైతు సంబరాలు కార్యక్రమంలో రైతు అవసరం సురేష్ రెడ్డి మాట్లాడుతూ గ్రోమోర్ లో పనిచేస్తున్న సిబ్బంది రైతులకు అందుబాటులో ఉంటూ నేరుగా పొలం అందుకే విచ్చేసి పొలంలో ఉన్న పరిస్థితిని చూసి ఏ మందు కొట్టాలి ఎ ఎరువు వేస్తే బాగుంటుందని సిబ్బంది నేరుగా వచ్చి చూసి రైతులకు సలహాలు సూచనలు ఇస్తున్నారు అదేవిధంగా యూరియా లేని సమయంలో కూడా రైతులకు కావలసిన యూరియాని అందించి ఏ పంటకి ఏ మందు కొట్టాలి ఏ ఎరువు వేయాలి కావాల్సిన మోతాదని రైతులకు తెలిపి రైతుకి మంచి దిగుబాటు ఇచ్చేదానికి సహకరిస్తున్న గ్రోమోర్ సిబ్బంది కాటయ్య కి సుధ రాజా బాబుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ కాటయ్య కి రైతు లు చిన్న సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో రైతు లు నంది కేశవులు నాయుడు బాబు శెట్టి శాస్తి రాజు వెంకటముని రెడ్డి షణ్ముగం దేవరాజు దుర్వాసులు గురుస్వామి మునస్వామి రమేష్ మండల రైతు లు పాల్గొన్నారు.

## బిజెపి జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శిగా విరూపాక్షినవీన్ కుమార్ రెడ్డి..!

ప్రజా భూమి ప్రతినిధి ,చంద్రగిరి:



బిజెపి తిరుపతి జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శిగా చంద్రగిరి కి చెందిన విరూపాక్షి నవీన్ కుమార్ రెడ్డిని బిజెపితిరుపతిజిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు కే.నాగరాజు బుధవారం నియమించారు.ఈ మేరకు ఆయనకు ఉత్తర్వులు అందజేశారు.ఈ సందర్భంగా నవీన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ నాపై నమ్మకంతో, నాకు బాధ్యతను ఇచ్చిన, ఇప్పించినటువంటి మన బిజెపి నాయకులు బిజెపి జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్ ,కె.నాగరాజు,రాష్ట్ర నాయకులు దయాకర్ రెడ్డి,కోలా ఆనంద్,భాను ప్రకాష్ రెడ్డితోపాటుకూటమి నాయకులుమరియుబిజెపి జిల్లా నాయకులకుపేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలుపేద ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లితనవంతు బాధ్యతగా , బిజెపి పార్టీ బలోపేతానికి, బిజెపి నాయకులు అందరితో కలిసి కృషిచేస్తానని తెలిపారు.

# “ప్రభుత్వ భూములపై అక్రమాలు ఆగాలి - 7 రోజుల్లో విచారణ లేకపోతే భారీ ప్రజా ఉద్యమం”

### -- నియోజకవర్గ కార్యదర్శి జనమాల గురవయ్య సిపిఐ హెచ్చరిక

ప్రజాభూమి ప్రతినిధి :ఏర్పేడు



తిరుపతి జిల్లా ఏర్పేడు మండలం వికృతమాల గ్రామపంచాయతీ పరిధిలోని సర్వే నెం. 444 ప్రభుత్వ/డీకేటీ భూములపై జరుగుతున్న అనుమానాస్పద పరిణామాలు ప్రజల్లో తీవ్ర ఆందోళన రేపుతున్నాయి.ఈరోజు ఏర్పేడు మండలం, వికృతమాల పంచాయితీ పరిధిలో జరుగుతున్న వెంచర్లపై విచారణ జరిపించాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో రెవెన్యూ అధికారులకు వినతి పత్రాన్ని అందించడం జరిగింది.అనంతరం వారు మాట్లాడుతూ 22–ఏ జాబితా మార్పులు, అనుమానాస్పద రిజిస్ట్రేషన్లు,చెరువు కట్ట ప్రాంత భూసమతలీకరణ ఈ చర్యలు చట్టబద్ధమా? లేక ప్రజా ఆస్తులపై అక్రమ దాడా? అన్న ప్రశ్నలకు తక్షణమే సమాధానం ఇవ్వాలని అధికారులను సిపిఐ డిమాండ్ చేసింది. అసైన్డ్ ల్యాండ్స్ (ప్రోహిబిషన్ అఫ్ ట్రాన్స్ఫర్స్) యాక్ట్, 1977 ప్రకారం డీకేటీ భూముల బదిలీలు చెల్లవు. రిజిస్ట్రేషన్ యాక్ట్, 1908 లోని సెక్షన్ 22–ఎ ప్రకారం ప్రభుత్వ భూముల రిజిస్ట్రేషన్ నిషేధితమైనదన్నారు. 7 రోజుల్లోగా పూర్తి స్థాయి విచారణ ప్రారంభించి ప్రజలకు నివేదిక ఇవ్వాలని లేని పక్షంలో కలెక్టరేట్ ముట్టడి, గ్రామస్థాయి భారీ నిరసనలు, రాష్ట్రవ్యాప్త ఆందోళన కార్యక్రమాలు,మరియు ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్) రూపంలో హై కోర్ట్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ ను ఆశ్రయించడం జరుగుతుందని తెలియజేశారు. “ప్రభుత్వ భూములు కొందరి సొత్తు కావు -- అవి ప్రజల ఆస్తి. పేదల హక్కులపై ఎవరైనా చేయి వేస్తే చట్టపరంగా, ప్రజా పోరాటంతో ఎదుర్కొంటాం” అని సిపిఐ నియోజకవర్గ సెక్రటరీ జనమాల గురవయ్య హెచ్చరించారు. గ్రామ ప్రజలు భయపడవద్దని, సమాచారం ఉంటే ముందుకు రావాలని, ప్రజా హక్కుల పరిరక్షణ కోసం సిపిఐ ముందుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు వైయస్ మనీ, సర్దార్ శివకుమార్, చారులత, జనార్ధన్, మురళి తదితరులు పాల్గొన్నారు

# మండల విద్యాశాఖ అధికారులు బాధ్యతగా పనిచేయాలి

- ప్రతి ప్రభుత్వ పాఠశాలలలో ఆర్ఓ ప్లాంట్ ఏర్పాటుకు 10 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేయడం జరుగుతుంది అందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలి
- రాబోయే పదోతరగతి పరీక్ష ఫలితాలలో మంచి ఫలితాలు రావాలి
- మండల విద్యాశాఖ అధికారులు, మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రతిరోజు పాఠశాల పురోగతిపై సమీక్ష సమావేశాలు నిర్వహించాలి - నిధులను మార్చిలోపులో ఖర్చు పెట్టాలి- జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

ప్రజాభూమి ప్రతినిధి,చిత్తూరు:



ప్రతి ప్రభుత్వ పాఠశాలలలో ఆర్ఓ ప్లాంట్ ఏర్పాటుకు 10 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేయడం జరుగుతుంది అందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలి అని జిల్లా కలెక్టర్ సమిత్ కుమార్ జిల్లా విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ లోని నాగార్జున ఐఏఎస్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి జిల్లా విద్యాశాఖ అధికారులతో పదవ తరగతి విద్యార్థులకు వందరోజుల ప్రణాళికపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఇఓ బాబు రాజేంద్రప్రసాద్, సర్వ శిక్ష అభియాన్ పిడి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూజిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల విద్యా ప్రమాణాలను మెరుగుపర్చేందుకు కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. విద్యార్థులకు ఒకే సామాజిక--ఆర్థిక నేపథ్యం, ఒకే పాఠ్యసామగ్రి, ఒకే బోధనా విధానాలు ఉన్నప్పటికీ ఫలితాల్లో తేడాలు కనిపిస్తే దానికి ప్రధాన బాధ్యత హెడ్‌మాస్టర్లు మరియు ఉపాధ్యాయులదేనని తెలిపారు.పనితీరు లేని హెడ్‌మాస్టర్లను అవసరమైతే మార్చేందుకు వెనుకాడబోమని, ఈ విషయంలో ప్రజలు, తల్లిదండ్రులు, సమాజం మద్దతుతోనే నిర్ణయాలు తీసుకుంటామని అన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా పదవ తరగతి ఫలితాలు తగ్గిన పాఠశాలలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని మండల విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. జిల్లా విద్యాశాఖ అధికారి క్షేత్రస్థాయిలో పర్యటించి, స్థానిక ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులతో సమావేశాలు నిర్వహించాలని సూచించారు.పాఠశాలల్లో క్రమశిక్షణ అత్యంత కీలకమని, క్రమశిక్షణ లోపిస్తే మొత్తం వ్యవస్థ వైఫల్యంగా మారుతుందని కలెక్టర్ హెచ్చరించారు. పనితీరు బలహీనంగా ఉన్న సుమారు 25 నుంచి 30 శాతం పాఠశాలలను ప్రత్యేకంగా గుర్తించి, నిరంతర పర్యవేక్షణ చేపడతామని తెలిపారు. ప్రజాహితాన్ని దృష్టిలో ఉంచుకొని బాధ్యతారహిత సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు.అధిక గైర్హాజరు ఉన్న పాఠశాలలపై ప్రత్యేక సమీక్ష నిర్వహిస్తామని, మండల స్థాయి అధికారులు---ఎంపీడీవోలు, ఎమ్మార్వోలు, ఇతర శాఖల అధికారులు---పాఠశాలలను సందర్శించి బోధన, హాజరు, ఫలితాలను పరిశీలించాలని ఆదేశించారు. అద్భుత ఫలితాలు ఆశించడం లేదని, కానీ కనీసం 5 నుంచి 10 శాతం మెరుగుదల తప్పనిసరిగా ఉండాలని స్పష్టం చేశారు. పాఠశాలలో ఎలాంటి పంచాయతీలు ఉండకూడదని తెలిపారు విద్యార్థుల బంగారు భవిష్యత్తులను తీర్చిదిద్ద వలసిన బాధ్యత ఎంఈఓ లు, ఆయా పాఠశాల హెడ్మాస్టర్లు పైన ఉన్నదని తెలిపారు వీవశీ ప్రతి బుధవారం, శుక్రవారం పాఠశాలను సందర్శించి, విద్యార్థుల ఆరోగ్య విషయాలపై, వివిధ సబ్జెక్టులలో వెనకబడిన జ, డి గ్రేడ్ విద్యార్థులను పురోగతిలో ఉండే విధంగా పాఠశాల హెడ్మాస్టర్ తో చర్చించి మంచి ఫలితాలు సాధించే విధంగా మీరు కృషి చేయాలని ఆదేశించారు, తొమ్మిదో తరగతి నుంచి విద్యార్థులకు సైన్సు, గణితం, ఆంగ్లం, హిందీ భాషలపై ప్రత్యేక శిక్షణ ఇప్పించవలసిందిగా ఆదేశించారు. జిల్లాలోౕామీ=× పథకం అమలులో భాగంగా అన్ని పాఠశాలలో మౌలిక వసతులు కల్పన కొరకు మార్చి 31వ తేదీ లోపు పూర్తిచేయాలని ఆదేశించారు. ప్రతి పాఠశాలలో విద్యార్థులకు ఆర్ ఓ ప్లాంట్ ద్వారా నాణ్యమైన నీరును అందించాలని ఆదేశించారు. అందుకు అవసరమైన పది లక్షల రూపాయలు నిధులు మంజూరు చేస్తానని. ఏ పాఠశాలలో నిరుపయోగంగా ఆర్ ఓ ఆర్ ప్లాంట్ సంబంధించి ఎంత అవసరమో నివేదికలు అందజేసినచో నిధులు మంజూరు చేస్తానని తెలిపారు. సంబతిది ఎంఈఓ లు హెడ్మాస్టర్లు ప్రధాన బాధ్యత వహించాలని ఆదేశించారు. విద్యార్థులను ఒత్తిడి గురి చేయకుండా బాధ్యతగా పనిచేయాలని తెలిపారు, ప్రతి ఒక్క టీచరు పదో తరగతి విద్యార్థులను దత్తత తీసుకొని వారిని పరీక్షలలో మంచి ఫలితాలు వచ్చే విధంగా కృషి చేయాలని ఆదేశించారు, తవణంపల్లి , వీకోట, బంగారు పాల్యం, నగిరి, యాదమర్రి, ఎస్ఆర్ పురం, జీడి నెల్లూరు , చిత్తూరు మున్సిపాలిటీ, రామ కుప్పం, వీజూా ల పనితీరును సమీక్షించారు, పాఠశాలలో మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని వీజూా లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ మండలాల విద్యాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు

# దాసుకుప్పం బైపాస్ రోడ్డు నిర్మాణం కోసం ఎమ్మెల్యే పట్టు

- సత్యవేడు సీహెచ్ సీకి డయాలసిస్ కేంద్రం, మత్తు డాక్టర్‌ను నియమించాలి
- ఏపీ అసెంబ్లీలో గళం విప్పిన ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

ప్రజాభూమి ప్రతినిధి : సత్యవేడు



సత్యవేడు నియోజకవర్గంలో చిరకాలంగా నోచుకొని దాసుకుప్పం బైపాస్ రోడ్డు నిర్మాణం కోసం ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ఏపీ అసెంబ్లీ లో బుధవారం పట్టుబట్టారు.అసెంబ్లీ సమావేశంలో బుధవారం తనకు అవకాశం కల్పించిన స్పీకర్ కు ఎమ్మెల్యే ఆదిమూలం ధన్యాదములు తెలుపుతూ.. ఎమ్మెల్యే ప్రసంగం ఆయన మాటల్లోనే..ఊత్తుకోట తమిళనాడు అధ్యక్షా.. సత్యవేడు నియోజకవర్గంలో 79 సంవత్సరాలుగా ఇప్పటికీ ఆ రెండున్నర కిలోమీటర్లు రోడ్డు వేసుకోలేక పోతున్నాము అధ్యక్షా..2001 ఉమ్మడి ఆంధ్ర రాష్ట్ర మన ముఖ్యమంత్రి ఈ (దాసుకుప్పం బైపాస్) రోడ్డును మంజూరు చేశారు. మన బండ్లు (సత్యవేడు) పోవాలన్నా.. నేను పోవాలన్నా కూడా తమిళనాడు పైనే పోవాలి. ఆవైపే అపోలో కంపెనీ, శ్రీసిటీ లోని సుమారు 300 ఫ్యాక్టరీలు ఉన్నాయి. ఈ ఫ్యాక్టరీలకు పోవాలన్నా ఈ దారిలోనే పోవాలి. కనీసం 1.5 కిలో మీటర్ల తమిళనాడులో పోవడం వల్ల చెక్ పోస్టులు పెట్టీ మన బండ్లు, ఆటోలన్నీ ఆపేస్తున్నారు. ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఈ సమస్యపై ప్రజలందరూ మమ్మల్ని ప్రశ్నిస్తున్నారు. దీనిపై ప్రభుత్వం రూ.26 కోట్లు మంజూరు చేసింది. ఈ విషయాన్ని ఆర్ అండ్ బి మంత్రి, ముఖ్యమంత్రికి, తమరికి(స్పీకర్) కూడా చెప్పాను. రూ.26 కోట్ల లో రూ.6 కోట్లు ల్యాండ్ అక్విజషన్ కు రూ.20 కోట్లు రోడ్డు నిర్మాణానికి. ఈ రోడ్డు నిర్మాణానికి 4 రోజులు పాటు దగ్గరుండి సర్వే చేయించాను. ఆర్ అండ్ బి ఇంజనీరింగ్ అధికారులు చిన్న పొరబాటు చేసి 150 అడుగులు విస్తీర్ణం కు సర్వే చేశారు. రోడ్డు నిర్మాణానికి 100 సరిపోతుందని అలైన్మెంట్ మార్చి మళ్లీ ప్రభుత్వానికి పంపించాం. ఇక్కడే మంత్రి కూడా ఉన్నారు.. గతంలో ముఖ్యమంత్రి కి కూడా ఈ ప్రతిపాదనను ఇచ్చాను. ఈ కాపీలన్నీ తమరికి(స్పీకర్) కూడా అందిస్తున్నాను. మనం చాలా రోడ్లు వేశాం.. గుంతలు పూడ్చాం.. ఇప్పుడు కూడా బడ్జెట్ లో రూ.9856 కోట్లు రోడ్లు నిర్మాణానికి కేటాయించాం. ఈ రోడ్డు(దాసుకుప్పం బైపాస్) చాలా ఇంపార్టెంట్.. తమిళనాడు బార్డర్ కు వెళ్లకుండా మన భూమిలో వెళ్లడానికి ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఉండేలా ఈ రోడ్డు నిర్మాణం చేపట్టాలి అధ్యక్ష.. వెంటనే స్పందించిన గౌరవ స్పీకర్ రఘురామకృష్ణరాజు ఈ రోడ్డు సమస్యను ‘మంత్రి కూడా నోట్ చేసుకున్నారు’ అని చెప్పడం గమనార్హం. అలాగే సత్యవేడు లో సీ హెచ్ సీ హాస్పిటల్ ఉంది. అక్కడ ఉన్న శ్రీసిటీ లో చాలా కంపెనీలు.. అందులో చాలామంది ఉద్యోగులు.. కార్మికులు పనిచేస్తున్నారు.ఎన్ని ప్రైవేటు హాస్పిటల్ లు ఉన్నా డయాలసిస్ సెంటర్ లేక పోవడం వల్ల 100 కిలో మీటర్లు దూరం ఉన్న మద్రాసు, తిరుపతి పట్టణాలకు వెళ్లాల్సి వస్తుంది. కాబట్టి సత్యవేడులో డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయాలి. ఇక సత్యవేడు లో సీ హెచ్ సీ ఉన్నా మత్తు (అనస్థీషియా) డాక్టర్ లేదు. హఠాత్తుగా ఆక్సిడెంట్ జరిగితే పేషంట్ కు మత్తు ఇంజక్షన్ ఇచ్చే డాక్టర్ లేకపోతే ఎంత పెద్ద డాక్టర్ అయినా వైద్యం చేయలేడు. కాబట్టి మత్తు (అనస్థీషియా) డాక్టర్ ను, డయాలసిస్ సెంటర్ ను సత్యవేడు సీ హెచ్ సీ కి మంజూరు చేయాలని కోరారు


# పీజీఆర్ఎస్ అర్జీపై నిర్లక్ష్యం- సరిహద్దులు చూపలేని సర్వే వ్యవస్థ

### మూడు నెలలుగా బాధితుడి పీజీఆర్ఎస్ అర్జీ నిర్లక్ష్యం - లంచం ఇవ్వలేదనే పెండింగ్ అని ఆరోపణ

ప్రజాభూమి ప్రతినిధి :యర్రావారిపాలెం



యర్రావారిపాలెం మండల,పంచాయతీ పరిధిలో నివాసం ఉండే షేక్ షాహిబ్ పీర్ కుమారుడు మౌలాజీ తన భూమి సరిహద్దులు చూపించాలని చేసిన పీజీఆర్ఎస్ అర్జీకి మూడు నెలలు గడిచినా పరిష్కారం లభించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పిజిఆర్ఎస్, ప్రజాదర్బార్‌లో ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధుల సమక్షంలో ఇచ్చిన అర్జీలకు కూడా దిక్కు లేదంటే అధికారుల నిర్లక్ష ధోరణి కళ్లకు కట్టినట్లు కనిపిస్తుంది. ప్రజాదర్బార్ లో అధికారుల సమక్షంలో అర్జీ సమర్పించినప్పటికీ సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టలేదని ఆయన ఆరోపించారు. గత సంవత్సరం నవంబర్ 18న చంద్రగిరి నియోజకవర్గంలో నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో ఆర్డీఓ కు అర్జీ ఇచ్చినట్లు మౌలాజీ తెలిపారు. సర్వే నంబర్లు 1287/2, 648/2కు సంబంధించిన తమ భూమి సరిహద్దులు చూపించాలని కోరగా, సమస్యను వెంటనే పరిష్కరించాలని మండల సర్వేయర్‌కు ఆర్డీఓ ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు. తదుపరి జనవరి 7న మండల సర్వేయర్ తమ పొలాన్ని పరిశీలించి భూమికి సంబంధించిన పత్రాలు తీసుకురావాలని సూచించారని తెలిపారు. ఈసీలు, రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు సమర్పించినప్పటికీ భూమి తమది కాదన్నట్లుగా మాట్లాడినట్లు మౌలాజీ పేర్కొన్నారు. అయితే ఆన్‌లైన్ రికార్డులు తమ పేరుతోనే ఉండటంతో పాటు సుమారు 50 సంవత్సరాలుగా ఆ భూమిని సాగు చేస్తు తమ ఆధీనంలో ఉందని వివరించారు. కేవలం సరిహద్దులు చూపించేందుకు వేల రూపాయల లంచం డిమాండ్ చేశారని, లంచం ఇవ్వనందుకు అర్జీని పెండింగ్‌లో ఉంచారని ఆరోపించారు. ఎమ్మెల్యే, ఆర్డీఓ సమక్షంలో ఇచ్చిన అర్జీకి కూడా స్పందన లేకపోవడం విచారకరమని పేర్కొన్నారు. సాధారణ ప్రజలు సమస్యలతో అధికారులను ఆశ్రయించినా పరిష్కారం దొరకడం లేదని వాపోయారు.అంతే కాకుండా తాను నిర్లక్ష్యం గా



వ్యవహారిస్తూ చేయాల్సిన వర్క్ లు పెండింగ్ పెడుతూ తాను తానుతప్పించుని నెపం గ్రామ సర్వేయర్ లపై నెట్టేస్తూ వారిపై ఒత్తిడి తెస్తున్నారని సమాచారం. ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరిపి సంబంధిత మండల సర్వేయర్‌పై తగిన చర్యలు తీసుకోవాలని మౌలాజీతో పాటు బాధితులు కోరుతున్నారు. సమస్యను తక్షణమే పరిష్కరించి తమకు న్యాయం చేయాలని, లంచగొండి అధికారిపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# పిచ్చాటూరు మండలం లో ఓ నాయకుడి ఘనకార్యం

### వత్తాసు పలుకుతున్న రెవెన్యూ అధికారులు

ప్రజాభూమి ప్రతినిధి కేవీబీపురం



ఓబుల రాజుల కండ్రిగ దళితులకు ప్రభుత్వం ఇచ్చిన డీకేటి భూములలోకి వెళ్లడానికి 30 లింకులు బాటను గోవర్ధనగిరి రెవెన్యూలో సర్వే నంబర్ 66/ 30 లో 84 సెంట్లు 67/10-12లో 59 సెంట్లు మొత్తం:1. 43 సెంట్లు భూమిని గోవర్ధనగిరి గ్రామానికి చెందిన అప్పట్లో వైసీపీ నాయకుడు, ఇప్పుడు తెలుగుదేశం నాయకుడు బాలాజీ నాయుడు దౌర్జన్యంగా దళితులబాటను ఆక్రమించి ఇనుప ఫెన్సింగ్ వేసి దళితులను భూములలోకి వెళ్లకుండా అడ్డుకోవడం రాజ్యాంగపరంగా నేరమైనప్పటికీ చట్ట ప్రకారంగా దళితులకు రక్షణ కల్పించాల్సిన పోలీసులు గాని రెవెన్యూ అధికారులు కానీ పట్టించుకోకపోవడం దారుణమని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దాసరి జనార్ధన్ విమర్శించారు. ఈ సమస్యపై టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నిర్వహించిన రెవెన్యూ సదస్సులలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో దళితుల చేత అర్జీలు పెట్టించి ఆ తరువాత కలెక్టర్ ఆఫీస్ వద్ద గ్రీవెన్స్ లో అర్జీలు పెట్టిన తర్వాత పిచ్చాటూరు రెవెన్యూ అధికారులు సర్వే చేసి ఆక్రమణ నిజమని తేల్చినప్పటికీ ఆక్రమణదారుడుకి (బాలాజీ నాయుడుకి )3నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకున్నారే తప్ప చేతల్లో ఇప్పటికీ ఆక్రమణలు తొలగించిన పాపను పోలేదు. ఇదేంటని తాసిల్దారుని అడిగితే ఆయన చెప్పే సమాధానం ఇప్పట్లో పరిష్కారం అయ్యే విధంగా ఉండదు. ఈ సమస్యకు జిల్లా కలెక్టర్ అనుమతి ఇవ్వాలంట కలెక్టర్ గారు అనుమతి ఇచ్చేవరకు సమస్య పరిష్కారం కాదని చెబుతున్నాడు. పిచ్చాటూరు తాసిల్దార్ కు బాటను ఆక్రమించిన భూసామికి మధ్య అవినావ భావ సంబంధాలు ఉన్నట్లు గతం నుంచి ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో తాసిల్దారు చూసి చూడనట్టు వ్యవహరిస్తూ పక్కాగా దళితులకు మోసం చేస్తూ ,ద్రోహం చేస్తూ పెత్తందారుడైన బాలాజీ నాయుడుకు వత్తాసు పలుకుతూ సమస్యను పరిష్కరించకుండా కాలయాపన చేస్తున్నారు. జిల్లా అధికారులకు ఎన్నిసార్లు విన్నవించిన పట్టించుకున్న పాపాన పోవడం లేదని జనార్ధన్ విమర్శించారు. రెవెన్యూ అధికారులు ఇప్పటికైనా స్పందించకపోతే దళిత సంఘాలు, వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో కార్యాచరణలోకి దిగి బాలాజీ నాయుడు ఆక్రమించిన బాటను దళితులకు స్వాధీనపరిచి ఫెన్సింగ్ ను తొలగిస్తామని హెచ్చరించారు.

# పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులకు శుభాకాంక్షలు తెలిపిన మంత్రి సత్య కుమార్

ప్రజాభూమి, ధర్మవరం



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ముస్లిం మైనారిటీ సోదర సోదరీమణులందరికీ పవిత్ర రంజాన్ మాసం ప్రారంభ సందర్భంగా రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ మాసం ప్రతి ఇంటికి శాంతి, ఆనందం, ఐశ్వర్యం నింపాలని, ఉపవాస దీక్ష ద్వారా ఆధ్యాత్మిక చైతన్యం పెంపొందించుకోవడమే కాకుండా సమాజంలో పరస్పర ప్రేమాభిమానాలు మరింత బలపడాలని మంత్రి ఆకాంక్షించారు. ముస్లిం సోదర సోదరీమణుల ప్రార్థనలు రాష్ట్ర ప్రజలందరికీ మేలు చేకూర్చాలని, సమాజంలో సౌహార్దత, ఐక్యత, సహోదరభావం మరింత పెంపొందాలని ఆయన తెలిపారు. అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం శాంతి, సౌభ్రాతృత్వం, అభివృద్ధి మార్గంలో ముందుకు సాగుతూ ప్రజలందరికీ సుఖశాంతులు కలగాలని, ప్రతి ఇంట్లో సంతోషాలు వెల్లివిరియాలని మంత్రి ఆకాంక్షించారు. పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా అందరూ ఆధ్యాత్మిక చింతనతో, పరస్పర ప్రేమతో, సేవాభావంతో జీవించాలని మంత్రి పిలుపునిచ్చారు.

# రామచంద్రపురం లో బిజెపి విస్తృతస్థాయి సమావేశం



ప్రజా భూమి ప్రతినిధి, రామచంద్రపురం

శనివారం రామచంద్రపురం మండలంలో జరిగే తిరుపతి జిల్లా బిజెపి పార్టీ కార్యక్రమాలసమావేశం జరగనున్నట్లు మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు జనార్దన్ నాయుడు తెలిపారు. బుధవారం మండలంలోని బిజెపి నాయకులతో విస్తృతస్థాయి సమావేశం ఏర్పాటు చేసి కార్యశాల సమావేశం ఏర్పాట్లు చర్చించారు.తిరుపతి జిల్లా రామచంద్రాపురం మండలం రాయల చెరువు కట్ట దిగువన రాయల మండపంలో మండల బిజెపి పార్టీ విస్తృతస్థాయి సమావేశం మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు జనార్దన్ నాయుడు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శనివారం మండలంలోని సి రామాపురంలో తిరుపతి జిల్లా కార్యక్రమాల సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి తిరుపతి జిల్లాలోని అన్ని మండలాల బిజెపి పార్టీ అధ్యక్షులు, ముఖ్య నాయకులు, రాష్ట్ర బిజెపి పార్టీ ప్రధాన కార్యదర్శులు, పలువురు ప్రముఖులు వస్తున్నట్లు తెలిపారు. శనివారం జరిగే సమావేశం మండలంలోని బిజెపి నాయకులు అందరూ కలిసికట్టుగా పనిచేసే జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

# కైలాసగిరి ప్రదక్షిణకు ఎటువంటి వాహనాలు అనుమతించబడవు ఆలయ ఈవో బాపిరెడ్డి

ప్రజా భూమి ప్రతినిధి :శ్రీకాళహస్తి టౌన్



2026 మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా తేది.19.02.2026 గురువారం ఉదయం 8.00 గంటల నుండి శ్రీ జ్ఞాన ప్రసునాంబ సమేత కాళహస్తీశ్వర స్వామి వార్ల కైలాసగిరి ప్రదక్షణ నిర్వహించబడును.శ్రీ స్వామి అమ్మవార్లతో పాటు కైలాసగిరి ప్రదక్షణ మార్గమున కాలినడకన వెళ్ళు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా వుండుటగాను తేది.19/02/2026 ఉదయం 7.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు మోటార్ సైకిల్స్ గాని, ఆటోలు గాని, ఫోర్ వీలర్స్ గాని అనుమతించబడవని తెలియజేయడమైనది. కావున సదరు విషయమును యావన్మంది భక్త జనావళికి, పుర ప్రజలకు, చుట్టుప్రక్కల గ్రామ ప్రజలకు తెలియజేయవలసినదిగా కోరడమైనది.

# జాతీయ రహదారులు, రైల్వే ప్రాజెక్టులు, భూసేకరణ, నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి- :జిల్లా కలెక్టర్ డా, ఎస్. వెంకటేశ్వర్

ప్రజా భూమి ప్రతినిధి,తిరుపతి



శ్రీ సిటీ ఫేజ్ -2, ఎల్ జి ఫేజ్-2, స్పేస్ సిటీ ఫేజ్ 1, 2,3,4, నాయుడుపేట ఫేజ్ 2, వానెల్లూరు, పాగలి, జాతీయ రహదారులు, రైల్వే ప్రాజెక్ట్ పనులు, వైజాగ్ చెన్నై కారిడార్ పైప్ లైన్ పనులు, ఏ డీబి రోడ్డులు, దుగ్గరాజపట్నం పనులు, రైల్వే ప్రాజెక్ట్ పనులు, ఏపీఐఐసీ సంబంధించి శ్రీ సిటీలోని ఎల్జి కంపెనీకి సంబంధించి పలు భూ సంబంధిత పెండింగ్ నిర్మాణ పనులను ప్రణాళిక భద్దంగా నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ సంబందిత అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్లోని మిని సమావేశ మందిరంలో జాతీయ రహదారులకు, రైల్వే ప్రాజెక్ట్ పనులు, వైజాగ్ చెన్నై కారిడార్ పైప్ లైన్ పనులు, రైల్వే ప్రాజెక్ట్ పనులు, ఏపీఐఐసీ సంబంధించి దుగ్గరాజపట్నం పనులు, శ్రీ సిటీ ఫేజ్ -2, ఎల్ జి ఫేజ్-2,స్పేస్ సిటీ ఫేజ్ 1, 2,3,4, నాయుడుపేట ఫేజ్ 2, కొల్లడం, ఇరుగుళం, పెద్దేటి పాకం, రాళ్ళ కుప్పం లోని ప్రాజెక్టు లకు సంబంధించిన పలు భూ సంబంధిత పెండింగ్ అంశాలు, ఏ డీబి రోడ్డులు, పనులపై జిల్లా కలెక్టర్ జాయింట్ కలెక్టర్ ఆర్. గోవింద రావు, జిల్లా రెవెన్యు అధికారి జి.నరసింహులు తో కలసి వర్చువల్ విధానంలో తిరుపతి, నెల్లూరు, చెన్నై నేషనల్ హైవే పి డి లు, సదరన్ రైల్వే ప్రాజెక్టు అధికారులు రాధాకృష్ణ, ప్రభాకర్, తిమ్మయ్య తిరుపతి, నెల్లూరు ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ ఎల్. శివకుమార్, ల్యాండ్ అండ్ సర్వే రికార్డ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ అరుణ్ కుమార్, ఈ ఈ ఇరిగేషన్ సంబంధిత మండలాల తహసీల్దార్లు, కాంట్రాక్టర్లు, తదితర సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... శ్రీ సిటీ ఫేజ్ -2, ఏ పి ఐ ఐ సి లోని ఎల్ జి ఫేజ్ -1,2, శ్రీ సిటీ ఫేజ్ -1, 2,3,4, నాయుడుపేట ఫేజ్ 2, కొల్లాడం, ఇరుగుళం లోని ప్రాజెక్టు లకు సంబందించిన పెండింగ్ భూసేకరణ పనులను త్వరిత గతిన పూర్తి చేయాలన్నారు. ప్రాజెక్టు లకు సంబందించిన పెండింగ్ కోర్టు కేసులను కూడా త్వరగా పరిస్కారం అయ్యేలా చూడాలన్నారు. వెబ్ ల్యాండ్ పై వున్న సమస్యలను సత్వరమే పరిస్కారం చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. తిరుపతి జిల్లాలో జాతీయ రహదారుల అభివృద్ధి కొరకు చేపడుతున్న జాతీయ రహదారుల నిర్మాణ పనులు, వైజాగ్ చెన్నై కారిడార్ పైపు లైను పనులు, రైల్వే ప్రాజెక్ట్స్ పనులు పురోగతిలో ఉన్న పనులపై నడికుడి-శ్రీకాళహస్తి, ఏర్పేడు-పూడి, గుమ్మడి పూడి-గూడూరు, గూడూరు-రేణిగుంట, తిరుపతి-కాట్పాడి సంబంధించిన రైల్వే ప్రాజెక్టు పనులను వేగవంతం చేయాలన్నారు. ఆరు లైన్ల రహదారులు నిర్మాణం, రేణిగుంట- కడప రేణిగుంట నుండి చెన్నై రహదారుల పనులు పూర్తి చేయాలని భూ సేకరణకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. ప్యాకేజీ 2,3,4 జాతీయ రహదారి పనులు సాగరమాల కింద చేపట్టిన వాటిని పెండింగ్ లేకుండా రెవెన్యూ డివిజనల్ అధికారులు నేషనల్ హైవే అధికారులతో సమన్వయంతో చేసుకొని నాణ్యత తో పనులు పూర్తి కావాలని అన్నారు. పెండింగ్ భూ సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని ఆర్డీఓలను ఆదేశించారు. అలాగే ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్, ఇరిగేషన్ ఫారెస్ట్, జల వనరుల శాఖ అధికారులు అందరూ కలసి సమన్వయంతో పెండింగ్ పనులను నిర్దేశించిన గడువు లోపల పూర్తి చేయాలన్నారు. ఏపీఐఐసీ ప్యాకేజీ 5, ఎడిబి రోడ్ల పనులు త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో తిరుపతి, శ్రీకాళహస్తి సూళ్లూరుపేట ఆర్డీఓలు, రామ్మోహన్, భానుప్రకాష్ రెడ్డి, కిరణ్మయి ఏపీఐఐసీ జోనల్ మేనేజర్లు విజయ్ భరత్ రెడ్డి, శ్రీ సిటి మేనేజర్ భగవాన్, సంబంధిత తహసీల్దార్లు, డెప్యూటీ తహసీల్దార్లు, సెక్షన్ ఆధికారులు భాస్కర్, శివప్రసాద్, శిరీష భూసేకరణ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా సిమెంట్ రోడ్డు నిర్మాణం

## పనులను పరిశీలించిన గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్, సీ. వి. శ్రీనివాస ప్రసాద్.



ప్రజాభూమి ప్రతినిధి బుచ్చినాయుడు కండ్రిగ

తిరుపతి జిల్లా బిఎన్ కండ్రిగ మండలంలోని ఆలత్తూరు గ్రామంలో గ్రామోత్సవం సందర్భంగా నిర్మాణంలో కొనసాగుతున్న సిమెంట్ కాంక్రీట్ రహదారి పనులను జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ పరిశీలించారు. మండల పరిధిలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల పురోగతిని ఆయన సమగ్రంగా సమీక్షించారు. నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా జరగాలని అధికారులకు స్పష్టమైన సూచనలు చేశారు. రహదారి నిర్మాణంలో ఉపయోగిస్తున్న పదార్థాల నాణ్యత, మందం, బలం వంటి అంశాలను జాగ్రత్తగా పరిశీలించాలని, ఎటువంటి నిర్లక్ష్యం చోటుచేసుకోకుండా చూడాలని తెలిపారు. ప్రజలకు దీర్ఘకాలం ఉపయోగపడే విధంగా పనులు చేపట్టాలని ఆదేశించారు. గ్రామోత్సవం సందర్భంగా చేపట్టిన ఈ సిమెంట్ కాంక్రీట్ రహదారి నిర్మాణం పూర్తయితే గ్రామ ప్రజలకు రాకపోకలు సౌకర్యవంతంగా మారడంతో పాటు వర్షాకాలంలో ఎదురయ్యే ఇబ్బందులు తగ్గుముఖం పడతాయని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోందని, ప్రతి గ్రామంలో మౌలిక వసతులు మెరుగుపరచడం లక్ష్యంగా పని చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలతో మాట్లాడిన ప్రాజెక్టు డైరెక్టర్, శ్రీనివాస్ ప్రసాద్ అభివృద్ధి పనుల పట్ల ప్రజలు కూడా చొరవ చూపాలని సూచించారు. పనుల్లో ఎలాంటి లోపాలు గమనించినా వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు.

# అర్హులైన వారందరికీ అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయడం జరుగుతుంది



:జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

ప్రజాభూమి ప్రతినిధి,చిత్తూరు:లి జిల్లాలో అర్హులైన వారందరికీ అక్రిడేషన్ కార్డుల మంజూరు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ అధ్యక్షతన ఇహీూజ కమిటీ సమావేశం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో కన్వీనర్, ఎన్ వేలాయుధం, కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం నిబంధనల మేరకు, అర్హత కలిగిన ప్రతి ఒక్క ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. దశలవారీగా ఇహీూజ కమిటీ సమావేశాలు నిర్వహించి అక్రిడేషన్ కార్డులు మీడియా ప్రతినిధులకు అందజేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో కమిటీ మెంబర్లు, ఎస్ గంగాధర్, జి రమేష్ బాబు, ఏ బాలాజీ, లక్ష్మీపతి, హరి ప్రసాద్, గోపి, పి రాజేంద్ర నాయుడు, పి చంద్ర ప్రకాష్, జగదీష్, వై కాళేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# వైసీ పాఠశాలలో విద్యార్థుల సామర్థ్యాల పరిశీలన -- జిల్లా విద్యా విభాగ అధికారులు



ప్రజా భూమి ప్రతినిధి బుచ్చినాయుడు కండ్రిగ

తిరుపతి జిల్లా బి. ఎన్ కండ్రిగ మండల పరిధిలోని నిర్వకోట వైసీ ప్రాథమిక పాఠశాలను జిల్లా సెక్టోరియల్ అధికారి కే.డి. సారథి సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో అమలవుతున్న ప్రాథమిక స్థాయి అక్షరాస్యత--సంఖ్యాజ్ఞాన కార్యక్రమం అమలు విధానాన్ని సమీక్షించారు. మూడవ, నాలుగవ, ఐదవ తరగతుల విద్యార్థులను గవర్నమెంట్ ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ కార్యక్రమం భాగంగా 'స్కై--మౌంటెన్--స్ట్రీమ్' విధానంలో వారి చదువు, లెక్కలు, అవగాహన సామర్థ్యాలను ప్రత్యక్షంగా పరీక్షించారు. విద్యార్థుల ప్రతిభను అభినందిస్తూ, మరింత మెరుగైన ఫలితాల కోసం ఉపాధ్యాయులకు పలు సూచనలు అందించారు. ఎఫ్ఎల్ఎన్ కిట్లు, ముద్రిత బోధన సామగ్రి, గ్రంథాలయ పుస్తకాలను తరగతి బోధనలో విస్తృతంగా వినియోగించాలని సూచించారు. పిల్లల్లో పఠన అలవాటు పెంపొందించేందుకు ప్రతిరోజూ చదవడం కార్యక్రమాలు నిర్వహించాలనిప్రాథమిక స్థాయిలోనే బలమైన పునాది ఏర్పడేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు కే. రవీంద్రనాథ్, ఏ. ముని సుబ్రహ్మణ్యం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

# దేశం నాయకుడు కూలి బలరామయ్య మృతి బాధాకరం: గాలి మురళి నాయుడు

ప్రజా భూమి ప్రతినిధి: తొట్టంబేడు



శ్రీకాళహస్తి నియోజకవర్గం, తొట్టంబేడు మండలం, కొణతనేరి గ్రామ పంచాయితీ, గుర్రప్ప నాయుడు కండ్రిగ హరిజనవాడకు చెందిన బలరామయ్య కిడ్నీల వ్యాధితో బాధపడుతూ మృతి చెందడంతో ఆయన భౌతిక కాయానికి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గాలి మురళి నాయుడు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు గోగినేని భాస్కర్ నాయుడు, మాజీ ఎంపీటీసీ సింగమాల భాస్కరయ్య, కస్తూరయ్య, బూత్ ఇంచార్జ్ లెక్కల మురళి నాయుడు తదితర నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు. గాలి మురళి నాయుడు మాట్లాడుతూ బలరామయ్య పార్టీకి ఎంతో సేవ చేశారని, వారి కుమారులు కూడా పార్టీకి సేవ చేస్తారని వారి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని. అలాగే వాళ్ళ కుటుంబానికి ప్రగడ సానుభూతి తెలియజేశారు

# గిరిజన గురుకుల పాఠశాలను సందర్శించిన

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ గిరిజన సలహా మండలి సభ్యులు. ఎం సుబ్బయ్య



ప్రజా భూమి ప్రతినిధి :రేణిగుంట

ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ గిరిజన సలహా మండలి సభ్యుడు ఎం సుబ్బయ్య బుధవారం సందర్శించారు. పాఠశా లలోని వసతులు, విద్యార్థుల విద్యా ప్రగతిని ఆయన అడిగి తెలుసు కున్నారు. 'ప్రిన్సిపాల్ వివరణఇద్దరు విద్యార్థులు గోడ దూకి పారిపోయారనే ప్రచారంలో వాస్తవం లేదని ప్రిన్సిపాల్ రాధాకృష్ణ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. మధ్యాహ్న భోజన సమయంలో కే. వెంకీ, టి.అనిల్ కుమార్ అనే ఇద్దరు విద్యార్థులు పాఠశాల ప్రహరీ గోడ ప్రాంతంలో కనిపించగా సమాచారం అందుకుని విద్యార్థులు బయట కనిపించడంతో కొంత గందరగోళం ఏర్పడిందని, అయితే వారిని సురక్షితంగా గుర్తించి కౌన్సెలింగ్ ఇచ్చామని తెలిపారు. విద్యార్థుల భద్రత విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని, తల్లిదండ్రుల కోరిక మేరకు వారిని కొద్దిరోజులు ఇంటికి పంపడం జరిగిందని వివరించారణ. పాఠశాల రికార్డులను, వంటశాల, తరగతి గదులను, పరిశీలించిన. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ గిరిజన సలహా మండలి సభ్యులు ఎం సుబ్బయ్య. వివరించారు. పాఠశాలలో విద్యార్థులకు కార్పొరేట్ స్థాయిలో విద్యా వాతావరణాన్ని ప్రభుత్వం కల్పిస్తుందని.రాబోయే పదవ తరగతి ఫలితాల్లో స్టేట్ ర్యాంకులు సాధించేలా విద్యార్థులను తీర్చిదిద్దు తున్నాం." "వంటశాలలో నాణ్యమైన ఆహారం, క్రమశిక్షణతో కూడిన చదువు మా ప్రథమ ప్రాధాన్యతపాఠశాల వాతావరణం ఎంతో ఆహ్లాదకరంగా ఉందని, ప్రిన్సిపాల్ రాధాకృష్ణ స్వయంగా అన్ని బాధ్యతలు చూసుకోవడం అభినందనీయమని గిరిజన సలహా మండలి సభ్యులు ఎం సుబ్బయ్య కొనియాడారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు.

# ప్రమాదంలో గిరిజన ఇల్లు దగ్ధం

ప్రజా భూమి ప్రతినిధి :సత్యవేడు



సత్యవేడు మండలం పేరడం గ్రామంలోని గిరిజన కాలనీలో ప్రమాదవశాత్తు మంటలు చెలరేగడంతో పూర్తిగా ఓ ఇల్లు దగ్ధమైన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో కట్టు బట్టలతో సహా ఇల్లు పూర్తిగా మంటల్లో కాలిపోవడంతో గిరిజన కుటుంబానికి చెందిన అంకయ్య గోవిందమ్మ బాధ వర్ణనాతీతం. ఈ ప్రమాదంలో ఆధార్,రేషన్ కార్డ్,బ్యాంక్ పాస్ బుక్, పెన్షన్ పుస్తకం వంటి పలు ప్రభుత్వ గుర్తింపు కార్డులు ,బియ్యం, వంట సామాగ్రి, కట్టు బట్టలతో సహా గోవిందమ్మ కళ్ళముందే మంటల్లో కాలిపోయింది. స్థానికుల సమాచారం మేరకు గిరిజన కుటుంబానికి చెందినటువంటి అంకయ్య గోవిందమ్మ పేరడం గ్రామంలోని మిట్ట ప్రాంతంలోని గిరిజన కాలనీలో గుడిసివేసుకుని నివసిస్తున్నారు.అంకయ్య రోజు వారి కూలీ పనులు చేసుకుంటూ తన కుటుంబాన్ని పోషించుకునే వాడు.బుధవారం అంకయ్య కూలి పనులకు వెళ్లాడు.కంటి చూపు మందగించడంతో గోవిందమ్మ కూలి పనులకు వెళ్లడం మాని ఇంటి పనులు చేసుకుంటూ తన భర్తకు సహకరించేది.ఈ నేపథ్యంలో బుధవారం కూలి పనికి వెళ్లిన తన భర్తకు కట్టెల పొయ్యి మీద వేడి నీళ్లు కాస్తుంది.ఈ క్రమంలో గాలి వేగంగావియడంతో కట్టెల పొయ్యిలోని మంటలు ఇంటి తలుపుకు మారుగా వేలాడదీసిన గుడ్డలకు అంటుకొని పైకప్పుకు వ్యాపించింది. మంటలు అంటుకున్న విషయాన్ని గోవిందమ్మ గ్రహించేలోపే గాలి తీవ్రతకు ఇల్లు పూర్తిగా దగ్ధమైంది. మంటలు తీవ్రతను గమనించిన కృష్ణయ్య కాలనీ వాసులతో కలిసి మంటలు తీవ్రతను తగ్గించి చుట్టుపక్కల అల్లుకోకుండా తగు చర్యలు చేపట్టారు.ప్రమాదంలో సర్వం కోల్పోయిన నిరుపేద గిరిజన కుటుంబానికి చెందిన అంకయ్య గోవిందమ్మ బాధ ఆవేదనకరం.ఈ సమాచారం తెలుసుకున్న సిపిఎం నాయకులు రమేష్ ఘటన స్థలానికి చేరుకొని అగ్నిమాపక అధికారులకు సమాచారాన్ని అందజేశారు.వెంటనే అగ్నిమాపక కేంద్ర ఫైర్ ఆఫీసర్ రాజయ్య, సిబ్బంది కాళీ చంద్ర తో కలిసి ప్రమాద స్థలానికి చేరుకొని పరిశీలించారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు రమేష్ మాట్లాడుతూ ఈ అగ్ని ప్రమాదంలో నిరుపేద గిరిజన కుటుంబానికి చెందినటువంటి అంకయ్య గోవిందమ్మ సర్వం కోల్పోవడం బాధాకరమన్నారు. గోవిందమ్మ కుటుంబానికి ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# నాణ్యతతో సిమెంట్ రోడ్లు, అభివృద్ధి పనులను పూర్తి చేయాలి

## - జడ్పిటిసి కోనేటి సుమన్ కుమార్

## - అభివృద్ధి పనులను పరిశీలించిన డిఇ గోపాల్



ప్రజా భూమి ప్రతినిధి నారాయణ వనం

నారాయణవరం మండలంలోని భీముని చెరువు గ్రామంలో జరుగుతున్న సిమెంట్ రోడ్లు, అభివృద్ధి పనులను డిఇ గోపాల్ తో కలిసి జిల్లా జడ్పీ ఫైనాన్స్ కమిటీ సభ్యులు, జడ్పిటిసి కోనేటి సుమన్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాణ్యతతో సిమెంట్ రోడ్ల పనులను పూర్తి చేయడంతో పాటు సీసీ రోడ్లకు వారం రోజుపాటు నీళ్లను పట్టాలని సూచించారు. భీముని చెరువు గ్రామంలోని ఉన్నత పాఠశాలలలో జరుగుతున్న అభివృద్ధి పనులను తనిఖీ చేసి త్వరలోనే పాఠశాల అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయడం జరుగుతుందని పాఠశాలలను అభివృద్ధి వైపు తీసుకెళ్లడమే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. సకాలంలో కాంట్రాక్టర్ కి బిల్లులు మంజూరు అయ్యేలా సహకరించాలని అధికారులను కోరారు. కార్యక్రమంలో పి ఆర్ ఈ ఏ తేజ, పంచాయతీ సెక్రెటరీ సుకుమార్ కాంట్రాక్టర్ గంగయ్య, కూటమి నాయకులు ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గురవారెడ్డికి ఘన సన్మానం



ప్రజాభూమి ప్రతినిధి,రామచంద్రాపురం

ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా నియమితులైన గురువారెడ్డిని సన్మానించారు. బుధవారం గురువారెడ్డి స్వగృహం నందు రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల డైరెక్టర్ ఎన్ మురళీమోహన్ ( చినబాబు ) మిత్రులు కలిసి అభినందించారు. టిడిపిలో కష్టపడిన ప్రతి కార్యకర్త, నాయకులకు పార్టీ అధిష్టానం గుర్తించి పదవులు కట్టబెట్టడం హర్షణీయమన్నారు. గురువారెడ్డిని దుశ్యాలువ,గజ పూలమాలతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ గురువారెడ్డి మాట్లాడుతూ జిల్లాలో గ్రంథాలయాల అభివృద్ధికి కృషిచేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ యంపిటిసిలు పాలడుగు సురేష్, మురగయ్య, బీగాలు రమేష్, గోపి తదితరులు పాల్గొన్నారు.

# రేణిగుంటలో యువకుడు కత్తితో హల్చల్

## -భయాందోళనలో పరుగులు తీసిన స్థానికులు



ప్రజా భూమిప్రతినిధి రేణిగుంట

రేణిగుంట పట్టణంలోని స్థానిక అంబేద్కర్ కూడలి వద్ద బుధవారం ఉదయం నడిరోడ్డుపై యువకుడు కత్తితో వీరంగం సృష్టించాడు.రోడ్డుపై వెళ్తున్న పాదచా రులను, వాహన దారులను బెదిరిస్తూ భయాందోళనలకు గురి చేశాడు. వివరాల్లోకి వెళితే అస్సాంకు చెందిన యువకుడు ఉపాధి కోసం కోయంబత్తూరుకు వెళ్తున్న క్రమంలో మానసిక స్థితి సరిగ్గా లేకపోవ డంతో మార్గమధ్యంలోని రేణిగుంట రైల్వే స్టేషన్ లో దిగి వెళ్తున్న క్రమంలో అంబేద్కర్ కూడలి వద్దకు రాగానే యువకుడు ఒక్కసారిగా కత్తితో హల్చల్ చేసి చివరకు తన మెడకువిరువైపులా తనకు తానుగా గాయపరచుకోవడంతో, తీవ్ర రక్తస్రావంతో స్పృహ కోల్పోయి రోడ్డుపైపడిపోయాడు. సంఘటన స్థలానికి చేరుకున్న రేణిగుంట అర్బన్ పోలీసులు స్థానికుల సహాయంతో అతనిని ఆటోలో రేణిగుంట గవర్నమెంట్ హాస్పిటల్ కి తరలించి డాక్టర్ చక్కర పాణి, తమ సిబ్బందితో కలిసి, రక్తస్రావం కాకుండా, ప్రథమ చికిత్స చేసి ,108 వాహనంలో రుయా హాస్పిటల్ కు తరలించారు. ఘటనానికి సంబంధించిన కారణాలు యువకుని సంబంధించిన ఆధారాలు తెలియవలసిందని, రేణిగుంట సీఐ జయచంద్ర తెలిపారు.

# వైఎస్ఆర్ సీపీ సోషల్ మీడియా అధ్యక్షుడు చరణ్ తేజ అనారోగ్యంతో మృతి

**చరణ్ తేజ మరణం పార్టీకి, తమ కుటుంబానికి తీరని లోటు అన్న చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి**

**ఆయన పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటున్నాం**



ప్రజాభూ ప్రతినిధి, తిరుపతి రూరల్

"వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా విభాగం తరపున తిరుపతి రూరల్ మండలం అధ్యక్షునిగా సేవలు అందించే చరణ్తేజ అనారోగ్యంతో బుధవారం మరణించారు. గత నాలుగు రోజుల క్రితం స్విమ్స్ ఆసుపత్రిలో చేరిన చరణ్ తేజను రాష్ట్ర ప్రభుత్వ మాజీ విప్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, చంద్రగిరి నియోజకవర్గం పార్టీ సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, విద్యార్థి విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చెవిరెడ్డి హర్షిత్ రెడ్డిలు పరామర్శించి ధైర్యం చెప్పారు. ఆయనకు మెరుగైన వైద్యం అందించి త్వరగా కోలుకునేలా చేయాలని అక్కడి వైద్యులను కోరారు. అయితే బుధవారం ఉదయం అకస్మాత్తుగా చరణ్ తేజ పరిస్థితి విషయమించడం, ఆ తరువాత కొంత సేపటికే ఆయన మరణించడం జరిగింది. చరణ్ తేజ మరణించినట్టు తెలుసుకున్న చంద్రగిరి నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్ రెడ్డితో పాటు చెవిరెడ్డి కుటుంబీకులు తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యారు. చరణ్ తేజ మరణం తన మనసును కలచివేస్తోందని చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఆవేదన చెందగా ఆయన మరణం తమకు తీరని లోటు అంటు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి విచారం వ్యక్తం చేశారు. తన పట్ల ఎంతో అభిమానం చూపించే చరణ్ తేజను కాపాడుకునేందుకు తపన పడ్డ చెవిరెడ్డి మృత్యువు అతనిని వెంటబెట్టుకుని వెళ్లడంతో తీవ్ర ఆవేదనకు గురై సంతాపం వ్యక్తం చేస్తూ అతని పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు." తిరుపతి రూరల్ మండలం పుదిపట్ల అరుందతివాడకు చెందిన సి.చరణ్తేజ గత నాలుగు రోజుల క్రితం అనారోగ్యంతో స్విమ్స్ ఆసుపత్రిలో చేరారు. ఆ విషయం తెలుసుకున్న రాష్ట్ర ప్రభుత్వ మాజీ విప్ చెవిరెడ్డి భాస్కర్రెడ్డి, ఆయన తనయులు చెవిరెడ్డి మోహిత్రెడ్డి, చెవిరెడ్డి హర్షిత్రెడ్డిలు హుటాహుటిన స్విమ్స్కు చేరుకుని ఆయన ఆరోగ్య పరిస్థితిపై వైద్యుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. అనంతరం మెరుగైన వైద్యం అందించాలని కోరారు. వైద్యులు అందించే చికిత్సకు క్రమంగా కోలుకుంటున్న చరణ్తేజ ఆరోగ్యం బుధవారం ఉదయం ఒక్కసారిగా విషమించింది. వైద్యులు చికిత్స అందించేందుకు ఎంత ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. చరణ్తేజ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని పార్టీలోని నేతలు, కార్యకర్తలు ప్రార్థించారు.

# పాలకుల మోసపూరిత విధానాలను సహించేదిలేదు

## ఛలో విజయవాడను విజయవంతం చేద్దాం - ఎస్టియు రీజనల్ కన్వీనర్ వి.వి.క్రిష్ణారెడ్డి

ప్రజాభూమి పోరుమామిళ్ల :




ఇచ్చిన హామీలను అమలు చేయకుండా పాలకులు అనుసరిస్తున్న మోసపూరిత ధోరణిని సహించేది లేదని ఎస్టియు రీజనల్ కన్వీనర్ వి.వి.క్రిష్ణారెడ్డి, కోకన్వీనర్ ఆర్.రమణ,ఆఫీస్ ఇంచార్జి కె.శ్రీనివాసులు పేర్కొన్నారు.హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి,అనంతరం వాటిని విస్మరించడం నేటి పాలకులకు పరిపాటిగా మారిందన్నారు. బుధవారం పోరుమామిళ్లలోని ఎస్టియు భవన్ నందు జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ,పన్నెండవ పిఆర్సీని వెంటనే ఏర్పాటు చేసి ముప్పై శాతం మధ్యంతర భృతి (ఐఆర్) ప్రకటించడంతో పాటు,పెండింగ్ బకాయిలన్నింటినీ తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. 2023 జూలై నుంచి అమలులోకి రావాల్సిన పిఆర్సీపై ఇప్పటికీ స్పష్టత ఇవ్వకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిదర్శనం అన్నారు. అరకొర చెల్లింపులతో కాలం గడుపుతూ, ఉద్యోగులను మోసం చేసే ధోరణిని ఇకపై సహించబోమని హెచ్చరించారు. సిపిఎస్‌కు ప్రత్యామ్నాయం ఓపిఎస్ తప్ప మరే జిపిఎస్, యుపిఎస్ విధానాలను అంగీకరించబోమని స్పష్టం చేశారు. జిల్లా ఆర్థికకార్యదర్శి యు.సుబ్రహ్మణ్యం,రాష్ట్ర నాయకుడు పి.రమణారెడ్డి మాట్లాడుతూ,సిపిఎస్‌ను వెంటనే రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.పెండింగ్‌లో ఉన్న నాలుగు డీఏలను వెంటనే విడుదల చేసి, బకాయిల చెల్లింపులపై స్పష్టమైన రోడ్‌మ్యాప్ ప్రకటించి ఉద్యోగుల పే స్లిప్‌లలో ప్రతిబింబింపజేయాలని కోరారు.కేంద్ర ప్రభుత్వ మెమో 57ను రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు వర్తింపజేసి 2003 డీఎస్సీ ఉపాధ్యాయులు, పోలీసులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. పదవీ విరమణ అనంతరం రావాల్సిన పెన్షన్ ప్రయోజనాలు రెండు సంవత్సరాలుగా అందక పెన్షనర్లు తీవ్ర మానసిక వేదనకు గురవుతున్నారని తెలిపారు. పదవీ విరమణ చేసిన మరుసటి రోజే అన్ని పెన్షన్ ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.కేజీబీవీలు,సమగ్ర శిక్షలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను వెంటనే రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. కారుణ్య నియామకాల విషయంలో ప్రస్తుతం అమలులో ఉన్న విధానాల వలన మరణించిన ఉపాధ్యాయుల కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని పేర్కొన్నారు. ఈ విధానాలను సరళీకరించి జిల్లా యూనిట్ ఆధారంగా కారుణ్య నియామకాలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.ఎస్టియు చేపట్టిన దశల వారి పోరాట కార్యక్రమంలో భాగంగా ఫిబ్రవరి 25న నిర్వహించబోయే "చలో విజయవాడ" ఉద్యమంలో ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ చంద్రహాసరెడ్డి,పుల్లయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకటరెడ్డి, బాలరాజు,శ్రీనివాసులు, మండల శాఖల ప్రధానబాధ్యులు నారాయణ,,జయరామిరెడ్డి,అబ్దుల్ ఉసేన్,బాలచెన్నయ్య, గురుప్రసాద్,జిల్లా కమిటీ సభ్యులు వెంకటరామయ్య,నారాయణరెడ్డి,ప్రసాద్,రామకృష్ణారెడ్డి,నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# బిసి లకు ఆర్ధిక భరోసా ఇచ్చిన బడ్జెట్--మిన్నల్ రవి డా.యం.ఉమేష్ రావు

ప్రజా భూమి ప్రతినిధి: శ్రీకాళహస్తి టౌన్



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బీసీల సంక్షేమం వారి ఆర్థిక స్వావలంబన సాధనే లక్ష్యంగా పనిచేస్తున్న ఎన్డీయే కూటమి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్... బిసిలకు ఆర్థిక భరోసా ఇచ్చేలా ఉందని వన్నెకుల క్షత్రియ సంక్షేమం అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి తెలుగుదేశం పార్టీ బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు కొనియాడారు. ఆర్థిక సమర్థత, సుస్థిరతతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధిలో ముందుకు వెళ్ళాలని చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం వడివడిగా అడుగులు వేస్తోందని హర్షం వ్యక్తం చేశారు. 2026-27 ఆర్థిక సంవత్సరానికి గాను రూ.3,32,205 కోట్ల భారీ బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన మంత్రి పయ్యావుల కేశవ్ కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఆర్థిక మంత్రి పైయ్యావుల కేశవ్ అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో బీసీ వర్గాలకు చేసిన కేటాయింపులపై హర్షం వ్యక్తం చేస్తూ... ?2025-26 వ ఆర్థిక సంవత్సరంలో బీసీల సంక్షేమం కోసం ప్రభుత్వం రూ. 47,000 కోట్లు కేటాయించగా, అదే 2026-27 వ ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్ కేటాయింపు మరింత పెంచుతూ సుమారు రూ. 51,021 కోట్లు భారీగా నిధులను కేటాయించడం జరిగింది.ఈ బడ్జెట్ బీసీల సంక్షేమ చరిత్రలో ఇది ఒక చారిత్రాత్మక బడ్జెట్ అని కొనియాడారు.

**బీసీ సంక్షేమానికి రూ.51,021 కోట్లు బడ్జెట్**

బీసీలకు వెన్నుదన్నుగా నిలిచినహొకూటమి ప్రభుత్వం... 2026-27 బడ్జెట్‌లో బీసీ సంక్షేమానికి రూ.51,021 కోట్లు కేటాయించిందని, అందులో ప్రత్యేకించి చేనేతలకు, నాయీ బ్రాహ్మణ సెలూన్ లకు ఉచిత విద్యుత్తును ఇస్తోంది. మద్యం షాపుల్లో కల్లుగీత కార్మికులకు... మైనింగ్ లో వడ్డెరలకు రిజర్వేషన్లను ఇస్తోంది. మత్స్యకార భరోసా, ఆటో డ్రైవర్ల సేవలో వంటి ఎన్నో పథకాలు బీసీలహొకోసం అమలు చేస్తోందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఏర్పాటయ్యే ఎంఎస్ఎంఈ పార్కుల్లో అధిక భాగం బీసీ వర్గాల వారికి అవకాశం ఇస్తూ చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ఎన్డీయే కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలిపారు.రాష్ట్రంలో కొత్తగా స్థాపించబోయే పది ఎంజేపీ బీసీ గురుకులాలతో పాటు, ఇప్పటికే ఉన్న ఆరింటిని జూనియర్ కళాశాలలుగా అప్‌గ్రేడ్ చేస్తున్నారని తెలిపారు. అలాగే, సివిల్ సర్వీసెస్ పరీక్షలకు హాజరు కావాలనుకునే బీసీ వర్గాల వారికి విజయవాడలో ప్రత్యేక స్టడీ సర్కిల్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.త్వరలోనే ఆదరణ 3.0 పథకానికి శ్రీకారం చుట్టబోతున్నట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు విద్యారంగ అభివృద్ధికి అనేక చర్యలు చేపట్టారని, వాటిల్లో ఒకటి లీప్ (లెర్నింగ్ ఎక్సలెన్స్ ఇన్ ఏపీ) స్కూల్స్ నిర్మాణమని కొనియాడారు. దీనిని పైలట్ ప్రాజెక్టు కింద మంగళగిరి నియోజకవర్గంలోని నిడమర్రు జడ్పీహెచ్ స్కూలును లీప్ స్కూల్ గా తీర్చిదిద్దారు. భవిష్యత్తులో నియోజకవర్గానికి ఒక లీప్ స్కూల్ ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వన్నెకుల క్షత్రియ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి, తెలుగుదేశం పార్టీ బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు, తంగేళ్ళ పాలెం పీఏసియస్ ఛైర్మన్ బీమాల భాస్కర్ ముదిరాజ్, శ్రీకాళహస్తి పట్టణ కార్యనిర్వాహక కార్యదర్శి వజ్రం కిషోర్, నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్, తొట్టంబేడు మండల ప్రధాన కార్యదర్శి చిల్లకూరు బాలసుబ్రహ్మణ్యం.మణి, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థిని శక్తి యాప్ ను డౌన్లోడ్ చేసుకోవాలి




ప్రజాభూమి,పులివెందుల టౌన్

ప్రతి విద్యార్థిని తమ మొబైల్ ఫోన్లలో శక్తి యాప్ను డౌన్లోడ్ చేసుకోవాలి అని మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసులు, ఎస్సై మధుసూదన్ రెడ్డి లు అన్నారు. బుధవారం స్థానిక మహిళా డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు శక్తి యాప్ పై అవగా హన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అత్యవసర సమయంలో మహిళలు శక్తి యాప్ వినియోగించుకోవాలని, ఈ యాప్ మహిళల భద్రత కోసమే ప్రత్యేకంగా రూపొందించిందని, భద్రతాపరమైన సమస్యలను ఈ యాప్ ద్వారా సులభంగా దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్లకు సమాచారం చేరవేసి రక్షణ పొందవచ్చు అని తెలిపారు. వైస్ ప్రిన్సిపల్ డా.సి బాలనారా యణ మాట్లాడుతూ ఈనాడు సోషల్ మీడియా ప్రాధాన్యత పెరగడం వలన ప్రతి యాప్ ను అనవసరంగా వాడకూడదు,అలా వాడడం వల్ల కొన్ని అనర్థాలు కూడా జరుగుతాయని అన్నారు. ఈ వర్క్ షాప్ కోఆర్డినేటర్ తెలుగు విభాగాధిపతి డా.కె.విజయలక్ష్మి మాట్లాడుతూ మన పురాణాలు మహిళల రక్షణకు కౌమారంలో తండ్రి,యవనంలో భర్త, వృద్ధాప్యంలో పుత్రులు రక్షించేవారు అని తెలిపారు .ఆధునిక కాలంలో మహిళ విద్యా, ఉద్యోగ, వ్యాపార రీత్యా ప్రతిరంగంలో ప్రగతిచెందు తున్న పరిస్థితుల్లో తనకు తాను రక్షణ పొందలేన ప్పుడు ప్రభుత్వం రూపొందించిన ఇటువంటి యాప్ ల ద్వారా రక్షణ కలుగుతుందని అన్నారు. ఇన్ స్టాగ్రామ్ ఫేస్ బుక్ ఉపయోగిస్తున్నప్పుడు తెలియని వ్యక్తులతో పరిచయాలను పెంచుకొని ఫోటోలను షేర్ చేయడం వలన ప్రమాదంలోకి నెట్టివేసే ఆస్కారం ఉంటుందని ఇటువంటి విషయాల్లో జాగ్రత్త అవసరం అని అన్నారు. మహిళా కానిస్టేబుల్ కే.నర్మద మాట్లాడుతూ మహిళల నడవడికను, వస్త్రధారణను, ట్రాఫిక్ రూల్స్ గురించి వివరిస్తూ అమ్మాయిలు తీసుకునే జాగ్రత్తలను వివరించారు. హెడ్ కానిస్టేబుల్ బి.మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ యుక్త వయసు లో తల్లిదండ్రుల మాట పెడచెవిన పెట్టి ప్రేమ వ్యవహారాల్లో ఇబ్బందులు ఎదుర్కొని కౌన్సెలింగ్ కోసం పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరుగుతూ ఉంటారని ఇటువంటి విషయాల్లో మోసపోకుండా జాగ్రత్తగా ఉండాలని భవిష్యత్తులో పూలబాట వేసుకోవాలని అన్నారు.సచివాలయం మహిళా పోలీస్ విజయ లక్ష్మి మహిళా శక్తి యాప్ విద్యార్థులతో ఇన్స్టాల్ చేయించారు. ఈ కార్యక్రమంలో జంతుశాస్త్ర విభాగా ధిపతి డా.యు శ్రీనిత, డా.రమీజా, హేమావతి, ప్రవల్లిక,ప్రభావతి, మస్తాన్ బి, వాణి,ప్రశాంతి. సువర్ణ,కరిష్మా, విద్యార్థులు పాల్గొన్నారు.

# "గిరి ప్రదక్షణ" ఉభయదారులు మన బియ్యపు మధుసూదన్ రెడ్డి దంపతులు పిలుపు

ప్రజా భూమి ప్రతినిధి :శ్రీకాళహస్తి టౌన్



మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలలో భాగంగా (19/02/2026, గురువారం) శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవార్ల గిరి ప్రదక్షణ సందర్భంగా ఉదయం 06:30 గంటలకు శ్రీకాళహస్తి దేవస్థానం గాలిగో పురం వద్ద నుండి కొండచుట్టూకు బయలుదేరనున్న . మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి. కావున ఈ గిరి ప్రదక్షణకు శివయ్య భక్తులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తప్పక పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాల్సిందిగా కోరారు

# గంగమ్మ దేవతకు పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రి సోదరుడు లక్ష్మిప్రసాద్ రెడ్డి

ప్రజా భూమి బ్యూరో అన్నమయ్య



శ్రీ శ్రీ అనంతపురం గంగమ్మ దేవత కి బుధవారం రాత్రి మంత్రి సోదరుడు పట్టు వస్త్రాలు సమర్పించి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ ప్రత్యేక అధికారి శ్రీనివాసులు,ఛైర్మెన్ వెంకటేశ్వర్లు, పూజారులు చంద్ర, గంగయ్య, రెడ్డిశేఖర్ లు ఆలయ మర్యాదలతో పూర్ణకుంభంతో మంత్రి సోదరుడు కు స్వాగతం పలికారు.గంగమ్మ దేవతని దర్శించుకుని అమ్మవారికి పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మదన్, చెన్నకృష్ణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# టైర్ల కుల్లాయప్ప కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎంపీ అవినాష్ రెడ్డి

ప్రజాభూమి,పులివెందుల



పులివెందుల పట్టణంలోని పాత రవీంద్రనాథ్ హై స్కూల్ సమీపంలో ఉన్న టైర్ల కుల్లాయప్ప ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, వైయస్ మనోహర్ రెడ్డి లు బుధవారం వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా అధైర్య పడవద్దని పార్టీ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కొంగనపల్లె మురళి, బాబయ్య, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మాజీ చైర్మన్లు చిన్నప్ప, రసూల్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి చంద్రమౌళి, చేనేత జిల్లా ప్రధాన కార్య దర్శి ఈశ్వరయ్య, సోపాల వీర, సంపత్ ,తదితర వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పది లక్షలతో సిసి రోడ్డు నిర్మాణం

ప్రజాభూమి ప్రతినిధి, వాకాడు



తిరుపతి జిల్లా వాకాడు మండల పరిధిలోని దుగరాజపట్నం,కొత్తూరు గ్రామాల్లో పది లక్షల రూపాయల వ్యయం తో సిసి రోడ్డు నిర్మాణ పనులు బుధవారం ప్రారంభమైనాయి. టిడిపి యువ నాయకుడు, సాఫ్ట్వేర్ ఇంజనీర్ కొప్పోలు సురేష్ సిసి రోడ్ల నిర్మాణ,నిర్వహణ బాధ్యతలు ను చేపట్టారు.నిర్మాణ పనులు పంచాయతీరాజ్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కిరణ్ పర్యవేక్షణలో జరుగుతున్నాయి.రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన గూడూరు శాసనసభ్యులు డాక్టర్ పాశం సునీల్ కుమార్ కు సురేష్ కృతజ్ఞతలు తెలిపారు.

# ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలమైన కూటమి ప్రభుత్వం

## రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం ఇంకా అమలు అవుతూనే ఉంది

## అభివృద్ధి అంటేనే జగన్ జగన్ అంటేనే అభివృద్ధి

## ప్రజా దర్బార్ లో ఎంపీ అవినాష్ రెడ్డి

ప్రజాభూమి,పులివెందుల టౌన్



ఇచ్చిన హామీలు అమలు చేయడంలో కూడా ప్రభుత్వం విఫలమైందని,రాష్ట్రంలో నిరుద్యోగులు నిరుద్యోగ భృతి కోసం ఎదురు చూస్తున్నారని, రాష్ట్రంలో రెడ్ బుక్కు రాజ్యాంగం ఇంకా అమలు అవుతూనే ఉందని, అభివృద్ధి అంటేనే జగన్ అంటేనే అభివృద్ధి అని, ప్రజా సమస్యల పరిష్కారమే వైకాపా లక్ష్యం అని ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి అన్నారు. బుధవారంఆయన నివాస ప్రాంగణంలో ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభు త్వం అధికారంలోకి వచ్చి 20 నెలలు కావస్తున్న రాష్ట్రంలో ఇంతవరకు అభివృద్ధి జరగలేదన్నారు. రాష్ట్రంలో ఇంకా వైకాపా నాయకుల పై దాడులు జరుగుతూనే ఉన్నాయన్నారు.కూటమి ప్రభుత్వం మాటల ప్రభుత్వమే అని చేతల ప్రభుత్వం కాదని ఆయన అన్నారు. రైతుల సమస్యలను గాలికి వదిలేసిన ప్రభుత్వం కూటమిప్రభుత్వం అన్నారు . రైతన్న పండించిన పంటకు గిట్టుబాటు ధర కూడా ప్రభుత్వం కల్పించలేదని ఆయన అన్నారు. ఎన్నికలకు ముందు నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి ఇంతవరకు ఇవ్వకపోవడం ఏమిటి అన్నారు. నిరుద్యోగులు నిరుద్యోగ భృతి కోసం ఎదురుచూస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు నుండి పెండింగ్లో ఉన్న పనులు ఇంతవరకు పూర్తి చేయడం లో విఫలమైందన్నారు. జగనన్న రాష్ట్రంలో 17 మెడికల్ కాలేజీలు నిర్మిస్తే వాటిని కూడా ప్రైవేట్ పరం చేయాలని కూటమి ప్రభుత్వం చూడడం దారుణమన్నారు.అంతకు ముందుగా పులివెందు లనియోజకవర్గం ప్రజలు ఇతర ప్రాంతాల ప్రజలు ఆయననుకలిసి వినతిపత్రాలను అందజేశారు. మరి కొంతమంది సమస్యలను ఆయనకు నేరుగా వివరించారు. ఆయన వారి సమస్యలను సావాదానంగా విని వారి సమస్యలను పరిష్కరింపజేసేందు కు కృషి చేస్తా అన్నారు. మరి కొంతమంది సమస్యలను అధికారులతో చరవాణిలో మాట్లాడి పరిష్కరింపజేశారు.

# బాబురావు రాజమండ్రి రాష్ట్ర పవర్‌లిఫ్టింగ్‌లో రజత పతకం గెలుపొందారు

ప్రజాభూమి, వేంపల్లె



స్థానిక శ్రీనివాస హైస్కూల్ భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడు టీ. బాబురావు, సీనియర్ పురుషుల 59 కిలోల బరువు విభాగంలో, ఫిబ్రవరి 14-15 తేదీన రాజమండ్రిలో జరిగిన




రాష్ట్ర స్థాయి పవర్‌లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్ లో అద్భుతమైన ప్రదర్శనతో రెండవ స్థానంలో నిలిచి రజత పతకం గెలుపొందారు. బాబురావు స్క్వాట్ లో 180 కిలోలు, బెంచ్ ప్రెస్ లో 82.5 కిలోలు, డెడ్‌లిఫ్ట్ లో 190 కిలోలు లిఫ్ట్ చేసి మొత్తం 452.5 కిలోలతో విజయం సాధించారు. కడప జిల్లాకు ప్రాతినిధ్యం వహించడానికి అవకాశం ఇచ్చినందుకు ఐఐఐటి ప్రొఫెసర్, జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ బాలగోవింద్ తివారీ కీ బాబురావు కృతజ్ఞతలు తెలిపారు. అధ్యాపకుడు మాట్లాడుతూ, "దీర్ఘకాలం ఆరోగ్యకరమైన జీవితం కోసం శారీరక వ్యాయామం చాలా ముఖ్యం. పిల్లలు అధికంగా సెల్‌ఫోన్ వాడకాన్ని తగ్గించి, క్రీడలపై దృష్టి పెట్టాలి" అని సూచించారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ కేశవులు మాట్లాడుతూ టి. బాబురావు భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి విద్యార్థులకు ప్రేరణగా నిలుస్తారని మేము ఆశిస్తున్నాము అని అన్నారు. అలాగే తోటి ఉపాధ్యాయులు ఈ విజయం పై హర్షం వ్యక్తం చేశారు.

# బత్యాల ఆదేశాలతో అరుంధతి వాడలోని విద్యార్థులకు సైకిళ్ళు పంపిణీ

ప్రజాభూమి, ఒంటిమిట్ట: కొద్దిరోజుల క్రితం కడప జిల్లా ఒంటిమిట్ట మండలం కొనరాజుపల్లి



పంచాయితీ అరుంధతి వాడలో పుట్టలో దొరికిన దేవతామూర్తుల విగ్రహాలను సందర్శించిన సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ బత్యాల చెంగలరాయుడు 10వ తరగతి విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ చేస్తానని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ ప్రకారం బుధవారం ఆయన సైకిళ్లు పంపించడం జరిగింది. అందులో భాగంగా 10వ తరగతి చదువుతున్న 10మంది విద్యార్థిని, విద్యార్దులకు మండల నాయకుల చేతుల మీదుగా సైకిళ్ళు పంపిణీ చేశారు. సైకిళ్ళు పంపిణీ పట్ల విద్యార్థులు ఆనందం వ్యక్తం చేస్తూ చెంగల్ రాయుడు కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ విద్యార్థుల ఇబ్బందులను గుర్తించి సైకిళ్ళు పంపిణీ చేయడం పట్ల అభినందనలు తెలిపారు. ఇచ్చిన మాటకు కట్టుబడే వ్యక్తి బత్యాల చెంగల్ రాయుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంటు మాజీ ఉపాధ్యక్షులు పుత్తా రామచంద్రయ్య, భగవాన్ రెడ్డి, ఒంటిమిట్ట మండల సీనియర్ టిడిపి నాయకుడు ఉన్నం కిరణ్ కుమార్ , విజయ్, చాన్ భాష, సుబ్బారెడ్డి, ఓబయ్య, గూండ్ల నాగేంద్ర బాబు, నాగయ్య, పుత్తా శివానంద, అవ్వారు రవిశంకర్, ప్రసాద్ మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

# మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి వివాహ మహోత్సవ పత్రికను అందజేసిన కాపుసంఘ నాయకులు

ప్రజాభూమి,పులివెందుల



పులివెందుల కాపు సంఘ నాయకుల ఆధ్వర్యంలో చిన్నకోట్ల ఆంజనేయులు కుమారుడు గురు సాయి తేజ వివాహ ఆహ్వాన పత్రికను మాజీ ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డికి తాడేపల్లిగూడెం లోని ఆయన నివాసంలో అందజేసి తప్పకుండా వివాహ వేడుకకు హాజరు కావాలని కోరారు. ఈ సందర్భంగా జగన్మోహన్ రెడ్డి వారి యోగక్షేమాలు అడిగి తెలు సుకుని అవకాశాన్ని బట్టి తప్పక హాజరవుతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పులివెందుల బలిజ సంఘం అధ్యక్షులు గూడూరు గురు ప్రసాద్, రాచనేని ఆంజనేయులు, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు అక్రమ లే అవుట్ లో వేసిన ప్లాట్లు కొని మోసపోవద్దు

## ఇచ్చిన గడువు లోపల అక్రమ లే అవుట్‌లలోని ప్లాట్లను క్రమబద్ధీకరించుకోవాలన్న మున్సిపల్ కమిషనర్

ప్రజాభూమి,పులివెందుల



పులివెందుల మున్సిపాలిటీ పరిధిలో ప్రజలు అనధికార లేఔట్లలో వేసిన ప్లాట్లు కొని మోసపో వద్దు అని మున్సిపల్ ఇంచార్జ్ కమిషనర్ ముని కుమార్ అన్నారు బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఆయన పట్టణ ప్రణాళికా సిబ్బందితో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలి టీలో ఎక్కడైనా అనధికార లేఔట్లు వేయకుండా చర్యలు చేపట్టాలని ఆయన టౌన్ ప్లానింగ్ అధికారులకు సూచించారు అలాగే 30-6 - 2025 లోపు ఏర్పడిన అనధికార లేఔట్లలో అన్ని ప్లాట్లు 23-04-2026 లోపు క్రమబద్ధీకరణ అయ్యేలా చర్యలు చేపట్టాలని వార్డు పట్టణ, ప్రణాళికా కార్యదర్శులకు ఆదేశించారు. ప్రజలు అక్రమ లేఔట్ లో ప్లాట్లు కొని మోసపోవద్దు అని అలాంటి లేఔట్లలో కొన్న ప్లాట్లకు ఇంటి నిర్మాణ అనుమతి మంజూరు చేయబడదని, అలాగే లేఔట్లలో మౌలిక సదుపాయాలు కూడా ఏర్పాటు చేయమని ఆయన తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్

ప్రజాభూమి,పులివెందుల


ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ కానిస్టేబుల్ శ్రీనివాసులు రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ సంఘటన పులివెందులలో చోటుచేసు కుంది. హెడ్ కానిస్టేబుల్ రోడ్డుపై వెళ్తుండగా అతి వేగంగా వచ్చిన ద్విచక్ర వాహనం ఢీకొనడంతో కాలుకు తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు కానిస్టేబుల్ శ్రీనివాసులను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు అనంతరం మెరుగైన వైద్యం కోసం కడపకు తరలించినట్లు పోలీసులు తెలిపారు. ఈ సంఘటనపై దర్యాప్తు చేపట్టి చర్యలు చేపడతామని పోలీసులు తెలిపారు

# ఇంద్రకీలాద్రిపై వైభవంగా ద్వాదశి ప్రదక్షిణలు









ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ

విజయవాడ, ఇంద్రకీలాద్రిపై వేంచేసియున్న శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానంలోని శివాలయంలో నేడు రాత్రి 7 గంటలకు ద్వాదశి ప్రదక్షిణలు అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో దేవస్థాన ధర్మకర్తల మండలి అధ్యక్షులు బొర్రా రాధాకృష్ణ (గాంధీ) దంపతులు, ఆలయ కార్యనిర్వహణాధికారి వివో మరియు స్పెషల్ గ్రేడ్ డెప్యూటీ కలెక్టర్ రామచంద్ర సీనా నాయక్ దంపతులు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు ఆవారు శ్రీనివాసరావు, పద్మావతి, సరోజిని పద్మశేఖర్, మరియు సరిత తదితరులు ఉత్సాహంగా పాల్గొని స్వామివారికి ప్రదక్షిణలు గావించారు. అనంతరం అధికారులు మాట్లాడుతూ, ద్వాదశి ప్రదక్షిణల అనంతరం అద్దాల మండపంలో స్వామివార్లకు పవళింపు సేవ ప్రారంభమవుతుందని తెలిపారు. ఈ సేవ మూడు రోజుల పాటు ఏకాంత సేవగా అత్యంత శాస్త్రోక్తంగా నిర్వహించబడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, అధికారులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## మెమోరీజ్ రెస్టారెంట్'ను ఆదరించి ప్రోత్సహించండి

### అమలాపురం ఎం.పీ హరీష్ బాలయోగి

ప్రజాభూమి ప్రతినిధి కాకినాడ

కాకినాడ మెయిన్ రోడ్లో నూతనంగా ప్రారంభమైన మెమోరీజ్ రెస్టారెంట్'ను ఆదరించి ప్రోత్సహించాలని అమలాపురం పార్లమెంటు సభ్యుడు గంటి హరీష్ మాధుర్ బాలయోగి సూచించారు. మిత్రులందరు కలిసి నూతనంగా ఈ వ్యాపారాన్ని ప్రారంభించారని ఆ వ్యాపార అభివృద్ధికి సహకరించాలని కోరారు. బుధవారం మెయిన్ రోడ్ అపోలో ఆసుపత్రి సమీపంలో మెమోరీజ్ రెస్టారెంట్'ను బాలయోగి ప్రారంభించి రుచులను ఆస్వాదించారు. హైదరాబాద్ తరహాలో ఇక్కడ ఈ రెస్టారెంట్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. మొదటి అంతస్తులో మద్యం దుకాణం ఉన్నా ఫ్యామిలీలకు ఎటువంటి ఆటంకం లేకుండా రెస్టారెంట్ పలు జాగ్రత్తలతో నిర్వహించాలని సూచించారు. త్వరలోనే విజయవాడలో ఈ తరహా రెస్టారెంట్ ప్రారంభిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మారుతి, పృథ్వీరాజ్, బెజవాడ బేబక్క, అభినవ్ తదితరులు పాల్గొన్నారు.

## అధిక ఒత్తిడితో ఉద్యోగుల ప్రాణాలతో ప్రభుత్వం చెలగాటమా

### సచివాలయం ఉద్యోగుల జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ మహబూబ్ బాషా




ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పని చేస్తున్న సచివాలయ క్యాడర్ ఉద్యోగులు తీవ్రంగా పనిభారం భరించలేక శారీరక, మానసిక ఆరోగ్య సమస్యలతో సతమత మవుతున్నామని దానికి నిరసన గా కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తున్నట్లు సచివాలయం ఉద్యోగుల జె. ఏ.సీ రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ మహబూబ్ భాషా పేర్కొన్నారు. స్థానిక శారదాంబ ఆలయం వద్ద ర్యాలీ ప్రారంభించి మున్సిపల్ అదనపు కమిషనర్ టి. సుధాకర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ, వార్డు సచివాలయాల్లో పనిచేస్తున్న ఉద్యోగులు అపూర్వమైన పనిభారంతో తీవ్ర మానసిక ఒత్తిడిని ఎదుర్కొంటున్నారని క్షేత్రస్థాయి నుంచి ఆందోళనకర సంకేతాలు వెలువడుతున్నాయి. ఉదయం కార్యాలయం ప్రారంభమయ్యేలోపే మొదలయ్యే అధికారిక ఫోన్ కాల్స్, రోజంతా వరుస సమీక్ష సమావేశాలు, మధ్య మధ్యలో వీడియో సమావేశాలు, సాయంత్రం నివేదికల పరిశీలన, రాత్రి వరకూ సూచనలు ఇలా పని గంటలకు ఎలాంటి హద్దుల్లేకుండా సాగుతున్న పర్యవేక్షణ ఉద్యోగుల వ్యక్తిగత జీవితాన్ని పూర్తిగా ప్రభావితం చేస్తోందని వారు వాపోతున్నారు. దీనికి తోడు 101 సచివాలయం పేరుతో నిరంతర ఫాలోఅప్స్, ఎస్ జి ఎస్ డబ్ల్యూ మూడు అంచెల వ్యవస్థ ద్వారా పునరావృత నివేదికలు, నోడల్ అధికారులు, ప్రత్యేక అధికారుల ద్వారా సమాంతర ఆదేశాలు రావడంతో ఒకే పనికి అనేక చోట్ల సమాధానం చెప్పాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఒకే సమాచారం పదే పదే పంపించాల్సి రావడంతో అసలు ప్రజాసేవ కంటే నివేదికల తయారీకే ఎక్కువ సమయం వెచ్చించాల్సి వస్తోందని ఉద్యోగులు చెబుతున్నారు.ఇదే సమయంలో రేషనలైజేషన్ ప్రక్రియ పేరుతో అనధికారిక డిప్యూటేషన్లు పెరిగాయని, ముందస్తు సమాచారం లేకుండా పోస్టింగ్‌లు మార్చడం, కుటుంబాలకు దూరంగా పంపించడం వల్ల తీవ్ర మానసిక ఒత్తిడి ఎదురవుతోందని ఆవేదన వ్యక్తమవుతోంది. తక్కువ వేతనాలు, అధిక పనిభారం, స్పష్టత లేని పదోన్నతులు, సెలవులు అందని పరిస్థితి ఇవన్నీ కలిసి ఉద్యోగుల మనోబలాన్ని క్షీణింపజేస్తున్నాయి. ఈ పరిస్థితి కొనసాగితే చివరికి ప్రజలకు అందాల్సిన సేవల నాణ్యతపైనా ప్రతికూల ప్రభావం పడుతుందన్న ఆందోళన వ్యక్తమవుతోంది.ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం క్షేత్రస్థాయి వాస్తవాలను పరిగణనలోకి తీసుకుని పని గంటలకు స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేయాలని, అనవసర సమావేశాలు మరియు పునరావృత నివేదికలకు కత్తెర వేయాలని, రేషనలైజేషన్‌లో పారదర్శకత పాటించాలని, అనధికారిక డిప్యూటేషన్లకు అడ్డుకట్ట వేయాలని ఉద్యోగులు డిమాండ్ చేస్తున్నారు. అలసిపోయిన ఉద్యోగితో సమర్థవంతమైన పాలన సాధ్యం కాదని, ఉద్యోగుల సంక్షేమమే ప్రజాసేవల మెరుగుదలకు పునాదని వారు స్పష్టం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో తాతాజీ, పి. సతీష్ కుమార్, పెద్ద ఎత్తున ఉద్యోగులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి చెస్ పోటీలకు 'పురం' విద్యార్థులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్

పట్టణంలోని స్పార్టన్ చెస్ అకాడమీకు చెందిన ఆరు మంది క్రీడాకారులు రాష్ట్ర స్థాయి చెస్ పోటీలకు అర్హత సాధించారు. ఆంధ్రప్రదేశ్ క్రీడల అభివృద్ధికై శాప్ క్రీడా లీగ్ పోటీలు-2026 ధర్మవరంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అండర్ 13, 15, 17, 19 విభాగాల్లో పోటీలు జరిగాయి. ప్రతి విభాగం నుంచి ఇద్దరు క్రీడాకారులను రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు శాప్ డైరెక్టర్ కిషోర్ తెలిపారు. ఇందులో భాగంగా పట్టణానికి చెందిన రుషిత అండర్-13 బాలికల విభాగంలో మొదటి స్థానం, అండర్-13 బాలురలో నిఖిలేంద్ర మొదటి స్థానం, మిథున్ పెద్దన్న ద్వితీయ స్థానం, అండర్-15 బాలికల విభాగంలో కే.భవ్య సహస్ర మొదటి స్థానం, అండర్-15 బాలుర విభాగంలో మహాన్ పెద్దన్న మొదటి స్థానం, అండర్-17 బాలురలో వేణు తేజ మొదటి స్థానంలో నిలిచి రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించినట్లు జిల్లా శాప్ డైరెక్టర్ కిశోర్, చెస్ కోచ్ ఆరీపుల్లాలు తెలిపారు. వీరు తిరుపతిలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో ఈ నెల 21, 22 పోటీల్లో పాల్గొంటారని తెలిపారు.




# అంగరంగ వైభవంగా అనంతపురం గంగమ్మ తల్లి జాతర

**భక్తుల కోలాహాలం నడుమున ఊరేగింపుగా గంగ జాతరకు చేరిన చాగలగుట్టపల్లె గంగమ్మ దేవత అమ్మవారు**

**లక్షలాది మంది భక్తులు తరలిరావడంతో దారులన్నీ గంగజాతర వైపే.. పట్టు వస్త్రాలు సమర్పించిన మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి**

**సంతానాన్ని ప్రసాధించవమ్మ అంటూ వరపడిన మహిళలు ..**

**ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన చాందిని బండ్లు**

**భక్తుల దాహార్తిని తీర్చిన జర్నలిస్టులు, మానవతా స్వచ్ఛంద సేవాసంస్థ ..**

**భక్తులను ఆకట్టుకున్న చెక్కభజన, కోలాటం .**

**జబ్బర్దస్ , ఆర్కెస్ట్రా తో ఉర్రుతలూగిన యువత..**

ప్రజాభూమి బ్యూరో అన్నమయ్య

ఏడాదికి ఒకసారి జరిగే గంగమ్మ దేవత జాతరకు, లక్షలాది మంది భక్తులు తరలి రావడంతో అశేష భక్తజన సందోహంతో జాతర ప్రాంగణం భక్తులతో కిక్కిరిసింది. బుధవారం ప్రారంభమైన గంగమ్మ దేవత జాతరకు అధిక సంఖ్యలో భక్తులు తరలిరావడంతో దారులన్నీ జాతర వైపే కదిలాయి. దీంతో ఒక్కసారిగా గంగమ్మ దేవత జాతర జన జాతర గ మారింది. వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేక అలంకరణలో శ్రీ శ్రీ అనంతపురం గంగమ్మ దేవత అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు కోరిన కోర్కెలు తీర్చే



కొంగు బంగారంగా విరాజిల్లుతూ దర్శనమిచ్చిన అనంతపురం గంగమ్మ దేవత ను భక్తులు కరుణించి కాపాడు అమ్మ అంటూ మొక్కుకున్నారు. ఊరూరా బోణాలుతో మొక్కు లు చెల్లింపు ...కస్తూరి రాజుగారిపల్లె గ్రామం చాగల గుట్టపల్లె అమ్మవారిని పూజాది కార్యక్రమాల అనంతరం అర్ధ రా త్రి సమయంలో ఆరు బ యట ఉంచారు. సాంప్ర దాయ బద్ధంగా పళ్ళు కృష్ణారెడ్డి, రఘునాథరెడ్డి కుటుంబ సభ్యులు మొదటి బోనంగా అమ్మవారికి జంతు బలులను సమర్పిం చారు. జాగా రం కు తరలిన భక్తులు అమ్మవారికి కొబ్బరికాయలు కొడుతూ బోనాలు సమర్పించి మొక్కలు చెల్లించారు. జాగారం కు వచ్చిన భక్తులకు అదే గ్రామానికి చెందిన దాతలు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. తెల్లవారుజామున మూడు గంటలకు బయలుదేరిన అమ్మవారు అప్పలరాజుగారిపల్లె , ఎస్సికా లనీ, మార్లవాండ్ల పల్లె, మర్రిచెట్టు , చౌటుపల్లె గ్రామాల మీదుగా అత్యంత అంగరంగ వైభ వంగా అమ్మవారి ఊరేగింపు సాగింది. ఈడిపల్లె గౌడ్లు కళ్ళు సాంగ్యంతో అమ్మవారిని ఆలయం లోకి తీసుకెళ్ళుతూ సంతానం కోసం వరపడిన మహిళ లు మీదుగా అమ్మవారిని ఆలయంలోకి చేర్చారు. వరపడిన మహిళలకు సిద్దుల పూజ అనంతరం సిద్దుల ప్రసాదమును అందజేసి భక్తు ల కు అమ్మవారి సర్వదర్శనాన్ని కల్పిం చారు. లక్షలాది మంది భక్తులు తరలి రావడంతో ఆలయ ప్రాంగణంతో పాటు క్యూ లైన్లు భక్తులతో కిక్కిరిసిపోయాయి. పట్టు వస్త్రాలు సమర్పించిన మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డిఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా క్రీడ యువజన శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సోదరుడు రాయచోటి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి గంగమ్మ తల్లి దేవతకు పట్టు వస్త్రాలు సమర్పించి మొక్కలు తీర్చుకున్నారులక్కిరెడ్డిపల్లె జర్నలిస్టులతో పాటు మానవతా స్వచ్ఛంద సంస్థ, రాయచోటి మురళి కోచింగ్ సెంటర్ ఆధ్వర్యంలోనూ నీళ్ల ప్యాకెట్లు మజ్జిగ ప్యాకెట్లు, నీళ్ల బాటిల్ లు పంపిణీ చేసి ఒకింత భక్తుల దాహార్తిని తీర్చడంలో ప్రధాన పాత్ర పోషిం చారు. చాందిని ,కుంకుమ బండ్లు భక్తులను ఆకర్షింప చేశాయి. జాతరలో ఏర్పాటుచేసిన చెక్క భజన, కోలాటం, ఆర్కెస్ట్రా, జబర్దస్త్, రేలారే రేలా వంటి సాంస్కృతిక కార్యక్రమాలు యువతను ఉర్రూతలూగించాయి. ఈ సంవ త్సరం రూ. 300 దర్శనాన్ని ఏర్పాటు చేయ డంతో విఐపి, వీఐపీల వారికి సులభతరంగా అమ్మవారి దర్శనం కలిగినట్లు అయింది. అమ్మవారి అలంకరణ ప్రత్యేక ఆకర్షణగా నిలవడంతో దాతలు కడప సూర్య ఆసుపత్రి వైద్యులు దీనకర్ రెడ్డి సహకారం మరువలేనిదని ప్రత్యేక అధికారి శ్రీనివాసులు , మదన్మోహన్, ఆదిములం చంద్ర, శివ శంకర్ రెడ్డి లు అభినందించారు. జాతరలో ఎన్నడు లేనంత విధంగా మిఠాయి అంగల్లు ,శీతల పానీయాలు దుకా ణాలు తో పాటు చెరుకుల బండ్లు ఎక్కువగా కనిపించాయి. డి.ఎస్.పి కృష్ణ మోహన్ ,లక్కిరెడ్డిపల్లె సిఐ కృష్ణంరాజు నాయక్ , లక్కిరెడ్డిపల్లె ఎస్సై డి. శోభ ముందస్తుగా ఎక్కడికక్కడ ట్రాఫిక్కు అంతరాయం లేకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయడంతో ఇబ్బందులు తలెత్తకుండా చూశా రు. ఎండలు తీవ్రత మొదలవడం తో తాగునీటికి ఇబ్బందులు లేకుండా ఆలయ అధికారులు ప్రత్యేక ట్యాంకర్లును ఏర్పాటు చేసి భక్తుల కు తాగునీటి సౌకర్యం కల్పించారు. రెండు డ్రోన్, 20 సీసీ కెమెరాలు నిఘాలో జాతరను పోలీసులు పర్యవేక్షణ చేపడుతూ ఎక్కడికక్కడ ఇబ్బందులు తలెత్తకుండా ముందుకు సాగారు. మొక్కులు ఉన్నవారు అమ్మవారికి బోనాలు సమర్పించడంతోపాటు తలనీలాలు అర్పించారు. ఈ కార్యక్రమంలో లక్షలాది మంది భక్తులు, మహిళలు పాల్గొన్నారు.











## రోడ్లు, డ్రైనేజీల ఆక్రమణలపై కఠిన చర్యలు తప్పవు

### కాకినాడ నగరపాలక కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ

ప్రజాభూమి ప్రతినిధి కాకినాడ

కాకినాడ నగరంలో రోడ్లు, డ్రైనేజీలను ఆక్రమించి ప్రజలకు ఇబ్బందులు కలిగించే విధంగా వ్యాపారాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని నగర పాలక సంస్థ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ స్పష్టం చేశారు. బుధవారం నగరంలోని ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలోని రైతుబజారును ఆయన అధికారులతో కలిసి ఆకస్మికంగా పరిశీలించారు.పర్యటన సందర్భంగా కొంతమంది వ్యాపారులు తమకు కేటాయించిన స్థలాన్ని దాటి డ్రైనేజీపైగా రోడ్డుపైకి వచ్చి వ్యాపార సముదాయాలను ఏర్పాటు చేసుకున్నట్లు కమిషనర్ గుర్తించారు. దీనిపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన ఆయన, వెంటనే ఆ ఆక్రమణలను తొలగించాలని టౌన్ ప్లానింగ్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.రోడ్లపై, డ్రైనేజీలను దాటి ముందుకు వచ్చి ప్రజలకు ఇబ్బంది కలిగించే రీతిలో వ్యాపారాలు నిర్వహించడం అనుమతించబోమని కమిషనర్ సత్యనారాయణ స్పష్టం చేశారు. వ్యాపారులు వారికి కేటాయించిన ప్రదేశాల్లోనే వ్యాపారం చేసుకోవాలని, రహదారులపైకి విస్తరించి ట్రాఫిక్‌కు, పాదచారులకు ఇబ్బందులు కలిగిస్తే చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని నియమ నిబంధనలను ఖచ్చితంగా అమలు చేస్తామని తెలిపారు. అలాగే ఆర్టీసీ కాంప్లెక్స్ వెలుపల ఉన్న పబ్లిక్ టాయిలెట్స్‌ను మరమ్మతులు చేసి తిరిగి వినియోగంలోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నగర పరిశుభ్రత, ప్రజా సౌకర్యాల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని చెప్పారు.నగరంలో వీధి కుక్కల సమస్యను నివారించేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు కమిషనర్ తెలిపారు. ఈ బృందాలు కుక్కలను పట్టుకుని యాంటి బర్త్ కంట్రోల్ సెంటర్‌కు తరలిస్తున్నాయని, సమస్యను శాశ్వతంగా పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు.ఈ పర్యటనలో ఎస్ ఈ పి. వెంకట్రావు, ఈఈ మచ్చారావు, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృథ్వీచరణ్, డీఈలు రత్నమాల, లక్ష్మీనారాయణ, టిపిఎస్ రామ్మోహన్, శానిటేషన్ సూపర్వైజర్ నాయుడు, శానిటేషన్ ఇన్స్పెక్టర్ సుదర్శన్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో మహిళలకు, చిన్నారులకు భద్రత కరువవుతుంది



**ప్రభుత్వం మహిళల కోసం చిన్నారుల కోసం ఇంకా ప్రత్యేకమైన చట్టాలు తేవాలి**

**దళిత ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కోలాప్రసాద్**

ప్రజాభూమి,పులివెందుల

రాష్ట్రంలో మహిళలకు చిన్నారులకు భద్రత కరువవుతున్నదని, దళిత ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కోలాప్రసాద్ అన్నారు. బుధవారం ఆయన కార్యాలయంలో మాట్లాడుతూ మదనపల్లి టౌన్ నీరుగుటపల్లిలో 7 సంవత్సరాల చిన్నారి రిషిక ప్రియను అతి దారుణంగా హత్య చేసిన ఘటన త్రివర దిగ్భ్రాంతికి గురిచేసిందని ఆయన అన్నారు.మహిళా, బాలికల భద్రతపై ప్రభుత్వం పదేపదే హామీలు ఇస్తున్నప్ప టికీ కులవర్ధన్ లాంటి నీచులకు భయం లేకుండా పోయిందన్నారు. బాధిత కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.అలాగే రాష్ట్రవ్యాప్తంగా బాలికలు, మహిళల భద్రత కోసం ప్రత్యేక మానిట రింగ్ వ్యవస్థ, అత్యవసర స్పందన బలగాలు, పోలీసు సమన్వయాన్ని బలోపేతం చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రంలో మహిళల కు చిన్నారులకు భద్రత ఉండాలంటే ప్రభుత్వం ఇంకా కఠినమైన శిక్షలను తీసుకురావాలన్నారు.

## రికార్డుల్లో గందరగోళానికి చెక్

**-ఎన్నికల క్లెయింలు త్వరతగితిన పరిష్కారించాలి**

**-ఆకస్మిక తనిఖీలో జేసీ మౌర్య భరద్వాజ్**



ప్రజాభూమి, హిందూపురం టౌన్

భూ రికార్డుల గందరగోళానికి చెక్ పెట్టడానికి అవసరమైన చర్యలు తీసుకొంటున్నట్లు జాయిన్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ పేర్కొన్నారు. బుధవారం హిందూపురం తహసీల్దార్ కార్యలయాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం. మౌర్య భరద్వాజ్ ఆకస్మికంగా తనిఖీ చేసి భూ రికార్డుల వ్యవస్థపై క్షుణ్ణంగా సమీక్ష నిర్వహించారు. భూ నమోదు, మ్యూటేషన్ ప్రక్రియల్లో పారదర్శకతకు ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులకు స్పష్టం చేశారు. వెబ్ ల్యాండ్ అడంగల్లో క్లెయిమ్ చేయని భూములు, ఇతరుల పేరిట నమోదైన భూములు, పట్టాదారు వివరాలు, మిగులు భూముల అంశాలను ప్రత్యేకంగా పరిశీలించారు. 12, 13 కాలమ్స్ లో గతంలో నమోదైన వివరాలను అధికారులు సమగ్రంగా సమీక్షించి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. సందేహాస్పద భూముల విషయంలో గ్రామ సభలు నిర్వహించి, రైతుల నుండి అవసరమైన డాక్యుమెంట్లు స్వీకరించాలని సూచించారు. ఈసీ, ఆర్ఎఆర్ (అడంగల్) రికార్డులు, కార్యాలయ దస్తావేజులు పరిశీలించి, భూమి అనుభవంపై పక్కా రైతుల స్టేట్ మెంట్లు తీసుకోవాలని తెలిపారు. పూర్తిస్థాయి విచారణ అనంతరం అర్హులైన వారికి వెబ్ ల్యాండ్ మ్యూటేషన్ ప్రక్రియను ఉచితంగా పూర్తి చేస్తామని ప్రకటించారు. అదే సమయంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ లో భాగంగా 2002 ఓటరు జాబితా ప్రస్తుత ఓటరు జాబితా మ్యాపింగ్ చేయడం, డెమోగ్రాఫికల్ సిమిలర్ ఎంట్రీలను గుర్తించడం, ప్రతిరోజూ వచ్చే ఎలక్షన్ క్లెయింలను వేగంగా పరిష్కరించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ తనిఖీలో తహశీల్దార్ వెంకటేష్, డిప్యూటీ తహశీల్దార్ మైనుద్దీన్, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున, సర్వేయర్ సురేష్ కుమార్, విఆర్ఓలు పాల్గొన్నారు.

Printed by MOHANEESWAR PUBLICATIONS Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at West Godavari and published at D. No.11-12-124, Nawabpetcolony,3rd Division, Eluru editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY .RNI NO:APTEL/25/A1219.cell:9502116677.

ప్రజాభూమి
జనరల్ 13
గురువారం 19, ఫిబ్రవరి 2026



# నూజివీడు డివిజన్ అభివృద్ధిపై కలెక్టర్ దిశానిర్దేశం

ప్రజాభూమి ప్రతినిధి - నూజివీడు

నూజివీడు డివిజన్‌ను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ పెంచాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి సబ్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్నకు సూచించారు. బుధవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో జరిగిన సమీక్షలో విద్య, వైద్యం, సంక్షేమ కార్యక్రమాల అమలు, ప్రభుత్వ పనుల పురోగతి, పాఠశాలలు - ఆసుపత్రుల్లో సేవల మెరుగుదల, ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఆకస్మిక తనిఖీలతో సిబ్బందిలో జవాబుదారీతనం పెంచి, ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ అందేలా చూడాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

## ప్రతి రైతు విధిగా ఫార్మర్ ఐడి పొందాలి

### జిల్లా వ్యవసాయాధికారి షేక్ హబీబ్ బాషా

ప్రజాభూమి - బుట్టాయగూడెం



ప్రతిరైతు తప్పనిసరిగా ఫార్మర్ గుర్తింపు కార్డు పొందాలని జిల్లా వ్యవసాయ అధికారి షేక్ హబీబ్ భాషా తెలిపారు. మండలంలోని బుట్టాయిగూడెం, బూసరాజుపల్లిలలో బుధవారం భాషా పర్యటించారు. రైతులు సాగు చేస్తున్న పొగాకు, తదితర పంటలను పరిశీలించి, రైతులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫార్మర్ ఐడి ప్రతి రైతుకు అత్యవసరం అన్నారు. ఫార్మర్ ఐడి పొందిన రైతులు ప్రభుత్వ అందించే సంక్షేమ పథకాలకు, పలు రాయితీలకు అర్హత సాధించినట్లు అవుతుందన్నారు. అనంతరం జరిగిన రైతుసేవా కేంద్రం అసిస్టెంట్స్ సమావేశంలో జిల్లా వ్యవసాయాధికారి హబీబ్ బాషా మాట్లాడుతూ ఆర్ఎస్ కె అసిస్టెంట్స్ 100% ల్యాండ్ పార్సిల్స్ బుకింగ్ చేయాలని, ఫార్మర్ ఐడి, పంట నమోదు చేయలని సూచించారు. ఫార్మర్ ఐడి ద్వారా అవసరమైన పురుగుమందులు, ఎరువులు త్వరితగతిన రైతులు పొందవచ్చు అని చెప్పారు. ఈ కార్యక్రమంలో కోట రామచంద్రపురం ఏడిఏ పీజీ బుజ్జిబాబు, మండల వ్యవసాయాధికారిణి ఎం.ప్రియాంక, తదితరులు హాజరయ్యారు.


## విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలి

ప్రజాభూమి ప్రతినిధి - ఆగిరిపల్లి



విద్యార్థులు క్రమశిక్షణతో జీవిస్తూ ఉన్నత లక్ష్యాలు నిర్దేశించుకొని అందుబాటులో ఉన్న అవకాశాలు, వసతులు, వనరులను సద్వినియోగం చేసుకోవాలని పూర్వ కేంద్ర ప్రత్యక్ష పన్నుల మండలి అధ్యక్షుడు, పూర్వ కేంద్ర అప్రమత్తత కమిషన్ అధిపతి కె.వి. చౌదరి అన్నారు. ఆగిరిపల్లిలో హీల్ స్వచ్ఛంద సంస్థ వార్షికోత్సవ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన 25 మందికి కృత్రిమ కాళ్లు అందజేశారు. చదువులు, క్రీడల్లో ప్రతిభ చూపిన విద్యార్థినీ-విద్యార్థులకు జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలు బహూకరించారు. కార్యక్రమంలో హీల్ వ్యవస్థాపక అధ్యక్షుడు డా. కోనేరు సత్య ప్రసాద్‌తో పాటు దాతలు, నిర్వాహకులు పాల్గొన్నారు.

## శ్రీ భద్రకాళి వీరభద్ర స్వామి వారి దేవస్థానం వద్ద ముగ్గులు పోటీలు



ప్రజభూమి ప్రతినిధి - పాలకొల్లు

శ్రీ భద్రకాళి వీరభద్ర స్వామి వారి దేవస్థానం వద్ద ముగ్గులు పోటీలు జరిగినవి ఈ కార్యక్రమంలో ఫస్ట్ సెకండ్ థర్డ్ ప్రైజ్లను తీయడం జరిగినది వీరికి ఆదివారం 11 గంటలకు ఆలయం వద్ద అన్న సమారాధన కార్యక్రమం జరుగును ఆ కార్యక్రమంలో ఇవ్వబడును ఈ కార్యక్రమాలకు జడ్జిగా వచ్చినవారు రాష్ట్ర బిజెపి మహిళా యువమోర్చా ఉపాధ్యక్షురాలు అల్లూరి పద్మ వర్మ వీర డెంటల్ డాక్టర్ మల్లుల జ్ఞానేశ్వర్ గారు, బల్ల లీలావతి గారు జడ్జిలుగా వ్యవహరించారు ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు వట్టం గణేశ్వరరావు, ధర్మకర్త బాసిన గుణేశ్వరరావు, కార్యదర్శి మానెం బసవరాజు, ట్రెజరర్ బాసిన సత్యనారాయణ, బాసిన రాజు, యర్రా శివాజీ, బాసిన మోహన్ యర్రా బాబి వట్టం కిరణ్, బాసిన భార్గవి, మానెం గంగాభవాని, బాసిన గాయత్రి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జేఈఈ మెయిన్స్ ఎంట్రన్స్ పరీక్షల్లో సత్తా చాటిన శ్రీ విశ్వ కళాశాల విద్యార్థులు



ప్రజాభూమి ప్రతినిధి - పాలకొల్లు

2026 సంవత్సరంలో జరిగిన జేఈఈ మెయిన్స్ ఎంట్రన్స్ పరీక్షల్లో ఈనెల 16వ తేదీన విడుదలైన ఫలితాలలో పాలకొల్లు శ్రీ విశ్వ కాలేజీ విద్యార్థులు పాలకొల్లు పట్టణ స్థాయిలో వరుసగా నామన సూర్య 98.27 పర్సంటై ల్ తో ప్రథమ స్థానంలో నిలవగా చెల్లుబోయిన దివ్య తేజ్ 96.30 ఎర్రచరణ్ శివ బాలాజీ 95.49 పర్సంటేజ్ సాధించి ప్రతిభ చాటారని శ్రీ విశ్వ విద్యాసంస్థల చైర్మన్ కర్రి ధర్మరాజు డైరెక్టర్ పేర్నిడి సూర్యనారాయణ డిన్ రావిపాటి రాజాబాబు మరియు కళాశాలల ప్రిన్సిపాల్ గొట్టుముక్కల శ్రీనివాసరాజు, ఏలూరి శేషగిరిరావు తెలియజేశారు.

# తునికాకు ప్రూనింగ్ పనులను ప్రారంభించాలి

ప్రజాభూమి ప్రతినిధి - చింతూరు



2026 తునికాకు సేకరణ పనులు ప్రూనింగ్ ప్రారంభించాలని 2012 నుండి తునికాకు సేకరించిన కట్టలకు ప్రభుత్వం ప్రకటించిన బోనుసును కార్మికులకు చెల్లించాలని కోరుతూ సిపిఎం పోలవరం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చింతూరు ఫారెస్ట్ డివిజన్ కార్యాలయం వద్ద ఆందోళన నిర్వహించడం జరిగినది. బుధవారం నాడు చింతూరు సిపిఎం పార్టీ కార్యాలయం నుండి చింతూరు సెంటర్ మీదుగా కార్మికులను ప్రదర్శనగా ఫారెస్ట్ డివిజన్ కార్యాలయం చేరుకోవడం జరిగిన కార్యాలయం వద్ద కార్మికులకు 2026 తునికాకు సేకరణ ప్రూనింగ్ పనులు గ్రామాల్లో చేపట్టాలని పెండింగ్ బోనస్ ని చెల్లించాలని నినాదాలు చేస్తూ నిరసన తెలియజేసినారు. అనంతరం కార్యాలయం సూపరిండెంట్‌కి తునికాకు సేకరణ పెండింగ్ బోనస్ చెల్లించాలని కోరుతూ వినతి పత్రాన్ని అందించడం జరిగినది అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సున్నం రాజులు, జిల్లా కమిటీ సభ్యులు సిసం సురేష్ లో మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో తునికాకు సేకరణ స్థానిక గిరిజన గిరిజనేతర పేదలకు ప్రధాన ఆదాయ వనరుగా ఉన్నదని ప్రభుత్వం తునికాకు సేకరణ పై నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తుందని దీని ఫలితంగా ఈ ప్రాంత ప్రజలకు ఆదాయాన్ని నష్టపోతారని తక్షణమే టెండర్లను పూర్తి చేసి ప్రభుత్వం పనులు చేపట్టాలని కోరారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న సహజ వనరులు కొండలు, గుట్టలు జల వనరులు ఇతర సహజ సంపదపై కార్పొరేట్ సంస్థల కు అధికారాన్ని ధారాధత్వం చేసేదానికి చట్టాలు మార్చి స్థానికంగా ఉన్న ఆదివాసి హక్కులను దెబ్బతీస్తాయి కానీ పేదలకు వెనుకబడినటువంటి వర్గాలకు న్యాయం చేసేటటువంటి చర్యలు చేపట్టడంలో నిర్లక్ష్యం వాయిస్తున్నాయని అన్నారు అంతేకాకుండా ఏజెన్సీ ప్రాంతంలోని నివసిస్తున్న గ్రామాల ప్రజానీకానికి రోడ్లు విద్యుత్ సౌకర్యాలు మరియు త్రాగునీటి ఇతర ప్రభుత్వ విద్యాసంస్థ ల్లో లాంటి ఏర్పాటు చేయడానికి రిజర్వు ఫారెస్ట్ పేరుతో అడ్డు చెబుతూ అభివృద్ధికి ఆటంకం కలిగిస్తున్నటువంటి విధానాలు ప్రభుత్వం వైపు నుంచి ఉన్నాయని తక్షణమే ఏజెన్సీ ప్రాంతంలోని రోడ్లు నిర్మాణానికి ప్రభుత్వ అనుమతులు మంజూరు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు, ప్రభుత్వం 2012 నుంచి తునికాకు సేకరించినటువంటి కార్మికులకు బోనస్ రూపం లో రావలసిన 500 కోట్ల రూపాయలను చెల్లించకుండా తన ఖజానాల్లో నిలువ చేసుకొని కష్టపడిన కార్మికులకు అన్యాయం చేస్తుందని తక్షణమే పెండింగ్ బోనస్‌ని విడుదల చేసి కార్మికులకు అందించాలని అన్నారు తునికాకు కట్ట రేటును ఐదు రూపాయలుగా ప్రకటించి కార్మికులకు కష్టానికి విలువ పెంచాలని ఈ ప్రాంతంలోని తునికాకు సేకరణ కార్మికులకు ప్రమాదం జరిగితే 20 లక్షల రూపాయలు చెల్లించే విధంగా ఫారెస్ట్ అధికారులకు తినుగాకు సేకరణ విధానాన్ని రూపొందించి కార్మికులకు న్యాయం చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా నాయకులు స్వయం చినబాబు, మండల నాయకులు పోడియం లక్ష్మణ్, చింతా రాంబాబు, కారం సుబ్బారావు, సవలం కన్నయ్య, పొదయం జానీ మొత్తం రాజయ్య కారం మనోజ్ రవ్వ జోగయ్య, రవ్వ బొజ్జయ్య, అడివి మహేష్ పాల్గొన్నారు.

## బలివే శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ హుండీ లెక్కింపు

ప్రజాభూమి - ఏలూరు



ముసునూరు మండలం బలివే గ్రామం లో ఉన్న బలివే రామలింగేశ్వరస్వామీ ఆలయ ఆదాయం ప్రతి ఏటా పెరుగుతుందని, బలివే రామలింగేశ్వర స్వామి పట్ల భక్తులు భక్తి శ్రద్దలు పెంచుకుంటున్నారని ఆలయ ఈ ఓ పి సీతారామయ్య అన్నారు,బలివే ఉత్సవాలు శని, ఆది,సోమ, మంగళ ,వారాలలో ఘనంగా జరిగాయని చెప్పారు,ఈ ఉత్సవాల ముగింపు సందర్భంగా ఆలయ హుండీ లెక్కింపు బుధవారం జరిగింది,ఉత్సవాల సందర్భంగా ఆలయ ఆదాయం మొత్తం 46 లక్షల 60 వేల 495 రూపాయలు వచ్చిందని ఆలయ ఈ ఓ పామర్తి సీతారామయ్య బుధవారం మీడియాకు వివరించారు,గత ఏడాది జరిగిన ఉత్సవాలకు ఆలయ ఆదాయం 41 లక్షల 39 వేల 674 రూపాయలు వచ్చిందన్నారు. గత ఏడాది ఆదాయంతో పోల్చుకుంటే ఈ ఏడాది 5 లక్షల ఆదాయం పెరిగిందని చెప్పాం. ఈ ఉత్సవాల నిర్వహణలో జిల్లా మంత్రి కొలుసు పార్ధ సారధి, దెందులూరు ఎమ్ఎల్ఏ చింతమనేని ప్రభాకర్, జిల్లా ఎస్పి శివప్రతాప్ కిషోర్, ఏలూరు, నూజివీడు జాయింట్ కలెక్టర్‌లు, ఆర్‌డిఓలు, తహసీల్దార్‌లు,ఎమ్ పిడిఓలు, పోలీస్ స్టాఫ్, పంచాయతీ అధికారులు, కార్యదర్శులు, నూజివీడు ట్రిబుల్ ఐటి విద్యార్థులు,విఆర్‌ఓలు సమన్వయంతో ఉత్సవాలలో విధులు నిర్వహించారని ఈఓ సీతారామయ్య అన్నారు, ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ శ్యామల రావు, ఆలయ కమిటీ మెంబర్లు పాల్గొన్నారు.

## గురుకులాల్లో ప్రవేశాలకు ఏప్రిల్ 24న పరీక్షలు

### మార్చి 31 వరకు దరఖాస్తులు



ప్రజాభూమి ప్రతినిధి - ఆగిరిపల్లి

ఆంధ్రప్రదేశ్ గురుకుల విద్యాలయాల సంస్థ చే నిర్వహించబడుతున్న గురుకుల పాఠశాలలో జూనియర్ కళాశాలలో మరియు డిగ్రీ కళాశాలలో 2026-27 విద్యా సంవత్సరమునకు సంబంధించిన 5 6 7 8 తరగతులలో మిగిలి ఉన్న ఖాళీలకు, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం డిగ్రీ మొదటి సంవత్సరశీ పై అన్ని తరగతులలో ప్రవేశం కొరకు ఏప్రిల్ 24 న ప్రవేశ పరీక్ష నిర్వహించబడును అని ఇందుకు ఆసక్తిగల అభ్యర్థులు దరఖాస్తులను ఈనెల 18 నుండి మార్చి 31వ తేదీ లోపు హెచ్ టి టి పి ఎస్:// ఎ పి సి ఎఫ్ ఎస్ ఎస్ ఐ ఎన్ వెబ్సైట్ ద్వారా ఆన్లైన్లో తమ అప్లికేషన్లు సమర్పించవలెనని పూర్తి వివరములు కొరకు హెచ్ టి టి పి ఎస్:// ఏపీ ఆర్ ఎస్ ఇన్ ను సందర్శించగలరని ప్రిన్సిపాల్ కే గీతాంజలి తెలిపారు.

## రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చేనాయుడుని కలిసిన ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మ శ్రీ

ప్రజాభూమి ప్రతినిధి - ఏలూరు జిల్లా



జిల్లాలో వ్యవసాయ రంగానికి సంబంధించి అభివృద్ధి పనులను మంత్రి కార్యాలయంలో వివరించిన ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్పర్సన్ ఘంటా పద్మశ్రీ. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ జిల్లాలో వ్యవసాయ రంగ అభివృద్ధి, సాగునీటి సదుపాయాల విస్తరణ, రైతులకు నూతన సాంకేతిక పరిజ్ఞానాల అందుబాటు, పంటల ఉత్పాదకత పెంపు, ఎరువులు- విత్తనాల సరఫరా వంటి కీలక అంశాలపై సవివరంగా చర్చించారు. ముఖ్యంగా రైతుల సమస్యలు, పంట బీమా అమలు, మార్కెటింగ్ సదుపాయాల మెరుగుదల మరియు రైతు భరోసా కేంద్రాల పనితీరు బలోపేతంపై ప్రత్యేకంగా మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు వివ రించారు. జిల్లాలో సాగు నీటి ప్రాజెక్టులు వేగవంతం చేయడం, వ్యవసాయ అనుబంధ రంగాలైన పశుసంవర్ధక, మత్స్యరంగ అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని విజ్ఞప్తి చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో కోల్డ్ స్టోరేజ్ సదుపాయాలు, గోదాముల నిర్మాణం, రైతులకు అవగాహన శిక్షణా శిబిరాలు నిర్వహణ వంటి అంశాలపై కూడా చర్చించడం జరిగిందన్నారు. మంత్రి కింజరాపు అచ్చేనాయుడు జిల్లాకు అవసరమైన సహకారం అందిస్తామని హామీ ఇచ్చినట్లు వివరించారు. ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందని, జిల్లాలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశిస్తామని తెలిపారు.

## సహకార సంఘాల ఉద్యోగుల నిరవధిక సమ్మె



ప్రజాభూమి ప్రతినిధి - పాలకొల్లు

ఏపీ రాష్ట్ర వ్యాప్తంగా సహకార సంఘాల ఉద్యోగులు తమ దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారం కోరుతూ నిరవధిక సమ్మె బాట పట్టారు. ఏపీ రాష్ట్ర వ్యాప్తంగా రెండు వేలకు పైబడి సహకార సంఘాలు, బ్యాంకులు ఉన్నాయి. సహకార సంఘం ఉద్యోగులు నిరవధిక సమ్మె లో పాల్గొనడంతో రాష్ట్రవ్యాప్తంగా సంఘ కార్యాలయాలు లో విధులు నిర్వహించే సీఈవోలు, సిబ్బంది నిరవధికంగా సెలవు పెట్టారు. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడికక్కడ సంఘ కార్యాలయాన్ని మూతపడినట్టు తెలిసింది. డిమాండ్లు ఇలా :: ప్రభుత్వానికి ఏమాత్రం ఆర్థిక భారం లేకుండా ఉండే విధంగా అన్ని ప్రభుత్వ శాఖల మాదిరిగా సహకార సంఘం ఉద్యోగుల రిటైర్మెంట్ వయసు 62కు పెంచాలని డిమాండ్ చేస్తున్నారు. అదేవిధంగా గ్రాట్యూటీని చట్ట ప్రకారం చెల్లించాలని కోరుతున్నారు. 2019 తర్వాత సొసైటీలో చేరిన వారిని అందరిని పర్మినెంట్ చేయాలని కోరుతున్నారు. నిలిచిన రైతుల సేవలు రాష్ట్రవ్యాప్తంగా సహకార సంఘాల ఉద్యోగులు నిరవధిక సమ్మె బాట పట్టడంతో సహకార సంగం ద్వారా రైతులకు అందుతున్న సేవలు అన్ని నిలిచిపోయాయి. రుణాలు కట్టించుకునే వారు కనిపించడం లేదు. అలాగే రుణాలు తీసుకోవడానికి కూడా వీలు లేకుండా పోయింది. ఎరువులు పురుగు మందులు కూడా దొరకపోవడంతో రైతుల నుంచి విమర్శలు వెలువెత్తుతున్నాయి. పాలకొల్లు బ్రాంచ్ ఉద్యోగుల నిరవధిక సమ్మె:: సహకార సంఘాల ఉద్యోగుల సమస్యలు పరిష్కారం కోరు

- మూతపడ్డ సహకార సంఘం కార్యాలయాలు
- రైతులకు నిలిచి పోయిన సేవలు

తూ పాలకొల్లు, ఎలమంచిలి కేంద్ర సహకార బ్యాంకుల బ్రాంచ్ పరిధిలో సొసైటీ సీఈఓలు,సిబ్బంది నిరవధిక సమ్మె లో పాల్గొన్నారు. నిరవధిక సమ్మెలో పాల్గొన్న వారిలో జిల్లా యూనియన్ జెనరల్ సెక్రటరీ పి . రామకృష్ణ జిల్లా యూనియన్ డైరెక్టర్ ఎం . మురళీ కృష్ణ, పాలకొల్లు బ్రాంచ్ యూనియన్ అధ్యక్షులు కే . కృష్ణ కిషోర్ లంకల కోడేరు సీఈఓ జి . ప్రసాదరావు, వాలమర్రు సిఈఓ బి . శ్రీనివాసరావు,దిగమర్రుసీఈఓ బి . రాజా, వెడంగి పాలెం సీఈఓ హరిబాబు, కొంతేరు సీఈఓ శ్రీనివాసు మరియు సొసైటీల సిబ్బంది పాల్గొన్నారు.

## పేద అర్చకునికి రోటరీ క్లబ్ ఆఫ్ పాలకొల్లు ఆర్థిక సాయం



ప్రజాభూమి ప్రతినిధి - పాలకొల్లు

ఇటీవల తీవ్రంగా జబ్బు పడి వైద్యం అనంతరం కోలుకున్న దిగమర్రు గ్రామానికి చెందిన దేవాలయ అర్చకుడు చేబ్రోలు కృష్ణ మోహన్ కు సాయంగా రోటరీ క్లబ్ ఆఫ్ పాలకొల్లు తరపున 25 వేల రూపాయలు ఆర్థిక సాయాన్ని క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ రామకృష్ణ ఆనందరాజు బుధవారం సాయంత్రం అతని ఇంటి వద్ద అందచేశారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి పోతాబత్తుల సత్యనారాయణ, పూర్వాధ్యక్షుడు షేక్ పీర్ సాహెబ్, కోశాధికారి గన్నాబత్తుల శ్రీనివాస్, సభ్యుడు చిలుకూరి ద్రాక్షారామ భీమన్న పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో బోధన పటిష్ఠం చేయాలి : భోజన నాణ్యత లోపిస్తే చర్యలు

ప్రజా భూమి ప్రతినిధి - నూజివీడు



ప్రభుత్వ విద్యా సంస్థల్లో విద్యా ప్రమాణాలు మెరుగుపడేలా ఉపాధ్యాయులు మరింత శ్రద్ధతో బోధన చేయాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రి సెల్వి సూచించారు. నూజివీడులో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, డా.బి.ఆర్. అంబేద్కర్ గురుకులాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్, తరగతుల్లో బోధన పటిమను పరిశీలించి విద్యార్థినులతో మాట్లాడారు. 10వ తరగతిలో శాతం శాతం ఫలితాల లక్ష్యంతో అమలవుతున్న ప్రణాళికను సమర్థంగా అమలు చేయాలని, వెనుకబడిన విద్యార్థులను గుర్తించి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు. అలాగే గురుకులంలో విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని పరిశీలించి, నాణ్యతలో లోపాలు తలెత్తితే వంట ఏజెన్సీపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ తనిఖీలో ఆంధ్రప్రదేశ్ జిల్లా విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ హాస్పిటల్ కి ఏసీ బహుకరించిన ఎం.డి.వి.టి కమిటీ

ప్రజాభూమి ప్రతినిధి - తాళ్లపూడి



విద్య, వైద్య సేవలుకు తమ సంస్థ ముందు ఉంటుందని మలకపల్లి లోని ఎం.వి.డి.ట్రస్ట్ అధ్యక్షులు, మలకపల్లి సొసైటీ అధ్యక్షులు జొన్నలగడ్డ సుబ్బరాయచౌదరి పేర్కొన్నారు. మలకపల్లి పి.ఎచ్.సి కి అవసరమైన మౌలిక సదుపాయాలుతో పాటు ఒక ఏ.సీ ని ఎం.వి.డి.టి ద్వారా అందచేశారు. ఈ సందర్భంగా జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి మాట్లాడుతూ ఇటీవల వైద్య సేవలు అందించేందుకు మెగా వైద్య శిభిరాన్ని ఏర్పాటు చేశామని, నిరుపేద మహిళకు వైద్య సేవలకై అధిక మొత్తం లో లయన్స్ క్లబ్ ద్వారా ఆర్థిక సహకారం చేశామని తెలిపారు. విద్య, వైద్య సేవలకు తమ సంస్థ దృష్టికి తీసుకువస్తే సహకారం అందిస్తామని మార్ని రామ్మూర్తి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పి.ఎచ్.సి డా.అన్నపూర్ణ మాట్లాడుతూ ఆస్పత్రి విషయంలో సహకారం అందిస్తున్న మలకపల్లి నాయకులకు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ మద్దిపాటి రామా రావు, మద్దిపాటి ప్రకాశం, మార్ని రామ్మూర్తి, ఎర్రబ్బులు, కాసాని చిట్టిబాబు, లయన్స్ క్లబ్ ప్రతినిధి యనమదల సుబ్రహ్మణ్యం, శంకర వీర్రాజు, మండల టీటీడీ అధ్యక్షులు సిద్దా దుర్గ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ హాస్పిటల్ కి ఏసీ బహుకరించిన ఎం.డి.వి.టి కమిటీ



ప్రజాభూమి ప్రతినిధి–తాళ్లపూడి

విద్య, వైద్య సేవలుకు తమ సంస్థ ముందు ఉంటుందని మలకపల్లి లోని ఎం.వి.డి.ట్రస్ట్ అధ్యక్షులు, మలకపల్లి సొసైటీ అధ్యక్షులు జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి పేర్కొన్నారు. మలకపల్లి పి.ఎచ్.సి కి అవసరమైన మౌలిక సదుపాయాలుతో పాటు ఒక ఏ.సీ ని ఎం.వి.డి.టి ద్వారా అందచేశారు. ఈ సంధర్భంగా జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి మాట్లాడుతూ ఇటీవల వైద్య సేవలు అందించేందుకు మెగా వైద్య శిభిరాన్ని ఏర్పాటు చేశామని, నిరుపేద మహిళకు వైద్య సేవలకై అధిక మొత్తం లో లయన్స్ క్లబ్ ద్వారా ఆర్థిక సహకారం చేశామని తెలిపారు. విద్య, వైద్య సేవలకు తమ సంస్థ దృష్టికి తీసుకువస్తే సహకారం అందిస్తామని మార్ని రామ్మూర్తి వెల్లడించారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న పి.ఎచ్.సి డా.అన్నపూర్ణ మాట్లాడుతూ ఆస్పత్రి విషయంలో సహకారం అందిస్తున్న మలకపల్లి నాయకులకు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమం లో గ్రామ ఉప సర్పంచ్ మద్దిపాటి రామారావు, మద్దిపాటి ప్రకాశం, మార్ని రామ్మూర్తి, ఎర్రబ్బులు, కాసాని చిట్టిబాబు, లయన్స్ క్లబ్ ప్రతినిధి యనమదల సుబ్రహ్మణ్యం, శంకర వీర్రాజు, మండల టీటీడీ అధ్యక్షులు సిద్దా దుర్గ ప్రసాద్ తదితరులు పాల్గోన్నారు.

### రావులపాలెం మండలంలో ప్రైవేట్ పాఠశాలల్లో ఉచిత సీట్లకు దరఖాస్తులు ప్రారంభం

ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట



ఉచిత, నిర్బంధ విద్యాహక్కు చట్టం--2009 (12(1)(సి)) ప్రకారం 2026-27 విద్యాసంవత్స రానికి ప్రైవేట్ అనైడెడ్ పాఠశాలల్లో ఒకటో తరగతిలో 25 శాతం ఉచిత సీట్ల భర్తీకి ఫిబ్రవరి 20 నుండి మార్చి 10 వరకు ఆన్‌లైన్ దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు రావులపాలెం మండల విద్యాశాఖ అధికారి బి. శ్రీనివాసరాజు తెలిపారు. ప్రతికూల పరిస్థితులు ఎదుర్కొంటున్న బలహీన వర్గాల పిల్లలు తమ నివాస సమీపంలోని ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో ప్రవేశానికి అర్హులని పేర్కొన్నారు. సిబిఎస్సి, ఐసిఎస్ఈ, ఐబి సిలబస్ పాఠశాలలకు 02 ఏప్రిల్ 2020 నుండి 31 మార్చి 2021 మధ్య జన్మించి ఐదు సంవత్సరాలు పూర్తయిన విద్యార్థులు అర్హులు. స్టేట్ సిలబస్ పాఠశాలలకు 01 జూన్ 2020 నుండి 31 మే 2021 మధ్య జన్మించి ఐదు సంవ త్సరాలు నిండిన వారు దరఖాస్తు చేసుకోవచ్చు.గ్రామీణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయం రూ.1,20,000 లోపు, పట్టణ ప్రాంతాల్లో రూ.1,44,000 లోపు ఉన్న కుటుంబాల పిల్లలు అర్హులని తెలిపారు. మరిన్ని వివరాలకు గ్రామ సచివాలయంలోని వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్‌ను లేదా రాష్ట్ర స్థాయి హెల్ప్‌లైన్ నంబర్ 1800425859 ను సంప్రదించాలని సూచించారు.

## జిల్లా టాపర్ సంజనకు ఘన సత్కారం.



ప్రజా భూమి ప్రతినిధి–రామచంద్రపురం

రామచంద్రపురం మండలం హసన్ బాద గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ పచ్చిపాల వీర వెంకట సత్యనారాయణ కుమార్తె పచ్చిపాల సంజన హసన్ బాద గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యాభ్యాసం చేసి మోడ్రన్ విద్యాసంస్థలో ఇంటర్ చదువుతూ ఆ సంస్థ అధినేత జి. వి.రావు ప్రోత్సాహంతో జె.ఇ.ఇ మెయిన్స్ లో 97.5 శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించి హసన్ బాద గ్రామానికి,మోడ్రన్ విద్యాసంస్థకు మంచి పేరు తెచ్చిన సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు సుందరి ఆధ్వర్యంలో హసన్ బాద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల సమక్షంలో మోడ్రన్ విద్యాసంస్థల అధినేత జి.వి. రావును పచ్చిపాల సంజనను సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు ఘనంగా సత్కరించారు.సర్పంచ్ మాట్లాడుతూ గ్రామీణ స్థాయి విద్యార్థిని జాతీయ స్థాయిలో రాణించడం హసన్ బాద గ్రామానికి గర్వకారణమని కొనియాడారు. గ్రామీణంలో ప్రతిభ గల విద్యార్థులను ప్రోత్సహిస్తున్న జి.వి.రావును ప్రత్యేకించి అభినందించారు. మోడ్రన్ విద్యా సంస్థలో చదువుతూ జె.ఇ.ఇ.మెయిన్స్ లో ఉత్తీర్ణత సాధించిన వివిధ గ్రామాల తోటి విద్యార్థును కూడా సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు అభినందించారు.ఈ కార్యక్రమంలో మోడ్రన్ విద్యాసంస్థల సిబ్బంది పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్థులు స్త్రీల కోసం తమ గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించండి..

## తిరుమలి గ్రామ సర్పంచ్ సూది వీర కృష్ణ ప్రసాద్

ప్రజా భూమి ప్రతినిధి–ఏలేశ్వరం

ఏలేశ్వరం మండలం తిరుమలి గ్రామానికి రవాణా సౌకర్యం లేక గ్రామంలో ఉన్న విద్యార్థులు, మహిళల అనేక అవస్థలకు గురి అవుతున్నారని గ్రామ సర్పంచ్ సూతి వీర కృష్ణ ప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన ఆర్టీసీ డిపో నుండి కాకినాడ వైపు గాని రాజమండ్రి వైపు కానీ వెళ్లే అదనపు బస్సు సౌకర్యం ఉదయం ఒకటి ట్రిప్పు సాయంత్రం మరో ట్రిప్పు కల్పించాలని గ్రామ సర్పంచ్ సూతి వీర కృష్ణ ప్రసాద్ కోరారు.గ్రామం నుండి నిత్యం అనేక మంది విద్యార్థులు, ఉద్యోగులు ఇతర ప్రాంతాలకు వెళుంటారు.తిరుమలి గ్రామానికి చెందిన సుమారు 20 మంది విద్యార్థులు అటు ఇంటర్ చదువుతున్న వారు, ఇటు ఇంజనీరింగ్ చదువుతున్న వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ఈ విషయాన్ని మండల అధ్యక్షుల గొల్లపల్లి నరసింహమూర్తి దృష్టికి, అలాగే ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ దృష్టికి తీసుకెళ్లి, తగిన పరిష్కారం చూపాలని కోరుతున్నాను.

## ఆపద మిత్ర ట్రైనింగ్‌కు రిజిస్టర్ చేసుకోవాలి



ప్రజాభూమి ప్రతినిధి–రామచంద్రపురం

భారత్ స్కౌట్ అండ్ గైడ్స్ ఆధ్వర్యంలో యువ ఆపద మిత్ర ట్రైనింగ్ పొందడానికి యువత రిజిస్టర్ చేసుకోవాలని స్కౌట్ అండ్ గైడ్స్ జిల్లా సెక్రటరీ పి.రాంబాబు పిలుపునిచ్చారు. రామచంద్రపురం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ రామకృష్ణ ఆధ్వర్యంలో బుధవారం డిగ్రీ కళాశాల విద్యార్థులకు ఆపద మిత్ర ప్రోగ్రామ్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ 18 నుంచి 45 సంవత్సరాల వయస్సు ఉన్న వారు ఆపద మిత్ర ట్రైనింగ్ పొందడానికి అర్హులన్నారు. ట్రైనింగ్ పొందడానికి రిజిస్టర్ చేసుకున్న వారికి వారం రోజుల పాటు ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ట్రైనింగ్‌లో భాగంగా భూకంపాలు, వరదలు, తుఫాన్లు వంటి విపత్తులు సంభవించినప్పుడు ఆపద మిత్రలు అందించే సేవలపై శిక్షణని స్తారన్నారు. ఈ శిక్షణలో భాగంగానే భారత్ స్కౌట్ అండ్ గైడ్స్‌పై ప్రాథమిక అవగాహన కూడా కల్పించడం జరుగుతుందన్నారు. అనంతరం సర్టిఫికేట్లు, రూ.10వేల విలువైన కిట్లు అందజేస్తారన్నారు. ఈ నెల 23వ తేదీలోగా ఆపద మిత్ర ట్రైనింగ్ పొందడానికి యువకులు గూగుల్ లింక్‌లో రిజిస్టర్ చేసుకోవాలని సూచించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ సీహెచ్.రామకృష్ణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో డిజాస్టర్ మేనేజ్‌మెంట్‌లో భాగంగా నిర్వహించే ట్రైనింగ్‌ను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సమావేశంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎన్.వి. రమణ, రెడ్ రిబ్బన్ క్లబ్ కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీదేవి, అధ్యాపకులు గుత్తుల సత్యదుర్గారావు, బి.రవికుమార్, డాక్టర్ ఎన్.లక్ష్మి, డాక్టర్ ఎన్.సుజాత, కె.రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రక్కిలంక మావుళ్ళమ్మ విగ్రహాన్ని పరిశీలించిన పురావస్తు శాఖ అధికారులు



ప్రజాభూమి ప్రతినిధి–తాళ్లపూడి

తాళ్లపూడి మండలం ప్రక్కిలంక గ్రామంలో వేంచేసియున్న శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారి పురాతన విగ్రహాన్ని మాజీ సర్పంచ్ ముళ్ళ కామాక్షి దేవి మరియు గ్రామస్థుల కోరిక మేరకు కాకినాడ పురావస్తు శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ తిమ్మరాజు తమ శాఖ సిబ్బంది తో కలిసి వచ్చి ఈఅమ్మవారి విగ్రహాన్ని పరిక్షించారు.ఈ విగ్రహం పురతనమైనదేనని 2017 లో అప్పటి అసిస్టెంట్ డైరెక్టర్ వెంకటరత్నం పరిశీలించడం జరిగినది అని అన్నారు. ఏ సంవత్సరానికి చెందిందో తెలపడానికి మరొకసారి పరిశీలన చేయడానికి రావడం జరిగినది కచ్చితంగా నిర్ధారణ చేసి ధృవీకరణ పత్రం ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## సి.ఆర్.సి కాటన్ కళా పరిషత్ ఆధ్వర్యంలో ఉగాది నాటిక పోటీలపై సమావేశం

- **మార్చి 19 నుంచి సి.ఆర్.సి ఆహ్వాన నాటికల పోటీలు**
- **ప్రథమ బహుమతి రూ.1 లక్ష**

ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట



ఉగాది పండుగ సందర్భంగా రావులపాలెం సి.ఆర్.సి కాటన్ కళా పరిషత్ ఆధ్వర్యంలో మార్చి 19 నుంచి 21 వరకు సిల్వర్ జూబ్లీ ఆహ్వాన నాటికల పోటీలు నిర్వహిస్తున్నట్లు సి.ఆర్.సి అధ్యక్ష, కార్యదర్శులు తాడి నాగమోహనరెడ్డి, నల్లమిల్లి వీర రాఘవ రెడ్డి, సి.ఆర్.సి రూపశిల్పి గొలుగూరి వెంకటరెడ్డి తెలిపారు. బుధవారం రావులపాలెం సి.ఆర్.సి ఓల్డేజ్ హోమ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మరుగున పడుతున్న నాటక రంగానికి జీవం పోస్తూ గత 25 ఏళ్ళుగా సి.ఆర్.సి కాటన్ కళా పరిషత్ ఆధ్వర్యంలో నాటికల పోటీలను సంస్థ గౌరవాధ్యక్షుడు, సినీ నటుడు తనికెళ్ల భరణి సూచనలతో నిర్వహిస్తున్నామన్నారు. మొదటి రోజు మార్చి 19న హైదరాబాద్ గోవాడ క్రియేషన్స్ వారి "అమ్మ చెక్కిన బొమ్మ", కాకినాడ బి.వి.కె. క్రియేషన్స్ వారి "కన్నీటికి విలువెంత " నాటిక ప్రదర్శనలు జరుగుతాయన్నారు. 20వ తేదీన గుంటూరు అభినయ ఆర్ట్స్ వారి "సహాన", విశాఖపట్నం తెలుగు కళాసమితి వారి "చిటికెన వేలు", విశాఖపట్నం చైతన్య కళా స్రవంతి వారి "అ.సత్యం", చివరి రోజు 21వ తేదీ కాకినాడ ఎస్.వి.రంగారావు కళా స్రవంతి వారి "ఆ చమనం", విశాఖపట్నం భద్రం ఫౌండేషన్ వారి "దొందూ దొందే" నాటికలు ప్రదర్శిస్తారన్నారు. చివరిగా సి.ఆర్.సి వారి ప్రత్యేక ప్రదర్శన ఉంటుందని చెప్పారు. ప్రథమ బహుమతిగా రూ.లక్ష, ద్వితీయ బహుమతిగా రూ.75 వేలు, తృతీయ బహుమతిగా రూ.50 వేలతో పాటు ప్రతి నాటికకు రూ.25 వేలు పారితోషికం, ప్రతి ఒక్కరికీ వ్యక్తిగత బహుమతులు అందజేస్తామని తెలిపారు.

రావులపాలెం పరిసర ప్రాంతాల ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి నాటిక ప్రదర్శనలు తిలకించి విజయవంతం చేయాలని కోరారు. సి.ఆర్.సి కాటన్ కళా పరిషత్ ప్రారంభించి 25 ఏళ్ళు పూర్తయిన సందర్భంగా ఈ ఏడాది సిల్వర్ జూబ్లీ పేరుతో పోటీలను ఘనంగా నిర్వహించేందుకు పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. ఈ సమావేశంలో సి.ఆర్.సి డైరెక్టర్లు కె.సూర్య, మల్లిడి అంజనీ కుమార్ రెడ్డి, రంగనాయకులు, నాగేశ్వరరావు, పలివెల త్రిమూర్తులు తదితరులు పాల్గొన్నారు.

## పశువులు రైతుల కుటుంబాలకు ఆర్థిక భరోసా ఇస్తాయి

- **ఒక్కో రైతు కనీసం ఒక ఆవు, గేదె పెంచాలి**
- **పశుసంపదను అభివృద్ధికి కృషి చేయాలి**
- **జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**

ప్రజాభూమి ప్రతినిధి–పాలకొల్లు



పాలకొల్లు మండలం అగర్తిపాలెంలో పశు సంవర్ధక శాఖ మరియు అగర్తిపాలెంలో ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం సంయుక్తంగా ఏర్పాటుచేసిన మెగా పశు వైద్య శిబిరాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ప్రారంభించారు. తొలుత గోమాతకు పూజ చేసి నమస్కరించారు. గర్భకోశ శస్త్రచికిత్స, నట్టల నివారణ, గోమార్ల నివారణ , దూడల అందాల పోటీ శిబిరాలను, ఉచితంగా అందించే మందులు, పరీక్షలు కోసం ఏర్పాటు చేసిన ల్యాబ్ ను స్వయంగా పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులతో ఏర్పాటుచేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ సొంతంగా పాడిచేసి పాలు తాగడం వలన ఆరోగ్యంగా ఉంటారని, కల్తీ పాలపై నిత్యం వార్తలను వింటున్నామని, అవి క్యాన్సర్ కూడా కారణం అవుతున్నాయి అన్నారు. పశ్చిమగోదావరి జిల్లాలో పశు గణాభివృద్ధి గణనీయంగా తగ్గుతుందని, రైతుకి వ్యవసాయంతో పాటు పాడి ఉంటేనే తగినంత ఆర్థిక అభివృద్ధి ఉంటుందన్నారు. పాడి పంటలు అనేది ఎప్పటినుండో రైతులతో మమేకమైనదని పంటల నుండి పాడిని విడదీయరానిదన్నారు. ప్రతి ఇంటి ముందు ఆవు, గేదె ఏదో ఒకటి పెంచుకోవాలని సూచించారు. పశువుల సంరక్షణ ద్వారా ఆదాయం పొందాలని, చూడకురాని పశువులను సమయానికి వైద్య పరీక్షలు చేయించి మేలు పొందాలన్నారు. ప్రభుత్వం పశు వైద్యశాలలో పశువులకు కావాల్సిన పరీక్షలు చేయించి వైద్యుల సలహా మేరకు చికిత్సలు చేయించాలని సూచించారు. పశు వైద్యులు నూతన సాంకేతికతను అందిపుచ్చుకునేలా శిక్షణను అందించాలని జిల్లా పశువైద్య శాఖ అధికారికి సూచించారు. పశువైద్య శిబిరం సందర్శన ద్వారా నేడు రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు స్వస్థలాన్ని చూడడం చాలా సంతోషంగా ఉందన్నారు. వారికి కూడా పాడిపంటలు అంటే చాలా ఇష్టమని, వారు వ్యవసాయ క్షేత్రంలో పనిచేస్తున్న ఫోటోలను కూడా నేను చూశానని ఈ సందర్భంగా తెలిపారు. 2020 సంవత్సరంలో విడుదల చేసిన పశు గణాభివృద్ధి లెక్కల ప్రకారం పాలకొల్లు, యలమంచిలి మండలాల్లో 4,908 ఆవులు, 14,033 గేదెలు, 3,144 గొర్రెలు, 2,586 మేకలు, 58,796 పెరటి కోళ్లు, 61,000 పౌల్ట్రీ ఫారం కోళ్లు ఉన్నాయని తెలిపారు. జనవరి 19 నుండి జనవరి 30 వరకు 59 పశు ఆరోగ్య శిబిరాలను నిర్వహించి 1,182 పశువులకు చికిత్స చేయడం జరిగిందని, అలాగే 2,439 పశువులకు నట్టల నివారణ ముందును అందజేయడం జరిగింది అన్నారు. ఈరోజు నిర్వహించిన దూడల అందాల పోటీలలో గెలుపొందిన దూడల రైతులకు ఏపీ లైవ్ స్టాక్ ఏజెన్సీ సౌజన్యంతో పాలక్యాను, దబేరా, బలవర్ధకమైన టానిక్ ను బహుమతిగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నరసాపురం ఆర్డీవో దాసిరాజు, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి కోటి లింగరాజు, డిప్యూటీ డైరెక్టర్లు జవ్వార్ హుస్సేన్, ఎల్.కె సుధాకర్, మంత్ర నాయక్, జి.సత్యనారాయణ, డాక్టర్ ఎస్.సుమ, తహసిల్దార్ వై.కృష్ణ కిషోర్, సర్పంచ్ కావలి లక్ష్మీకుమారి, ఏఎంసీ చైర్మన్ కె.విజయభాస్కర్, పి ఎస్ సి ఎస్ చైర్మన్ జాన్ రాజ్, స్థానిక నాయకులు పాముల రజిని, పలువురు జడ్పిటిసిలు, ఎంపీటీసీలు, ఏహెచ్ఏలు, తదితరులు పాల్గొన్నారు

### 22 న రామచంద్రపురంలో ఉద్యోగ మేళా.

ప్రజాభూమి ప్రతినిధి–రామచంద్రపురం

రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ , సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుద్యోగ నిర్మూల కోసం వారం వారం రామచంద్రపురం ఉపాధిభవన్లో నిర్వహించే 36 వ జాబ్ మేళాలో భాగంగా ఈనెల 22వ తేదీన ఆదివారం ఉదయం 10 గంటలకు ఉద్యోగ మేళా నిర్వహించ బడుతుందని మంత్రి కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. ఇంటర్వ్యూలో 18 నుంచి 27 సంవత్సరాల లోపు 10వ తరగతి, ఇంటర్, డిగ్రీ , ఐటిఐ, డిప్లమా చదివిన అభ్యర్థులకు 16 నుండి 18 వేల జీతంతో షిఫ్ట్ టైంలో భోజన, రవాణా సదుపాయం కల్పించే విధంగా చెన్నై మరియు బెంగళూరులో పనిచేసే విధంగా టెనెకో, యాన్ మార్,యాంబర్, మీతోసి బీసీ ఎలక్ట్రిక్ కంపెనీలలో ప్రొడక్షన్ విభాగం నందు ఉద్యోగముల కొరకు ఇంటర్వ్యూలు నిర్వహించబడుతున్నాయి.మరిన్ని వివరాలకు 9515481671 ఫోన్ నెంబర్ లో సంప్రదించగలరు. అర్హులైన నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ అధినేత వాసంశెట్టి సత్యం వెల్లడించారు.

## పిఎంఏవై 2.0 ఇళ్ల నిర్మాణం వేగవంతం

**–లబ్ధిదారులతో పి.డి హౌసింగ్ భేటీ**

ప్రజా భూమి ప్రతినిధి–రాజమహేంద్రవరం

రాజమహేంద్రవరంలో పిఎంఏవై 2.0 పథకం క్రింద మంజూరైన 420 గృహాలలో భాగంగా సంజీవ నగర్, సుబ్బారావు నగర్ ప్రాంతాలలో ఉన్న లబ్ధిదారులను బుధవారం పి.డి హౌసింగ్ నాతి బుజ్జి స్వయంగా కలిసి గృహనిర్మాణ పురోగతిని పరిశీలించారు. యూనిట్ విలువ రూ. 2.50 లక్షలతో ప్రభుత్వం అందిస్తున్న ఈ గృహాలను నిర్దిష్ట కాలవ్యవధిలో పూర్తి చేసుకోవాలని లబ్ధిదారు లకు సూచించారు.ఇళ్ల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసుకునే విధంగా అవసరమైన సాంకేతిక మార్గదర్శకాలు, ఆర్థిక వినియోగంపై అవగాహన కల్పించారు. ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీని సక్రమంగా వినియోగించుకొని నాణ్యతతో కూడిన గృహాలను నిర్మించుకోవాలని లబ్ధిదారులను ప్రోత్సహించారు.గృహనిర్మాణ ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా సంబంధిత అధికారులను సంప్రదించాలని, ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని పూర్తిగా వినియోగించు కోవాలని ఆమె సూచించారు.



### ఉపాధ్యాయులకు భారత్ స్కౌట్స్ గైడ్స్ శిక్షణ



ప్రజా భూమి ప్రతినిధి – ఆగిరిపల్లి

ఆగిరిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులకు భరత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఏలూరు విద్యాశాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థుల్లో స్వావలంబన, నాయకత్వ లక్షణాలు, సామాజిక-పర్యావరణ అవగాహన పెంపొందించాలని, ప్రతి ఉన్నత పాఠశాలలో బాలురు స్కౌట్, బాలికల గైడ్ బృందాలు ఏర్పాటు చేసి శిక్షణ ఇవ్వాలని సూచించారు. అడవి నెక్కలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు సురేష్ బాబు, బి. శ్రీహరి రావు, కుమారి మౌనిక వక్తలుగా పాల్గొన్నారు. ఎంఈఓ-2 ఆనంద్ కుమార్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో సుమారు 30 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అక్రమ రేషన్ బియ్యంతో లారీ పట్టివేత

**-రూ.10.8 లక్షల విలువైన 30 టన్నుల బియ్యం.**



ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట.

రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న సమాచారం రావడంతో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం జొన్నాడ వద్ద ఎస్సై జి నరేష్ పట్టుకున్నారు. 30 టన్నుల బియ్యాన్ని లారీలో తరలిస్తుండగా లారీని పట్టుకుని ఆరా తీయగా రేషన్ బియ్యంగా వెల్లడయింది. విజయవాడ సమీపం నుంచి ఈ బియ్యాన్ని తీసుకొస్తున్నట్లు తెలిసింది. ఈ బియ్యం విలువ సుమారు రూ. 10.8 లక్షలు ఉంటుందని, దీనిపై ఎస్ఐ నరేష్ బుధవారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు. లారీ డ్రైవర్ ఆకుల శివకృష్ణ మణికంఠ ను అరెస్టు చేశారు. కాకినాడకు చెందిన కె.చంద్రశేఖర్‌కు చెందిన లారీ గా గుర్తించారు. అయితే ఈ బియ్యం కాకినాడ వెళుతున్నట్లు వారు చెబుతున్నారు. కాని కోస్తా జిల్లాలోనే రేషన్ బియ్యం కొనుగోలు కేంద్రంగా ఉన్న ఆలమూరు మండలం మోదుకూరు రైస్ మిల్లులకు ఈ బియ్యం వస్తున్నట్లు సమాచారం. ఈ బియ్యాన్ని మండపేట మండలం వేములపల్లి గౌడౌన్ లో దిగుమతి చేసి లారీని ఆలమూరు పోలీసు స్టేషన్ కు తరలిస్తామబి మండల సివిల్ సప్లై అధికారి వెంకటేశ్వరరావు తెలిపారు.